




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 20 బుధవారం | ఆగస్టు 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 336

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


### భారత అంతరిక్ష కార్యక్రమానికి గేమ్‌ఛేంజర్‌గా ఇస్రో జంబో రాకెట్..



3

### మాసిన్రామ్, చిరపుంజిలను దాటేసిన కర్ణాటక..

దేశంలోనే కాక ప్రపంచంలో కూడా అత్యధిక వర్షపాతం



3

### చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తొలగింపు అంత ఈజీ కాదు.. రాహుల్ వ్యూహమేంటి?



9

# భారత్‌కు చైనా మద్దతు

- ఐదేళ్ల తర్వాత భారత్‌లో చైనా విదేశాంగ మంత్రి పర్యటన
- ట్రంప్ టారీఫ్ యుద్ధం -భారత్ వస్తువులపై 50% సుంకం
- అమెరికా చర్యలపై చైనా తీవ్ర ఖండన-
- ఏకపక్ష బెదిరింపులు ప్రబలంగా ఉన్నాయి' -వాంగ్ యీ వ్యాఖ్యలు
- 2.8 బిలియన్ జనాభా దేశాల ఐక్యతపై చైనా సూచన
- జైశంకర్ స్పందన -నిజాయితీ, నిర్మాణాత్మక విధానం అవసరం
- 'పరస్పర గౌరవం, సున్నితత్వం, ఆసక్తి' అనే 3 సూత్రాలు
- సరిహద్దు సమస్యపై అజిత్ దోవల్-వాంగ్ యీ భేటి



2

న్యూదిల్లీ–నవభూమి ప్రతినిధి

గల్వాన్ లోయ ఘర్షణల తర్వాత తొలిసారి భారత్, చైనాలు విబేధాలను పక్కనబెట్టి.. సంబంధాలను చక్కదిద్దుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. భారత్‌పై అమెరికా ప్రతీకార సుంకాల యుద్ధాన్ని ప్రకటించిన వేళ.. న్యూఢిల్లీ, బీజింగ్‌లు కలిసి నడిచేందుకు కృషి చేయడం శుభపరిణామం. ఈ క్రమంలో ఐదేళ్ల అనంతరం చైనా విదేశాంగ మంత్రి భారత్‌లో పర్యటనతో శక్తివంతమైన రెండు ఆసియా దేశాల మధ్య సంబంధాల్లో కీలక మలుపు చోటుచేసుకుంది. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో చైనా విదేశీ వ్యవహారాల మంత్రి వాంగ్‌యీ సోమవారం రాత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భారత్‌పై అమెరికా సుంకాలను వాంగ్‌యీ తప్పుబట్టారు. ఇది ఏకపక్ష బెదిరింపులని ఆయన అభిప్రాయ పడ్డారు. జైశంకర్, వాంగ్‌యీ సమావేశం ముగిసిన అనంతరం చైనా ఓ ప్రకటన విడుదల చేసింది. 'శతాబ్దానికి ఒకసారి ప్రపంచం వేగంగా పరివర్తన చెందుతుందని భారత్ విదేశాంగ మంత్రితో డాక్టర్ జైశంకర్‌తో వాంగ్‌యీ అన్నారు' అని పేర్కొంది. టారిఫ్‌ల విషయంలో అమెరికా తీరును ప్రస్తావిస్తూ.. 'ఏకపక్ష బెదిరింపులు ప్రబలంగా ఉన్నాయి.. స్వేచ్ఛా వాణిజ్యం, అంతర్జాతీయ క్రమం తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నాయని ఆయన అన్నారు' అని తెలిపింది. "2.8 బిలియన్లకు పైగా (280 కోట్లకు) జనాభా కలిగిన రెండు అతిపెద్ద అభి. వృద్ధి చెందుతున్న భారత్, చైనాలు. ప్రపంచ ఆందోళన, బాధ్యతలను పరిగణనలోకి తీసుకోవాలి.. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఐక్యంగా ఉండి, బలోపేతం కావడానికి ఒక ఉదాహరణగా

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

# జస్టిస్ సుదర్శన్

- జగదీప్ ధన్కడ్ రాజీనామాతో ఎన్నికలు తప్పనిసరి
- 21 నామినేషన్ డెడ్‌లైన్ -సెప్టెంబర్ 9 పోలింగ్
- ఇండియా కూటమి వ్యూహాత్మకంగా తెలంగాణ నేత ఎంపిక
- సుప్రీంకోర్టు మాజీ జడ్జి - రాజ్యాంగ నిబద్ధతకు ప్రసిద్ధి
- రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం నుంచి జాతీయ స్థాయికి
- గోవా తొలి లోకాయుక్తగా పదవీ విరమణ అనంతరం సేవలు

2



న్యూదిల్లీ–నవభూమి ప్రతినిధి

ప్రతిపక్ష ఇండియా కూటమి ఉప–రాష్ట్రపతి అభ్యర్థిని ఖరారు చేసింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఉప–రాష్ట్ర పతి అభ్యర్థిగా నిర్ణయించింది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధికారికంగా ప్రకటించారు. తెలంగాణకు చెందిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి .. వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఆయన స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి లా పట్టా పొందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి.. న్నాలుగున్నరేళ్ల పాటు 2007 నుంచి 2011 వరకూ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. అంతకు ముందు 2005 నుంచి 2007 వరకూ గువహటి హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ అనంతరం గోవా రాష్ట్రానికి తొలి లోకాయుక్త ఛైర్మన్‌గా జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉన్నారు.

**వ్యక్తిగత వివరాలు**

1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఆకుల మైలారం గ్రామంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి జన్మించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 1971లో న్యాయశాస్త్రంలో పట్టా తీసుకున్నారు. అనంతరం బార్ అసోసియేషన్‌లో పేరు నమోదుచేసుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో లాయర్‌గా ప్రాక్టీస్ ప్రారంభించారు. సివిల్, రాజ్యాంగ కేసులను వాదించారు. 1988లో హైకోర్టులో ప్రభుత్వ



2

# మిస్ యూనివర్స్ ఇండియా

## 2025 విజేత రాజస్థాన్‌కి చెందిన మణిక విశ్వకర్మ

రాజస్థాన్ –నవభూమి ప్రతినిధి

అందాల పోటీలు ఎప్పటికప్పుడు ప్రపంచ స్థాయి దృష్టిని ఆకర్షిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రతి ఏడాది జరుగుతున్న ఈ అందాల పోటీలలో ఎంతోమంది తమ ప్రతిభను చాటుకుంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఇకపోతే 2025వ సంవత్సరానికి గానూ జైపూర్ వేదికగా 'మిస్ యూనివర్స్ ఇండియా – 2025' పోటీలు నిర్వహించారు. ఇందులో రాజస్థాన్‌కి చెందిన మణిక విశ్వకర్మ టైటిల్ కిరీటాన్ని సొంతం చేసుకోవడం గమనార్హం. 2024 మిస్ యూనివర్స్ ఇండియాగా కిరీటాన్ని దక్కించుకున్న రియా సింగ్.. మణిక విశ్వకర్మకు కిరీటాన్ని అలంకరించారు. నవ్వులు పూయించాయి మిస్ యూనివర్స్ ఇండియాగా మణిక విశ్వకర్మ.. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది నవంబర్లో థాయిలాండ్ లో జరగబోయే 74వ మిస్ యూనివర్స్ పోటీలలో భారత్ తరపున మణికా

# మోదీ అంటే భయమా? భక్తా?

- కేంద్రం యూరియా సరఫరా అడ్డుకుంటోందని రేవంత్ ఆరోపణలు
- లేఖలు, విజ్ఞప్తులకూ కేంద్రం నుంచి స్పందన లేని దుస్థితి
- రైతుల తరపున బలంగా నిలిచిన ప్రియాంక గాంధీకి ధన్యవాదాలు
- కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపై సీఎం తీవ్ర విమర్శలు
- "మోదీ భజనలో మునిగిపోయారు.. రాష్ట్రం మరిచారు" : రేవంత్ విమర్శ
- బీఆర్ఎస్ ఎంపీలపై ఎద్దేవా .. ఢిల్లీలో మోదీని ఎందుకు ప్రశ్నించడం లేదు?
- "మోదీ అంటే భయమా లేక భక్తా?" రైతుల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి



2

హైదరాబాద్–నవభూమిబ్యూరో

తెలంగాణ రైతాంగం విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరాను ప్రధాని మోదీ ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటున్నారని, ఇది తెలంగాణపై ఆయనకున్న వివక్షకు నిదర్శనమని విమర్శించారు.రాష్ట్ర రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, సరిపడా యూరియాను పంపించాలని లేఖలు, విజ్ఞప్తుల రూపంలో ఎన్నిసార్లు కోరినా కేంద్రం నుంచి స్పందన రావడం లేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఈ మొండి వైఖరిని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో గట్టిగా ఎండగట్టారని ఆయన ప్రశంసించారు. ఈ విషయంలో తెలంగాణ ఎంపీలకు మద్దతుగా నిలిచి, రైతుల పక్షాన గొంతు విప్పిన ఎంపీ ప్రియాంక గాంధీకి ఆయన 'ఎక్స్' వేదికగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్రం నుంచి కేంద్రంలో మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపైనా రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాల్సిన

# గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్

- మంత్రి పొన్నం కీలక ప్రకటన..
- వినాయక చవితి కోసం సర్కార్ సిద్ధం
- నిమజ్జన కార్యక్రమాలకు 30 కోట్ల నిధులు
- ఉత్సవాలపై మంత్రి పొన్నం సమీక్షా సమావేశం
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు




2

హైదరాబాద్–నవభూమిబ్యూరో

భాగ్యనగరంలో వినాయక చవితి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. ఆగస్టు 27న వినాయక చవితి పండుగ. ఈ క్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్.. నగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై.. అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు. అలానే వినాయక నిమజ్జనం కోసం ప్రభుత్వం 30 కోట్ల రూపాయల నిధులు కేటాయించిందని తెలిపారు. ఆ వివరాలు..త్వరలోనే అతిపెద్ద పండుగ వినాయక చవితి రాబోతుంది. ఆగస్టు 27న గణేష్ చతుర్థి పర్వదినం. ఇక బొజ్జ గణపయ్య పండుగ అంటే హైదరాబాద్‌లో సంబరాలు మాములుగా ఉండవు. గల్లీగల్లీకో వినాయకుడు కొలువు దీరి భక్తుల సేవలు అందుకుంటాడు. తొమ్మిది రోజుల భక్తుల సేవలతో తరించిన అనంతరం గంగమ్మ తల్లి ఒడికి చేరుకుంటాడు. ఇక ఈ సంవత్సరం హైదరాబాద్‌లో నిర్వహించబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం

# పీ4 ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- సమాజానికి తిరిగి ఇవ్వాలన్న గివ్ బ్యాక్ పిలుపు
- 13.40 లక్షల కుటుంబాల దత్తతపై దృష్టి
- 64 లక్షల మందికి పెన్షన్లు -రైతులకు పెట్టుబడి సహాయం
- ఆడబిడ్డలకు ఉచిత బస్ ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు
- 2047 స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం
- దాతృత్వం, సంపద సృష్టి మీద దృష్టి
- మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పిస్తున్న ప్రభుత్వం
- కరెంట్ చార్జీల తగ్గింపు - సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రోత్సాహం



2

అమరావతి–నవభూమిబ్యూరో

పీ4 (p4) (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తొలిదశలో 15 లక్షల బంగారు కుటుంబాల ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇవాళ పీ4 పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. పీ4 చాలామంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని తెలిపారు సీఎం చంద్రబాబు.అండగా ఉండాలి..పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం

### భట్టి, ఉత్తమ్‌లకు హైకోర్టులో

# భారీ ఊరట

## 4 ఏళ్ల క్రితం నాటి క్రిమినల్ కేసు కొట్టి వేస్తూ తీర్పు

2



హైదరాబాద్–నవభూమిబ్యూరో

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. నాలుగేళ్ల క్రితం అనగా 2021లో వీరిద్దరిపై నమోదైన క్రిమినల్ కేసులను తాజాగా హైకోర్టు కొట్టివేసింది. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ.. నాలుగేళ్ల క్రితం కాంగ్రెస్ నేతలు ర్యాలీ చేశారు. దీంతో పాటుగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కూడా డిమాండ్ చేశారు. అయితే వీరి నిరసన కార్యక్రమాలకి అనుమతి లేదని పోలీసులు కేసు నమోదు చేశారు.నాలుగేళ్ల క్రితం అనగా 2021 జనవరి 19న భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా.. సచివాలయం నుండి రాజ్‌భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అయితే కాంగ్రెస్ నేతలు అనుమతి లేకుండా ర్యాలీ చేశారని పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ నేతలు తెలుగు తల్లి విగ్రహం దగ్గర మీటింగ్ పెట్టడం వల్ల ట్రాఫిక్‌కు బాగా ఇబ్బంది కలిగిందని పోలీసులు ఆరోపించారు.తమపై నమోదైన ఈ

# గోదావరికి భారీగా వరద

## భద్రాచలం వద్ద 37 అడుగులకు ప్రవాహం



2

భద్రాచలం–నవభూమిబ్యూరో

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది చాలా ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మంగళవారం ఉదయం నాటికి గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వరద ఉధృతి వల్ల స్నాన ఘట్టాల వద్ద చాలా మెట్లు నీట మునిగాయి. వరద నీరు కళ్యాణ కట్ట వరకు చేరింది. భక్తులు నదిలో స్నానాలు చేసేందుకు ప్రమాదకరంగా మారడంతో అధికారులు నదిలోకి వెళ్లొద్దని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా భక్తులు పవిత్ర స్నానాలు చేసే ప్రాంతాల్లో పోలీసులు పహారా ఏర్పాటు చేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు.మరోవైపు, భద్రాచలం పట్టణానికి సమీపంలోని పర్ణశాల వద్ద కూడా వరద ప్రభావం కనిపిస్తోంది. అక్కడి నార చీరల ప్రాంతం, సీతమ్మ విగ్రహం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక, 48 అడుగులకు చేరితే రెండో హెచ్చరిక, 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ఈ నేపథ్యంలో భద్రాచలం, పరిసర ప్రాంతాల ప్రజలు, లోతట్టు ప్రాంతాల

### చంద్రబాబు, జగన్‌కు

# ధర్మ సంకటం

## ఇరకాటంలో పెట్టిన ఉపరాష్ట్రపతి ఎన్నికలు!



2


అమరావతి–నవభూమిబ్యూరో

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి తరపున సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని తమ అభ్యర్థిని ప్రకటించింది. ఆయన బరిలోకి దిగటంతో ఎన్డీఏ ఇబ్బందుల్లో పడింది. ఈ నిర్ణయం టీడీపీ, వైసీపీలకు ధర్మ సంకటాన్ని తెచ్చిపెట్టింది. బి.సుదర్శన్ రెడ్డి తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాకు చెందినవారు. మరోవైపు ఎన్డీఏ మహరాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌ను బరిలోకి దించింది. ఈ ఇద్దరు అభ్యర్థుల ప్రాంతీయ మూలాలు ఈ ఎన్నికను చాలా ఆసక్తికరంగా మార్చాయి. దీనితో ఎన్డీఏ, ఇండియా కూటమిల భాగస్వామ్య పక్షాలు ధర్మసంకటంలో పడ్డాయి. టీడీపీ ధర్మ సంకటం ఇండియా కూటమి వ్యూహం ఎన్డీఏను ఇబ్బందుల్లోకి నెట్టింది. సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడం ద్వారా ఇండియా కూటమి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలను సృష్టించింది. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ (టీడీపీ), ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్సీపీ) రెండింటికీ ఈ నిర్ణయం సవాలుగా

### వాయుగుండంగా మారిన

# అల్పపీడనం

## ఉత్తరాంధ్రలో వర్షాలు



2

విశాఖపట్నం–నవభూమిబ్యూరో

వాతావరణ పరిస్థితిపై వైజాగ్ తుపాను హెచ్చరిక కేంద్రం జగన్నాథ్ కుమార్ కీలక సమాచారం ఇచ్చారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిందని చెప్పారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. ఒరిస్సాలోని భవానీ పట్నానికి 90 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందన్నారు. ఈ వాయుగుండం దక్షిణ ఒరిస్సా, దక్షిణం చత్తీస్‌ఘడ్ మీదుగా ప్రయాణించి అల్ప పీడనముగా బలహీనపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జగన్నాథ్ తెలిపారు.వాయుగుండం ఎఫెక్ట్‌తో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని జగన్నాథ్ కుమార్ తెలిపారు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. అన్ని పోర్టులలోనూ మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందన్నారాయన. కోస్తా తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయని.. మత్స్యకారులు వేటకు

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in


# నందమూరి కుటుంబంలో విషాదం.. స్పందించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

నవ వార్త





**హైదరాబాద్-నవభూమి:**నందమూరి కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్ తనయుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ ఈ ఉదయం మరణించారు. హైదరాబాద్‌లోని ఫిలింనగర్‌లో ఉన్న వారి నివాసంలో ఆమె తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.కాగా, పద్మజ మరణవార్త తెలుసుకున్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తమ కుటుంబంలో విషాదం నింపిందని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. "బావమరిది నందమూరి జయకృష్ణ సతీమణి, దగ్గుబాటి వెంకటేశ్వరరావు సోదరి పద్మజ మరణించారని తెలిసి దిగ్భ్రాంతికి లోనయ్యాను. ఈ ఘటన మా కుటుంబంలో విషాదం నింపింది. పద్మజ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను" అని చంద్రబాబు ట్వీట్ చేశారు. "మామయ్య నందమూరి జయకృష్ణ సతీమణి, పద్మజ అత్త కన్నుమూశారన్న వార్త నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. మా కుటుంబానికి అన్నివేళలా అండగా నిలిచే పద్మజ అత్త ఆకస్మిక మృతి మా కుటుంబానికి తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను" అంటూ మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

## మోదీ అంటే భయమా.. భక్తా

**(1వపేజీ తరువాయి)**వారు, తమ బాధ్యతను మరిచి కేవలం మోదీ భజనకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. మరోవైపు, బీఆర్ఎస్ ఎంపీల తీరుపైనా ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "గల్లీలో లొల్లి చేసే బీఆర్ఎస్ నేతలు, ఢిల్లీలో రైతుల సమస్యలపై మోదీని ప్రశ్నించడానికి ఎందుకు ముందుకు రావడం లేదు? మోదీ అంటే భయమా లేక భక్తా?" అని సీఎం నిలదీశారు. రైతుల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన సమయంలో పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు కనిపించకుండా పోయారని ఆయన ఎద్దేవా చేశారు.

## గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్

**(1వపేజీ తరువాయి)**నిర్వహించారు. కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం మొదలు.. నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. అలానే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నంతో పాటుగా జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, కమిషనర్ ఆర్వీ కర్ణన్, డీజీపీ జితేందర్, హెచ్ఎండీఏ కమిషనర్‌తో పాటుగా మూడు కమిషనరేట్ల అధికారులు, రంగారెడ్డి, హైదరాబాద్ , జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర రాజధానిలో గణేష్ ఉత్సవాలను గొప్పగా జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రజల సాయంతో రాష్ట్రంలోనే కాక దేశంలోనే.. హైదరాబాద్ నగరంలో గణేష్ ఉత్సవాలు అద్భుతంగా జరుగుతాయని తెలిపారు. ఈ సంవత్సరం గణేష్ ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలానే హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోయే గణేష్ మండపాలకు ఉచితంగా విద్యుత్ అందిస్తామని తెలిపారు. ఈ అంశంలో పోయిన ఏడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏంతో సాయం చేశారని ఈ సందర్భంగా మంత్రి పొన్నం గుర్తు చేశారు.గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబం ధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర రాజధానిలో జరిగే అతిపెద్ద వేడుక గణేష్ ఉత్సవాలకు సంబంధించి.. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, ఆర్ అండ్ బి, విద్యుత్, ఆరోగ్య, పోలీస్ విభాగాలు కలిసి సమన్వయంతో పని చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా నగరంలో, రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, అలానే మండపాల వద్ద విద్యుత్ షాక్ వంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలానే నిమజ్జనం వేళ విగ్రహాలకు, వాహనాలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. అలానే గణేష్ నిమజ్జానికి కూడా ప్రభుత్వం 30 కోట్ల రూపాయల నిధులు కేటాయించింది.

## భట్టి, ఉత్తమ్‌లకు హైకోర్టులో భారీ ఊరట

**(1వపేజీ తరువాయి)**కేసులను కొట్టివేయాలని కోరుతూ ఉత్తమ్, భట్టి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ కె.లక్ష్మణ్ ఈ పిటిషన్‌ను విచారించారు. ఈక్రమంలో కాంగ్రెస్ నేతలు నిర్వహించిన ర్యాలీ, సభల వల్ల శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని కోర్టు తెలిపింది. అలానే కాంగ్రెస్ నేతలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని చెప్పడానికి కూడా ఆధారాలు లేవని తెలిపారు. అందుకే వారిపై నమోదైన కేసులను కొట్టివేస్తున్నట్లు జస్టిస్ కె.లక్ష్మణ్ తీర్పు చెప్పారు.వీరితో పాటుగా మాజీ ఎంపీ జి.రంజిత్‌కుమార్‌రెడ్డిపై నమోదైన రెండు కేసులను కూడా హైకోర్టు తాజాగా కొట్టి వేసింది. ఆయన ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డా రని రెండు కేసులునమోదయ్యాయి. అయితే ఆ కేసులను కూడా హైకోర్టు కొట్టివేసింది. పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు వాదనలు వినిపించారు. కోర్టు తీర్పుతో కాంగ్రెస్ నేతలకు ఊరట లభించినట్లైంది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ఇదే కేసులో కొన్ని రోజుల క్రితం ఊరట లభించిన సంగతి తెలిసిందే. 2021లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ఆందోళనల్లో రేవంత్ రెడ్డిపై నమోదైన 2 కేసులను నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు కొట్టివేసింది. అలానే 2019లో ఎన్నికల సమయంలో.. సూర్యాపేట జిల్లాలోని గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో రేవంత్ మీద కేసు నమోదైంది. ఆయన ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపించారు. అయితే ఈ కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు.

## గోదావరికి భారీగా వరద

**(1వపేజీ తరువాయి)**వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నారు.గోదావరి నదిలో వరద పెరుగుతున్న కొద్దీ భద్రాచలం పట్టణం, దాని చుట్టుపక్కల మండలాలకు తీవ్రమైన ముంపు ముప్పు పొంచి ఉంది. గోదావరి నీటిమట్టం పెరిగే కొద్ది ఏ ఏ ప్రాంతాలు ముంపునకు గురవుతాయనే దానిపై ఇరిగేషన్ శాఖ అధికారులు వివరాలను వెల్లడించారు. 43 - 48 అడుగుల స్థాయిలో భద్రాచలం పట్టణం వరద ముంపుకు గురవుతుంది. 48 - 53 అడుగులు స్థాయిలో చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 13 గ్రామాలు, భద్రాచలం పట్టణం ప్రభావితమవుతాయి. 53 - 58 అడుగుల స్థాయిలో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాల్లోని మొత్తం 48 గ్రామాలు ముంపునకు గురవుతాయి.గోదావరి వరద63 - 68 అడుగులు చేరితే ఆరు మండలాల్లోని 85 గ్రామాలు వరద ప్రభావానికి లోనవుతాయి. 73 అడుగులు చేరితే దీన్ని ఈ అత్యంత ప్రమాదకర స్థాయిగా పరిగణిస్తారు. భద్రాచలం పట్టణంతో పాటు మొత్తం 109 గ్రామాలు వరద బారిన పడనున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి నదికి అత్యధిక నీటిమట్టం 1986లో నమోదైంది.ఆ సమయంలో గోదావరి నీటిమట్టం 75.60 అడుగులకు చేరింది. ఇది ఇప్పటివరకు నమోదైన అత్యధిక వరద స్థాయి. ఆ తర్వాత 2022లో వచ్చిన వరదల్లో కూడా గోదావరి నీటిమట్టం గణనీయంగా పెరిగింది. 2022 జూలైలో నదిలో నీటిమట్టం 71.30 అడుగులుగా నమోదైంది. ఈ వరద 1986 తర్వాత వచ్చిన రెండో అతిపెద్ద వరదగా రికార్డుల్లో నిలిచింది.

## మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి నివాసంలో ఆదాయపు పన్ను శాఖ అధికారుల సోదాలు

**హైదరాబాద్-నవభూమి:**మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి నివాసంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. డీఎస్ఆర్ గ్రూప్ కన్‌స్ట్రక్షన్ సంస్థతో లావాదేవీలు జరిపిన కారణంగా ఐటీ అధికారులు ఈ సోదాలు చేపట్టారు. సంస్థ సీఈవో సత్యనారాయణ రెడ్డి, ఎండీ సుధాకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో కూడా సోదాలు జరుగుతున్నాయి.

# పీ4 ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**(1వపేజీ తరువాయి)**చంద్రబాబు సూచించారు. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటుంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తత తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటుంబాలను టార్గెట్‌గా పెట్టుకున్నామని... ఇది మానవతా ధృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

64 లక్షల మందికి పెన్షన్లు..'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ నాల్గోస్థానానికి వచ్చింది. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతీ ఏడాది రైతులకు రూ.20 వేలచొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నాం. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. గ్యాస్ ధరలు పెరిగాయని మళ్లీ కొందరు కట్టెల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఒకప్పుడు ఆడబిడ్డలను చదివించే వారు కాదు. కాలేజీలు, ఉద్యోగాల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఫలితంగా చదువుకునే ఆడవారి సంఖ్య పెరిగింది. ఇప్పుడు భర్తల కంటే భార్యలే ఎక్కువగా సంపాదిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

కరెంట్ చార్జీలను తగ్గించాం

అగ్రిటెక్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తూ ముందుకు వెళ్తున్నాం.

లాజిస్టిక్స్‌పైనా పెద్ద ఎత్తున శ్రద్ధ పెట్టాం.

ఇప్పుడు కరెంట్ చార్జీలను తగ్గించాం.

సొంత ఇంటిపైనే విద్యుత్ ఉత్పత్తి సోలార్ వల్ల చేయగలుగుతున్నాం.

స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం ఇచ్చాం.

704 సర్వీసులను రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్‌లో వాట్సాప్‌లో అందుబాటులోకి తెచ్చాం

టెక్నాలజీని ఉపయోగించుకుంటే చాలా వరకూ ప్రయోజనం ఉంటుంది.

ప్రతి ఒక్కరికీ ఇంటిస్థలం ఇవ్వడం , గ్యాస్ , సోలార్ , డిజిటల్ కనెక్టివిటీ ఇవ్వడం వంటివి చేస్తున్నాం.

ఒక ఫ్యామిలీ ఒక ఎంట్రపెన్యూర్ అనే విధానం తీసుకున్నాం.

2047 స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ తయారు చేశాం.

2020 విజన్ డాక్యుమెంట్ చెప్పాం... ఇప్పుడు ఊహించిన దానికంటే ఎక్కువ హైదరాబాద్‌లో చూస్తున్నాం.

దేశంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం మరోసారి వైకుంఠపాళి ఆడకుండా ప్రజలు నమ్మకం ఉంచి కొనసాగిస్తే 2047 నాటికి నెంబర్ వన్ అవుతాం.

అట్టడుగున సమాజంలో ఉన్నవారు చదువు, వైద్యం కూడా పొందలేకపోతున్నారు.

ఒక వ్యక్తి ఒకేసారి 121 కేజీల బంగారం అంటే రూ.140 కోట్లు పీ4కు ఇచ్చారు.

అందరం ఓ రోజు చనిపోతాం ఎవ్వరూ శాశ్వతం కాదు.

కొంతమంది జీవితాన్ని సద్వినియోగం చేసుకుంటారు ...కొందరు దుర్వినియోగం చేసుకుంటారు.

చనిపోయాక కూడా పదిమంది గుర్తుపెట్టుకునే పనులు చేయాలి...అందుకే మానవత్వంతో ముందుకు పోవాలి.

సమాజం ఇచ్చిన అవకాశాన్ని నేనే సద్వినియోగం చేస్తున్నా... మీరు కూడా మీ అవకాశాన్ని సద్వినియోగం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

సంపద సృష్టించాలి..

దానధర్మాలు చేయడం మనకు కొత్తకాదు.. మన పూర్వీకుల నుంచి వచ్చిన సాంప్రదాయం ఇది.

శక్తిమేరకు దానధర్మాలు చేస్తునే ఉంటారు... తూర్పు గోదావరిలో డొక్కా సీతమ్మ అన్నపూర్ణగా ఆకలి తీర్చారు.

డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధిగా ఎవరు వచ్చినా అన్నం పెట్టిన దాతగా చరిత్ర గుర్తు పెట్టుకుంటుంది.

హెచ్‌సీఎల్ ఫౌండేషన్, కీర్తి , కిషోర్ కుమార్ , మెగా కృష్ణారెడ్డితో పాటు, నూజీవీడు సీడ్స్ నుంచి కొందరూ ఎన్నారైలు తమ ఆలోచనలు చెప్పారు.

ఐర్లాండ్ నుంచి వచ్చిన కార్తికేయను అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన నుంచి చదివిస్తే ఇప్పుడు గుర్తుపెట్టుకుని వచ్చి భాగస్వామి అవుతామంటున్నారు.

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రెండు శాతం వరకూ తీసుకువచ్చారు.

దేశంలో సంపద సృష్టించడం చాలా కష్టంగా ఉండేది.

ఆర్థిక సంస్కరణల వల్ల సంపద సృష్టించడం సులభమైంది.

మంచి రోడ్లు, విమానాశ్రయాలు, టెలికమ్యూనికేషన్‌లు బాగా పనిచేస్తున్నాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

ఆడబిడ్డలకు ఆర్థిక స్వాతంత్ర్యం...

త్వరలోనే అమెరికా, చైనా తర్వాత భారత్ త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది.

రూ. 33వేలకోట్లు పెన్షన్‌ల రూపంలో పేదలకు కూటమి ప్రభుత్వం ఇస్తుంది. పేదల సేవ పేరుతో ఇంటికే వచ్చి అధికారులు వీటిని అందిస్తున్నారు.

ఆగస్టు 1వ తేదీన పెన్షన్‌లు, ఆగస్టు 4వ తేదీన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కింద పిల్లలకు ఫీజులు ఇచ్చాం ఏడుమంది పిల్లలు ఉన్నా వారికి తల్లికి వందనం ఇచ్చాం.

ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం ఆగస్టు 15వ తేదీన అమలు చేశాం.. వారికి ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చాం.

ఆడపిల్లలు స్కూలుకు, వ్యాపారాలకోసం వెళ్లడం, దేవాలయాలకు వెళ్లడం, తదితర కార్యక్రమాలకు ఫ్రీ బస్సు ఉపయోగపడుతుంది. ఎన్నికల్లో ఓట్ల కోసం స్త్రీ శక్తి కాదు... వారు బయటకు రావడం వల్ల ఏపీలో ఆర్థిక విప్లవానికి వీరు మార్గదర్శకులు అవుతారు.

నా తల్లికి పొగచూరిన పొయ్యి నుంచి వచ్చే పొగ వల్ల ఆరోగ్యానికి గురయ్యారు.

ధరలు పెరుగుతున్నాయిని మహిళలు తిరిగి కట్టెల పొయ్యికి వెళ్లకూడదనే మూడు సిలిండర్‌లు దీపం- 2 పథకం కింద ఇచ్చాం.

నేను ఇచ్చే పథకాలు వినియోగించగలిగితే మీ ఆదాయమే ఎక్కువగా వచ్చే పరిస్థితి ఉంటుంది.

ఐటీ రంగంలో భార్యభర్తలు ఉంటే వారిలో 80 శాతం మందికి భార్యలకే ఎక్కువ జీతం ఉంటుందని తేలింది.

ఏపీలో జనాభా తగ్గిపోతుంది... గతంలో జనాభా పెరుగుతుందని 1995 తర్వాత చెప్పాం.. ఇప్పుడు రివర్స్ ప్రమోట్ చేస్తున్నాం.

ఖర్చులు పెరగడంతో చాలామంది పిల్లలను కనడం కూడా మానేస్తున్నారు.

యూరప్ , చైనా, జపాన్లు మన మీద ఆధారపడుతున్నారు... వారికి మిషన్లు ఉన్నాయి. వాటి ఆపరేషన్‌కు మనుషులు మనవద్ద నుంచి వెళ్తున్నారు.. అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై శ్రద్ధ పెట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు.


# చంద్రబాబు, జగన్‌కుధర్మ సంకటం

**(1వపేజీ తరువాయి)**మారింది. టీడీపీ ఎన్డీఏలో ఒక ముఖ్య భాగస్వామి. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఇప్పుడు ప్రాంతీయ గౌరవం, కూటమి పట్ల విధేయత మధ్య చిక్కుకుపోయారు. సుదర్శన్ రెడ్డి తెలుగువారు కావడం.. తెలుగు వ్యక్తికి మద్దతు ఇవ్వాలనే ఒత్తిడి టీడీపీపై పెరిగింది.

**వైసీపీ వైఖరి**

మరోవైపు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడిన తర్వాత ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కు మద్దతు ప్రకటించారు. అయితే, సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపడం వల్ల ఆయన పరిస్థితి కూడా సంక్లిష్టంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీకి ప్రధానంగా రెడ్డి వర్గంలో బలమైన ఆధారం ఉంది. సుదర్శన్ రెడ్డి పేరుతో వారి మద్దతుదారుల మధ్య ప్రాంతీయ భావాలు పెరిగాయి. జగన్‌కు ఇప్పుడు ఎన్డీఏ పట్ల తమ నిబద్ధతను కొనసాగించాలా లేక తెలుగు వారు అయి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలా అనే నిర్ణయం తీసుకోవడం సులభం కాదు. అభ్యర్థుల వ్యూహం ఎన్డీఏ వ్యూహం కూడా తమిళనాడు సమీకరణాలపై ఆధారపడింది. సీపీ రాధాకృష్ణన్ తమిళనాడులోని ఓబీసీ వర్గానికి చెందినవారు. ఆయనను అభ్యర్థిగా చేయడం ద్వారా బీజేపీ డీఎంకేను ఇరకాటంలో పెట్టడానికి ప్రయత్నించింది. డీఎంకే ఇండియా కూటమిలో భాగం. సీపీ రాధాకృష్ణన్ తమిళ వ్యక్తి కావడం డీఎంకేకు ఒక సవాలు, ఎందుకంటే తమిళ గౌరవం వారికి ఒక పెద్ద విషయం. అయితే డీఎంకే సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకుంది. దీనివల్ల వారు కూటమి ధర్మానికే ప్రాధాన్యత ఇస్తున్నారని స్పష్టమైంది. ఎన్నికల లెక్కలు ఎన్నికల గణాంకాల ప్రకారం, ఎన్డీఏకు లోక్‌సభ, రాజ్యసభలలో 422 మంది ఎంపీల మద్దతు ఉంది. ఇది గెలుపుకు అవసరమైన 394 ఓట్ల కంటే ఎక్కువ. వైసీపీ మద్దతుతో వారి బలం మరింత పెరిగింది. కానీ, సుదర్శన్ రెడ్డి పేరు తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతీయ భావాలను పెంచింది. దీనివల్ల టీడీపీ, వైసీపీ ఎంపీల మధ్య క్రాస్-ఓటింగ్ జరిగే అవకాశం పెరిగింది. ఈ ఎన్నికలు కేవలం ఉపరాష్ట్రపతి పదవి కోసమే కాకుండా, ప్రాంతీయ, జాతీయ రాజకీయాలకు ఒక పెద్ద పరీక్షగా నిలుస్తాయి.

# రైల్వే బ్రిడ్జి కింద ఇరుక్కుపోయిన ఆక్సిజన్ ట్యాంకర్..



**తిరుపతి-నవభూమి::**అత్యవసర సమయంలో అందరికీ ఠక్కున గుర్తొచ్చేది 108. రోడ్డు ప్రమాదమైనా, ప్రసవమైనా.. ఇంకా ఏదైనా అత్యవసర పరిస్థితి అయినా సకాలంలో అక్కడకు చేరుకుని వీలైనంత త్వరగా ఆస్పత్రులకు చేరవేస్తూ పేదల పాలిట సంజీవనిగా 108 అంబులెన్సులు నిలుస్తున్నాయి. అలాగే ఆక్సిజన్ ట్యాంకర్ లు కూడా.. కరోనా సమయం అప్పటి నుంచి ఆక్సిజన్ ట్యాంకర్ల విలువేంటో ప్రజలకు తెలిసివచ్చింది. అటు అంబులెన్స్, ఇటు ఆక్సిజన్ ట్యాంకర్.. రెండూ ఒకేసారి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయిన ఘటన తిరుపతి జిల్లాలో మంగళవారం చోటుచేసుకుంది. తిరుపతి జిల్లా రేణిగుంట చెక్‌పోస్ట్ కూడలి సమీపంలో ఓ రైల్వే బ్రిడ్జి ఉంటుంది. ఈ రైల్వే బ్రిడ్జి పై నుంచి రైళ్లు వెళుతుంటే.. కింద నుంచి వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రేణిగుంట రైల్వే జంక్షన్ కావటం.. తిరుపతికి సమీపంలో ఉండటంతో ఈ రహదారి మీద వాహనాల రాకపోకలు ఎక్కువగానే ఉంటాయి.అయితే మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఓ ఆక్సిజన్ ట్యాంకర్ రైల్వే బ్రిడ్జి కింద నుంచి వెళ్తూ చిక్కుకుపోయింది. ట్యాంకర్ పరిణామం ఎక్కువగా ఉండటంతో అటు ముందుకు వెళ్లలేక.. ఇటు బయటకు రాలేక రైల్వే బ్రిడ్జి కింద చిక్కుకుపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. భారీగా వాహనాలు బారులు తీరాయి. ఇదే సమయంలో అటుగా అంబులెన్స్ రావటంతో.. అది కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుపోయిన పరిస్థితి. అయితేఈ విషయం గురించి సమాచారం అందుకున్న వెంటనే ట్రాఫిక్ పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. అయితే అప్పటి వరకూ అటు వాహనదారులు.. ఇటు అంబులెన్స్ ట్రాఫిక్‌లో చిక్కుకుని ఇబ్బందులు పడ్డారు.మరోవైపు రేణిగుంట వద్ద ఉన్న రైల్వే బ్రిడ్జిని విస్తరించాలని వాహనదారులు కోరుతున్నారు. లారీలు, ట్రక్కులు వంటి వాహనాలు చిక్కుకుపోయే ప్రమాదం ఉందని.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే రైల్వే బ్రిడ్జిని విస్తరించాలని కోరుతున్నారు. రైళ్లు కింద వైపున.. పై నుంచి వాహనాలు వెళ్లేలా బ్రిడ్జి నిర్మాణం చేయాలంటున్నారు. రేణిగుంట రైల్వే జంక్షన్ కావటంతో ఈ స్టేషన్ మీదుగా నిత్యం భారీ సంఖ్యలో రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. అలాగే రేణిగుంటలో ఎయిర్‌పోర్టు ఉండటంతో.. రేణిగుంటకు వచ్చీపోయే వాహనాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది.

## భారత్‌కు చైనా మద్దతు

**(1వపేజీ తరువాయి)**నిలిచి, బహుళ ధ్రువ ప్రపంచం, అంతర్జాతీయ సంబంధాల ప్రజాస్వామ్యీకరణలను ప్రోత్సహించేందుకు దోహదపడాలి' అని చైనా విదేశాంగ మంత్రి అన్నారు.ఇక, వాంగ్‌యీ పర్యటన ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించుకునే అవకాశం కల్పించిందని జైశంకర్ అన్నారు. "మన సంబంధాలు గడ్డుకాలాన్ని ఎదుర్కొన్నాయి.. ఇప్పుడు రెండు దేశాలు కలిసి ముందుకు సాగాలని కోరుకుంటున్నాయి. దీనికి ఇరువైపుల నుంచి నిజాయితీ, నిర్మాణాత్మక విధానం అవసరం" అని జైశంకర్ స్పష్ట చేశారు. 'పరస్పర గౌరవం, పరస్పర సున్నితత్వం, పరస్పర ఆసక్తి అనే మూడు సూత్రాలను అనుసరిస్తూ.. ఎటువంటి వివాదాలు, సంఘర్షణలు లేకుండా సంబంధాలను మెరుగుపరుచుకోవాలి' అని జైశంకర్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ.. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ఆగస్టు 19 (మంగళవారం) భేటీ కానున్నారు. ఇరు దేశాల మధ్య సరిహద్దు సమస్య గురించి దోవల్, వాంగ్ యీలు చర్చించనున్నారు. సరిహద్దుల్లో శాంతి నెలకొల్పడం ఇరు దేశాల సంబంధాలకు అత్యంత కీలకమైందని, ఉద్రిక్తతలను తగ్గించుకుని ముందు సాగడం చాలా అవసరమని జైశంకర్ అన్నారు.

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి

**(1వపేజీ తరువాయి)**లాయర్‌గా నియమితులయ్యారు. కేంద్ర ప్రభుత్వానికి అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌లో సభ్యుడిగానూ వ్యవహరించారు హైకోర్ట్ లాయర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా.. ఉస్మానియా వర్సిటీకి న్యాయ సలహాదారుగా కూడా ఉన్నారు. 1993లో ఏపీ హైకోర్టు అదనపు జడ్జిగా నియమితులయ్యారు.

**ఎన్డీయే ఆశలపై నీళ్లు**

ఎన్డీయే కూటమి నుంచి ఇప్పటికే వైస్-ప్రెసిడెంట్ అభ్యర్థిత్వం ఖరారైన విషయం తెలిసిందే. తమిళనాడుకు చెందిన సీనియర్ బీజేపీ నేత, మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపిక చేశారు. ఉప-రాష్ట్రపతి ఎన్నికలకు ఆగస్టు 21తో నామినేషన్ ముగియనుంది. దీంతో ప్రతిపక్షాలు తమ అభ్యర్థిని నిలబెట్టాలని నిర్ణయించాయి. అయితే, అధికార పక్షం ఏకాభిప్రాయానికి కూడా ప్రయత్నాలు చేసింది. కానీ, వారి ప్రయత్నాలకు ఇండియా కూటమి గండికొట్టింది.జస్టిస్ సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్నప్పుడు చరిత్రాత్మక తీర్పులు, రాజ్యాంగ సూత్రాల నిబద్ధతకు మారుపేరుగా నిలిచారు. ఇండియా కూటమి న్యాయకోవిదుడ్ని వ్యూహాత్మకంగా ఎంపిక చేసింది. ఆయన అభ్యర్థిత్వం చట్టపరమైన ఆకర్షణతో పాటు పార్టీలకు అతీతంగా ఐక్యతకు చిహ్నంగా పరిగణిస్తున్నారు ఇది సంస్థాగత విశ్వసనీయత, సమ్మిళిత నాయకత్వంపై ఇండియా కూటమి ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుంది.

**విపక్షాల ఉమ్మడి అభ్యర్థి**

మీడియా సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ.. ఉప-రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాలు పోటీ చేస్తున్నాయని తెలిపారు. అయితే, రాజకీయ పోటీ కాదని, 'సైద్ధాంతిక యుద్ధమని వ్యాఖ్యానించారు. 'సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి మా అభ్యర్థి. ఆయన పేదల పక్షాన ఎలా నిలబడ్డారో, రాజ్యాంగాన్ని ఎలా రక్షించారో దేశ ప్రజలకు బాగా తెలుసు.. ప్రతిపక్ష పార్టీలు అన్నీ మా నిర్ణయానికి మద్దతిచ్చాయి.. అందుకే మేం ఉప-రాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలుస్తున్నాం.. ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని ఇండియా కూటమి కలిసికట్టుగా నిర్ణయం తీసుకుంది. ఏకాభిప్రాయంతో జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును ఆమోదించినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇది ప్రజాస్వామ్యంలో గొప్ప క్షణం' అని ఖర్గే పేర్కొన్నారు.

## మిస్ యూనివర్స్ ఇండియా

**(1వపేజీ తరువాయి)**ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలుస్తోంది. ఇకపోతే జైపూర్ వేదికగా జరిగిన ఈ మిస్ యూనివర్స్ ఇండియా 2025 అందాల పోటీలలో మణిక టైటిల్ విజేతగా నిలవగా.. ఉత్తరప్రదేశ్ కి చెందిన తాన్యా శర్మ ఫస్ట్ రన్నరప్ , మెహక్ ధింగా సెకండ్ రన్నరప్ , హర్యానా అమ్మాయి అమిషీ కౌశిక్ మూడవ రన్నరప్ గా నిలిచారు. పేరుపేరునా కృతజ్ఞతలు - మణిక విశ్వకర్మ మిస్ యూనివర్స్ కిరీటాన్ని సొంతం చేసుకోవడంతో సంతోషం వ్యక్తం చేసిన ఈమె మాట్లాడుతూ.. "నా ప్రయాణం నా స్వస్థలమైన గంగానగర్ నుంచి మొదలైంది. అక్కడి నుంచి ఢిల్లీకి వచ్చి ఈ పోటీకి సిద్ధమయ్యాను. మనపై మనం నమ్మకం, ఆత్మవిశ్వాసంతో ఉంటే ఏదైనా సాధించగలం. నా విజయం వెనుక ఎంతో మంది నిలిచారు. నాకు సహాయం చేస్తూ.. నన్ను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు" అంటూ తెలిపారు మణిక విశ్వకర్మ. . ఇకపోతే ఈ పోటీలలో విజేతగా నిలిచిన మణిక విశ్వకర్మ బ్యాక్ గ్రౌండ్ గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ తెగ వెతికేస్తున్నారు. మణిక విశ్వకర్మ విషయానికి వస్తే.. రాజస్థాన్ లోని శ్రీ గంగా నగర్ కు చెందిన ఈమె ప్రస్తుతం ఢిల్లీలో నివాసం ఉంటున్నారు.. పొలిటికల్ సైన్స్ , ఎకనామిక్స్ లో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న మణిక.. అటు జాతీయస్థాయి కళాకారిణిగా కూడా గుర్తింపు సొంతం చేసుకున్నారు. చిత్రలేఖనం , క్లాసికల్ డాన్స్ విభాగంలో ప్రావీణ్యం పొందిన ఈమె.. గత ఏడాది మిస్ యూనివర్స్ రాజస్థాన్ 2024 టైటిల్ ను సొంతం చేసుకున్నారు. సేవారంగంలో కూడా విశిష్ట సేవలు అందిస్తూ.. అటు సేవా రంగంలో కూడా విశిష్ట సేవలు అందిస్తూ గొప్ప మనసు చాటుకుంటున్నారు మణిక. "న్యూరోనోవా" అనే సంస్థను స్థాపించి, అండగా నిలుస్తున్నారు. ఇకపోతే విదేశాంగ మంత్రిత్వ శాఖ నిర్వహించిన బిమ్స్ టెక్ సెవోకాన్ లో భారత్ తరఫున ప్రతినిధిగా పాల్గొన్న ఈమె ఇప్పటివరకు మూడుసార్లు మిస్ యూనివర్స్ కిరీటాన్ని సొంతం చేసుకుంది.. మిస్ యూనివర్స్ కిరీటాన్ని దక్కించుకున్న ఇండియన్ సెలబ్రిటీస్.. ఇకపోతే ఇప్పటివరకు మిస్ యూనివర్స్ కిరీటాన్ని దక్కించుకున్న ఇండియన్ సెలబ్రిటీస్ విషయానికి వస్తే.. 1994లో సుస్మిత సేన్, 2000 సంవత్సరంలో లారా దత్తా, 2021లో హర్నాజ్ సంధు ఈ ఘనత సాధించారు. ఇకపోతే గత ఏడాది భారత్ తరఫున మిస్ యూనివర్స్ పోటీల్లో పాల్గొన్న రియాసింగ్ టాప్ 12 లో చోటు తగ్గించుకోలేకపోయారు. కనీసం ఈసారి మణిక విశ్వకర్మ అయినా భారత్ కి కిరీటాన్ని తీసుకొస్తుందని అందరూ భావిస్తున్నారు.

## నిజామాబాద్‌లో గూఢచారి పావురం కలకలం.. అదుపులోకి తీసుకున్న పోలీసులు

**నిజామాబాద్-నవభూమి:** జిల్లాలోని బోధన్ మండలంలో ఒక పావురం తీవ్ర కలకలం రేపింది. ఆ పావురం కాలికి ఒక కోడ్ రింగ్ ఉండటం, దాని రెక్కలపై కొన్ని సంకేత అక్షరాలు రాసి ఉండటంతో అది గూఢచర్యానికి ఉపయోగించే పావురమనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.బోధన్ మండలం, భవానిపేట గ్రామంలో ఒక మైనర్ బాలుడికి ఈ పావురం అనుమానాస్పద స్థితిలో కనిపించింది. దానిని పట్టుకుని పరిశీలించగా, దాని కాలికి ఒక రింగ్, రెక్కల కింద కొన్ని అక్షరాలు ఉండటాన్ని గమనించాడు. వెంటనే ఈ విషయాన్ని గ్రామస్తుల దృష్టికి తీసుకువెళ్ళాడు. పావురాన్ని చూసిన గ్రామస్తులు అది సాధారణ పావురం కాదని, గూఢచర్యం కోసం వాడే పక్షి కావచ్చని అనుమానించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్
బుధవారం
20 । ఆగస్టు । 2025

## వీడని మిస్టరీ.. జల్లెడ పడుతున్న పోలీసులు




**భోపాల్-నవభూమి:** లా డిగ్రీ అందుకుని.. సివిల్ జడ్జి కావాలని లక్ష్యంగా పెట్టుకున్న.. ఆ దిశగా ప్రయత్నాల్లో ఉన్న యువతి అర్చనా తివారి. ఆమె ఒక్కసారిగా మాయమైంది. అది కూడా రైలులో ప్రయాణిస్తూ.. ఆమె అదృశ్యమైంది. దీంతో అర్చనా తివారీ (29) అదృశ్యమైన ఘటన మధ్యప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టించింది. ఇండోర్ నుంచి కట్నీకి తరచూ అర్చనా తివారీ రైలులో ప్రయాణిస్తోంటుంది. ఎప్పటి లాగానే ఆగస్టు 7వ తేదీ రాత్రి ఇండోర్ నుంచి కట్నీకి నర్మదా ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తుంది. ఆ రోజు నుంచి ఆమె కనిపించకుండా పోయింది. కనిపించకుండా పోవడంతో.. ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అందులోభాగంగా వారు పోలీసులను ఆశ్రయించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అందులో భాగంగా ఆమె ప్రయాణిస్తున్న బోగీలోని ప్రయాణికులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. మరో వైపు ఆమె బ్యాగును ఉమారియా రైల్వే స్టేషన్ వద్ద పోలీసులు కనుగొన్నారు. ఉమరియా ఆమె సెల్ ఫోన్ లోకేషన్.. రాణి కమలాపతిస్టేషన్ వద్ద చివరిగా గుర్తించారు. కానీ ఆ తర్వాత ఆమె సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది. అర్చనా అదృశ్యమయ్యే కొన్ని నిమిషాల ముందు.. తల్లితో ఆమె మాట్లాడింది. అనంతరం అర్చనా సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది. ఇక ఈ విచారణలో భాగంగా నర్మదాపురం, పవర్ ఖేడా, ఇతార్సీ తదితర ప్రాంతాలను కలిపే గ్రిడ్‌లోని సీసీ టీవీ కెమెరాలను జీఆర్‌పీ, రైల్వే పోలీసులు జల్లెడ పడుతున్నారు.

## నలుగురిపై నక్క దాడి



**బెంగళూరు-నవభూమి:** నగరంలోని శ్రీరామ నగర్ పరిసరాల్లో సోమవారం బాలిక అక్షనాగమ్మతోపాటు మరో నలుగురు వ్యక్తులు రంగణ్ణ, మంజునాథ్, పూజాల పై నక్క ఆకస్మికంగా దాడి చేసింది. ఆహారం కోసం వెతుకుతూ నగరంలోకి ప్రవేశించి ఉంటుందని స్థానికులు అంచనా వేస్తున్నారు. పరిసరాల్లో ఆడుకుంటున్న బాలికపై నక్క దాడి చేస్తు పక్కనే ఉన్న వ్యక్తుల పై కూడా దాడికి దిగింది. ఈ దాడిలో గాయపడిన నలుగురిని స్థానికులు చికిత్స కోసం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగి నక్కను నిర్బంధించారు. కొంత మంది నక్కకు పిచ్చి పట్టి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తుండగా అటవి శాఖ అధికారులు నాల్గు రోజుల పాటు పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఉంచుకుని తరలిస్తామని తెలిపారు.

## జైలులో పుస్తకాలు చదువుతున్న హీరో దర్శన్



**బెంగళూరు-నవభూమి:** హత్యకేసులో విచారణ ఖైదీగా పరప్పన అగ్రహార జైలుకు చేరిన నటుడు దర్శన్( పుస్తకాలు చదివేందుకు సిద్ధమయ్యారు. నాలుగు రోజులుగా ఏకాంతంగా గడుపుతున్న దర్శన్, పలు పుస్తకాలను తన బ్యారక్‌లో ఉంచుకుని చదువుతున్నట్లు సమాచారం. సుప్రీంకోర్టులో బెయిల్ రద్దు కావడంతో దర్శన్‌ను గురువారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే.అదే రోజున అగ్రహార జైలుకు తరలించారు. రెండు రోజులుగా వెన్నునొప్పితో బాధపడుతుండటంతో జైలు ప్రాంగణంలోని ఆసుపత్రిలో చికిత్స అందించారు. గతంలో తరహాలోనే చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.

## ఉధృతంగా తుంగభద్ర.. వంతెనపై 4 చక్రాల బరువైన వాహనాలు బంద్



**బెంగళూరు-నవభూమి:** తుంగభద్ర జలాశయానికి వరద ఉధృతి పెరిగిపోయింది. సోమవారం జలాశయం నుంచి నదికి 26 గేట్లు ద్వారా 1,07,000 క్యూసెక్కుల నీరు బోర్డు అధికారులు విడుదల చేశారు. కాలవల్లో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండంతో కంప్లి కోటే తుంగభద్ర నది వంతెనపై బరువైన వాహనాలకు అధికారులు నిలిపివేశారు. కేవలం ద్విచక్రవాహనం ఆటోలు, కార్లకు మాత్రమే అవకాశం కల్పించారు.నాలుగు చుక్కలు బరువైన వాహనాలకు వంతెనపై బంద్ చేయడంతో బుక్కసాగర మీదుగా గంగావతికి చేరుకుంటున్నాయి. ప్రతిసారి నదికి నీరు పోటెత్తడం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నదికి నీరు పోటెత్తడంతో సన్నాపురం వద్ద రైతన్నలు మోటార్లలోకి నీరు చేరడంతో మోటార్లు ధ్వంసమయ్యాయి.

## షాకింగ్ ఘటన.. మద్యం మత్తులో ఆటోడ్రైవర్.. మహిళా పోలీసును రోడ్డుపై ఈడ్చుకెళ్లి...



**ముంబై- నవభూమి:** మహారాష్ట్రలోని సతారాలో తాజాగా షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. మద్యం మత్తులో ఓ ఆటో డ్రైవర్ మహిళా పోలీసును రోడ్డుపై సుమారు 120 మీటర్ల మేర ఈడ్చుకెళ్లాడు. ఆటోకు మహిళ వేలాడుతున్నా పట్టించుకోకుండా అతడు వాహనాన్ని తోలడంతో ఆమె గాయాలపాలయ్యారు. ఖండోబా మాల్ ప్రాంతంలో సోమవారం ఈ ఘటన జరిగింది.ఆటోలో అటువైపు వస్తున్న దేవరాజ్ కాలేను వాహనం ఆపమని మహిళా పోలీసుల భాగ్యశ్రీ జాదవ్ కోరారు. చెకింగ్ కోసం ఆటోఆపమని సైగ చేశారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న అతడు ఆటో ఆపకుండా ఆమెను దాదాపు 120 మీటర్ల మేర రోడ్డుపై ఈడ్చుకెళ్లాడు. స్థానికులు వెంటనే అప్రమత్తమై ఆటోను ఆపడంతో పెను ప్రమాదం తప్పింది. కానిస్టేబుల్‌ను కాపాడిన స్థానికులు ఆటో డ్రైవర్‌కు దేహ శుద్ధి చేశారు. ఆ తరువాత పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో గాయాల పాలైన మహిళా పోలీసు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.

## ఐదు నిమిషాల్లో ఫుల్..



**చెన్నై-నవభూమి:** దీపావళి పండుగ రద్దీని నివారించే నిమిత్తం నడిపే ప్రత్యేక రైళ్లలో ప్రయాణించేందుకు ముందస్తు రిజర్వేషన్ టిక్కెట్లు బుకింగ్స్ సోమవారం ప్రారంభమైంది. ఆన్‌లైన్‌లో బుకింగ్ విండో ప్రారంభించగానే కేవలం ఐదు నిమిషాల్లోనే ఆ టిక్కెట్లన్నీ హాట్ కేకుల్లా ఫుల్ అయ్యాయి. దీపావళి పండుగ కోసం సొంతూళ్లకు ప్రయాణికుల కోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్ళలో ప్రయాణించే వారు 60 రోజులకు ముందుగానే టిక్కెట్లను ముందస్తుగా బుక్ చేసుకునే వెసులుబాటును కల్పిస్తోంది. ఇందులోభాగంగా, సోమవారం ఈ టిక్కెట్ల బుకింగ్ ప్రారంభమైంది. అక్టోబరు 17వ తేదీ శుక్రవారం రోజున సొంతూళ్లకు వెళ్లేందుకు ప్రయాణికులు టిక్కెట్లను బుక్ చేసుకునేందుకు పోటీపడ్డారు. ఈ ముందస్తు రిజర్వేషన్ ప్రారంభమైన వెంటనే అన్ని టిక్కెట్లు కొన్ని క్షణాల్లోనే అమ్ముడు పోయాయి. ముఖ్యంగా మదురై, తిరునెల్వేలి, తెన్‌కాశి, తూత్తుక్కుడి, కన్నియాకుమారి, తిరుచ్చెందూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలోని సెకండ్ క్లాస్ టిక్కెట్లన్నీ 5 నిమిషాల్లో బుక్ అయ్యాయి. అదేవిధంగా తిరుచ్చి, రామేశ్వరం, కుంభకోణం, తంజావూరు ప్రాంతాల మీదుగా వెళ్లే రైళ్లలో కూడా టిక్కెట్లు ఫుల్ అయ్యాయి.


# భారత అంతరిక్ష కార్యక్రమానికి గేమ్‌ఛేంజర్‌గా ఇస్రో జంబో రాకెట్..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) దేశ భవిష్యత్తును మార్చబోయే ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టింది. ఏకంగా 40 అంతస్తుల భవనం అంత ఎత్తుతో భారీ రాకెట్‌ను నిర్మించే పనిలో ఉన్నట్లు ఆ సంస్థ ఛైర్మ్ వి. నారాయణన్ వెల్లడించారు. ముఖ్యంగా హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు వచ్చి ఆయన ఈ విషయాలను వెల్లడించారు. 35 కిలోల పేలోడ్‌తో మొదలు పెట్టిన భారతీయ అంతరిక్ష ప్రయాణం.. ఇప్పుడు 75,000 కిలోల బరువైన ఉపగ్రహాలను లో ఎర్త్ ఆర్బిట్ లోకి తీసుకెళ్లగలిగే ఒక మెగా రాకెట్‌ను తయారు చేసే స్థాయికి ఎదిగిందన్నారు.ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ.. ఇది కేవలం సాంకేతిక విజయం మాత్రమే కాదని అన్నారు. వ్యూహాత్మకంగా, ఆర్థికంగా కూడా దేశానికి ఎనలేని ప్రయోజనాలను చేకూరుస్తుందని స్పష్టం చేశారు. దాదాపు 40 అంతస్తుల ఎత్తు ఉండే ఈ రాకెట్.. ఇస్రో హెవీ-లిఫ్ట్ ప్రయోగాలకు వెన్నెముకగా నిలవనున్నట్లు పేర్కొన్నారు. దీని సామర్థ్యం భారత మానవ అంతరిక్షయాన కార్యక్రమం 'గగన్‌యాన్'కు.. అలాగే లోతైన అంతరిక్ష పరిశోధనలకు, చంద్రుడు, అంగారకుడిపై భవిష్యత్ మిషన్లకు ఒక కొత్త ఊపునిస్తుందని చెప్పారు. ఇది ఏకంగా అంతరిక్ష స్టేషన్ మాడ్యూళ్లను, పెద్ద సంఖ్యలో ఉపగ్రహాలను ఒకేసారి అంతరిక్షంలోకి తీసుకెళ్లే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని పేర్కొన్నారు.

అంతరిక్ష ప్రయోగాల్లో ఇది ఒక 'గేమ్-ఛేంజర్'గా మారబోతుందని నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచంలో అగ్రగామిగా ఉన్న అమెరికా, రష్యా, చైనా వంటి దేశాలు కూడా ఇలాంటి సూపర్-హెవీ లాంచ్ వెహికిల్స్‌ను అభివృద్ధి చేస్తున్నాయి. ఈ జాబితాలో భారత్ చేరడం ద్వారా.. అంతర్జాతీయ అంతరిక్ష యానంలో మన స్థానం మరింత పదిలం అవుతుంది. వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ మార్కెట్‌లో మన దేశ వాటా గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే భారత్‌కు కక్ష్యలో55 ఉపగ్రహాలు ఉన్నాయని చెప్పారు. వచ్చే మూడు లేదా నాలుగేళ్లలో వీటి సంఖ్య మూడు లేదా నాలుగు రెట్లు పెరగనుందన్నారు. ముఖ్యంగా తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాలకు ఇస్రో ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. చంద్రయాన్-3, మంగళ్‌యాన్ వంటి మిషన్ల విజయాలు మనకు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు తెచ్చిపెట్టాయి.ఈ మెగా రాకెట్ కేవలం అంతరిక్ష పరిశోధనలకు మాత్రమే పరిమితం కాదు. దీనికి వ్యూహాత్మక ప్రాముఖ్యత కూడా ఉంది. దీని ద్వారా రక్షణ రంగానికి అవసరమైన భారీ కమ్యూనికేషన్, నిఘా ఉపగ్రహాలను సులభంగా అంతరిక్షంలోకి పంపవచ్చు. ముఖ్యంగా హిందూ మహాసముద్ర ప్రాంతంలో దేశ రక్షణ సన్నద్ధతను ఇది మరింత బలోపేతం చేస్తుంది. భవిష్యత్తులో దేశ భద్రతకు, ఆర్థిక ప్రగతికి అంతరిక్ష సామర్థ్యం ఒక కీలకమైన అంశంగా మారనుంది.

# మాసిన్రామ్, చిరపుంజిలను దాటేసిన కర్ణాటక



**న్యూఢిల్లీ-నవభూమి:**మాసిన్రామ్, చిరపుంజిలను దాటేసిన దేశంలోనే కాక ప్రపంచంలోనే అత్యధిక వర్షపాతం నమోదయ్యే ప్రాంతం అనగానే టక్కున గుర్తుకు వచ్చే పేరు చిరపుంజి . అయితే గతేడాది దీని స్థానంలో మాసిన్రామ్ చేరింది. కాకపోతే ఈ రెండు ప్రాంతాలు ఒకే రాష్ట్రం అనగా మేఘాలయాకు చెందినవి కావడంతో పెద్దగా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. పైగా మాసిన్రామ్, చిరపుంజి రెండింటి మధ్య దూరం కేవలం 10 కిలోమీటర్లు మాత్రమే. గతేడాది చిరంపుంజిలో కంటే కూడా మాసిన్రామ్‌లో 100 మిమీ అధిక వర్షపాతం నమోదైంది. దీంతో ఈ ప్రదేశం పేరు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. అయితే ఈ సారి ఈ రెండింటి స్థానాన్ని కర్ణాటకలోని ఓ ప్రాంతం ఆక్రమించింది. ఈ ఏడాది ఇప్పటి వరకు దేశంలోనే అత్యంత వర్షపాతం పొందిన ప్రాంతంగా కర్ణాటకలోని ఓ ప్రాంతం పేరు తెర మీదకు వచ్చింది. ఆ వివరాలు..కొడుగు జిల్లాలోని సోమవార్‌పేట్ తాలూకాలోని సుర్లబ్బి అరుదైన రికార్డ్ సాధించింది. సుర్లబ్బిలో ఈ సంవత్సరం ఇప్పటివరకు సుమారు 7,300 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీనితో ఇది ఈ ఏడాది భారతదేశంలోనే అత్యధిక వర్షపాతం పొందిన ప్రదేశంగా గుర్తింపబడింది. దేశంలో అత్యధిక వర్షపాతం పొందే ప్రాంతాలుగా గుర్తింపు పొందిన చిరపుంజి, మాసిన్రామ్‌లను కూడా ఇది వెనక్కినెట్టింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కుండపోత వానలు కురుస్తున్నాయి. కర్ణాటకలో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈక్రమంలో సుర్లబ్బి ఈ ఏడాది అత్యధిక వర్షపాతాన్ని నమోదు చేయడమే కాక చిరపుంజి, మాసిన్రామ్‌లను బీట్ చేసింది.మాసిన్రామ్‌లో సగటున ప్రతి సంవత్సరం 11,871 మిమీ వర్షపాతం నమోదవుతుంది. అలానే చిరపుంజిలో సగటున సంవత్సరానికి 11,777మి.మీ వర్షపాతం నమోదవుతోంది. ఈ రెండు ప్రాంతాల్లో నమోదయ్యే మొత్తం వర్షపాతంలో 90 శాతం కేవలం ఆరు నెలల్లోనే కురుస్తుంది. అయితే ఈసారి వర్షాకాలం ప్రారంభంలోనే సుర్లబ్బిలో ఏకంగా 7,300 మిమీ వర్షపాతం నమోదై రికార్డు క్రియేట్ చేసింది. మన దేశంలో ఏటా సగటున 1000-1,200 మిల్లీ మీటర్ల వరకు వార్షిక వర్షపాతం నమోదవుతుంది. అయితే, కొన్ని ప్రాంతాల్లో ఏడాది పొడవునా వర్షాలు పడుతూ.. అత్యధిక వర్షపాతం నమోదవుతోంది.ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక.. దేశవ్యాప్తంగా కుండపోత వానలు కురుస్తూ జన జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. జమ్మూకశ్మీర్ వంటి ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ సంభవించడంతో ప్రాణనష్టం కూడా వాటిల్లింది. భారీ వర్షాల కారణంగా నదులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. వరదల వల్ల ఆస్తి, ప్రాణ నష్టం సంభవిస్తోంది. ఇక తెలంగాణలో అయితే రాష్ట్రవ్యాప్తంగా మరీ ముఖ్యంగా హైదరాబాద్‌లో సోమవారం రాత్రంతా వర్షం కురుస్తూనే ఉంది.

# ధర్మస్థల కేసులో ఫిర్యాదు దారుడి వాంగ్మూలం మార్పు



**బెంగళూరు-నవభూమి:** కర్ణాటకలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా గుర్తింపు పొందిన ధర్మస్థల ఇప్పుడు జాతీయస్థాయి చర్చకు దారితీసింది. ఇంతవరకు వందలాది మృతదేహాలను తానే ఖననం చేశానని చెబుతూ సంచలనం రేపిన మాజీ పారిశుద్ధ్య కార్మికుడు ఒక్కసారిగా తన వాంగ్మూలాన్ని మార్చాడు. దీంతో ఈ కేసు కొత్త మలుపు తిరిగింది. సిట్ ముందు ఫిర్యాదుదారుడి వాంగ్మూలం తాజాగా సిట్ ముందు హాజరైన ఆ వ్యక్తి ఆశ్చర్యకర విషయాలు బయటపెట్టాడు. తాను స్వచ్ఛందంగా కాకుండా కొందరి ఒత్తిడితోనే అలా ప్రకటన చేసినట్లు పేర్కొన్నాడు. 2014లోనే ధర్మస్థలాన్ని వదిలి తమిళనాడుకు వెళ్ళిపోయానని, అప్పటి నుంచి అక్కడే స్థిరపడ్డానని వివరించాడు. 2023లో ఒక గ్యాంగ్ తనను సంప్రదించిందని, బలవంతం చేసి సిట్ ముందు తప్పుడు అంగీకారం చెప్పించిందని వెల్లడించాడు. ఆ గ్యాంగ్ తనకు ఒక అస్థిపంజరం అందించి, దాన్ని ఆధారంగా చూపమని ఒత్తిడి చేసిందని ఆయన తెలిపారు. పోలీసుల ముందు ఏమి చెప్పాలో కూడా వారు నేర్పించారని స్పష్టం చేశాడు. తనపై ఒత్తిడి ఎక్కువగా ఉండటంతో తప్పనిసరిగా అలా వ్యవహరించాల్సి వచ్చిందని పేర్కొన్నాడు. దర్యాప్తు క్లిష్టతరం ఫిర్యాదుదారుడి కొత్త వాంగ్మూలంతో సిట్ దర్యాప్తు మరో దిశలో సాగనుంది. ఇప్పటికే అధికారులు అతని పూర్తి వీడియో స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. కేసు వెనుక ఉన్న గ్యాంగ్, దానిని ప్రోత్సహిస్తున్నవారిని గుర్తించేందుకు సిట్ ప్రత్యేక దృష్టి సారించింది. రాజకీయ దుమారం ఈ ఘటనతో కర్ణాటక రాజకీయాల్లో వాదోపవాదాలు ముదురుతున్నాయి. బిజెపి నేతలు కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ భక్తులలో భయం సృష్టించారని ఆరోపిస్తున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర నేతృత్వంలోని బృందం ఇప్పటికే ధర్మస్థలాన్ని సందర్శించి దేవాలయ ధర్మాధికారి వీరేంద్ర హెగ్డేతో సమావేశమైంది. అదే సమయంలో, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఈ ఘటన వెనుక కుట్ర ఉందని పేర్కొన్నారు. ధర్మస్థల ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, సిట్ విచారణలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, ఆరోపణలు నిజమైతే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# ట్రాఫిక్ జామ్‌లో టోల్ వసూలుపై సుప్రీంకోర్టు ప్రశ్న




ప్రయాణికులు గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇరుక్కున్నా టోల్ ఫీజు ఎందుకు వసూలు చేస్తున్నారని సుప్రీంకోర్టు ఎన్‌హెచ్‌ఏఐని ప్రశ్నించింది. 65 కి.మీ ప్రయాణానికి 12 గంటలు పట్టినా రూ.150 వసూలు చేయడం సమంజసమా అని జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రశ్నించింది. ఇటీవల కేరళ హైకోర్టు కూడా ఇలాంటి తీర్పు ఇచ్చింది. త్రిస్సూర్ జిల్లా పలియెక్కర టోల్ ప్లాజా వద్ద రోడ్డు పనుల కారణంగా నెల రోజులపాటు టోల్ వసూలు చేయరాదని ఆదేశించింది. రోడ్డు పనులు సక్రమంగా జరగకపోవడం, ప్రమాదాలు జరగడం వంటి అంశాలు టోల్ వసూళ్లపై ప్రశ్నలు లేవనెత్తాయని సుప్రీంకోర్టు గమనించింది. ఎన్‌హెచ్‌ఏఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ, లారీ ప్రమాదం దైవఘటనగా పరిగణించాలన్నారు. అయితే జస్టిస్ వినోద్ చంద్రన్ దీనిని తిరస్కరించారు. రోడ్డుపై గుంతల కారణంగానే ప్రమాదం జరిగిందని, అదే ట్రాఫిక్‌కు కారణమని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో టోల్ వసూలు చేయడం ప్రజలకు అన్యాయం అవుతుందని వ్యాఖ్యానించారు. ప్రజలు రోడ్డు నాణ్యత, వేగవంతమైన ప్రయాణం కోసం టోల్ చెల్లిస్తున్నారని, కానీ గుంతలు, పనులు, ట్రాఫిక్ జామ్‌లు ఉంటే ఆ వసూళ్లు సమంజసం కాదని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో తుది తీర్పు రానున్నప్పటికీ, కోర్టు వ్యాఖ్యలు భవిష్యత్తులో టోల్ విధానాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# 'ఓటు చోరీ' పై సమాధానాలు లేని ఎన్నికల కమిషన్

**న్యూఢిల్లీ-నవభూమి:**భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల కమిషన్ (ఈసీ) అనేది ఒక స్వతంత్ర, నిష్పక్షపాత రాజ్యాంగ సంస్థ. అయితే ఇటీవల జరిగిన పరిణామాలు, ముఖ్యంగా ప్రతిపక్షాల ఆరోపణలు, ఈ సంస్థ తటస్థపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. తాజాగా కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంధించిన అనుమానాలకు, ప్రశ్నలకు ఈసీ సరైన సమాధానాలు లేకుండా ఎదురుదాడి చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదం దేశంలోని రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తోంది.! -రాహుల్ గాంధీ వ్యాఖ్యలు, ఈసీ స్పందన "ఓటు చోరీ" వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై ఎన్నికల కమిషన్ తీసుకున్న కఠిన వైఖరి ఈ వివాదానికి ప్రధాన కారణమైంది. ఆరోపణలకు ఆధారాలు చూపించమని, లేదంటే ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఈసీ చీఫ్ జ్ఞానేశ్ కుమార్ అల్టిమేటం జారీ చేయడం ప్రతిపక్షాలను ఆగ్రహానికి గురి చేసింది. సాధా ణంగా ఇలాంటి ఆరోపణలను విచారించి నిజానిజాలు వెలికితీయాల్సిన ఈసీ, ఎదురుదాడికి దిగడం ఆశ్చర్యకరమైన విషయం. ఈసీ చర్య దాని విశ్వసనీయతపై సందేహాలను పెంచింది. ప్రతిపక్షాల ప్రధాన ప్రశ్నలు ఈసీపై ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలు చాలా తీవ్రమైనవి. వాటిలో కొన్ని..బీహార్‌లో 65 లక్షల ఓటర్ల పేర్లు ఎందుకు తొలగించారు? మహదేవపురలో లక్ష నకిలీ ఓటర్లు ఎలా నమోద య్యారు? పోలింగ్ బూత్‌ల సీసీటీవీ ఫుటేజీని 45 రోజుల్లోనే ఎందుకు తొలగిస్తున్నారు? ఆధార్‌తో ఓటర్ ఐడీని అనుసంధానం చేయడాన్ని ఎందుకు వ్యతిరేకించారు? ఇలాంటి ఈసీ ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా, ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకోవడం ఆ సంస్థ విశ్వసనీయతను మరింత దెబ్బతీస్తోంది. ఈ పరిస్థితులు ఓటర్లలో గందరగోళానికి దారితీస్తున్నాయి. అభిశంసన ప్రతిపాదన - రాజకీయ పరిణామం ఈసీ చీఫ్ జ్ఞానేశ్ కుమార్ పైన ప్రతిపక్షాలు అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలని యోచిస్తున్నాయి. అయితే, పార్లమెంటులో అభిశంసన తీర్మానం నెగ్గాలంటే రెండొంతుల మెజారిటీ అవసరం. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో అది సాధ్యం కాదని అందరికీ తెలుసు. అయినప్పటికీ, ఈసీపై ఒత్తిడి పెంచడానికి, తమ వాదనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి ఇది ఒక వ్యూహాత్మక చర్యగా కనిపిస్తోంది. భవిష్యత్ ప్రభావం ఈ వివాదం భవిష్యత్తులో తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చు. ఈసీ - ప్రతిపక్షాల మధ్య తలెత్తిన ఈ ఘర్షణ రాబోయే ఎన్నికల వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తోంది.

## బ్రిటన్‌లో సిక్కులపై జాత్యాహంకార దాడి.. ఇద్దరు వ్యక్తులను కొట్టిన టీనేజర్లు,



**వాషింగ్టన్-నవభూమి:** వోల్వర్ హాం ప్టన్‌లో చోటుచేసుకున్న ఒక దారుణమైన జాత్యహంకార దాడి బ్రిటన్‌లో నివసిస్తున్న భారతీయ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఒక రైల్వే స్టేషన్ బయట.. ముగ్గురు టీనేజర్లు ఇద్దరు సిక్కు పురుషులపై విచక్షణారహితంగా దాడి చేసి వారి పవిత్రమైన తలపాగాలను బలవంతంగా తొలగించారు. ఈ దాడికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వేగంగా వ్యాప్తి చెందడంతో.. ఈ అమానవీయ చర్యపై ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది.వైరల్ అయిన వీడియోలో బాధితులు ఇద్దరూ నేలపై పడి ఉండగా.. దుండగుల్లో ఒకరు వారిని పదేపదే తన్నడం స్పష్టంగా కనిపిస్తుంది. సిక్కులకు మతపరమైన చిహ్నమైన వారి తలపాగాను కూడా నిందితులు బలవంతంగా తీసి కింద పడేశారు. కేవలం శారీరకంగా మాత్రమే దాడి చేయకుండా.. . సిక్కుల మత విశ్వాసాలను, వ్యక్తిగత గౌరవాన్ని లక్ష్యంగా చేసుకున్న ఒక హేయమైన చర్య అని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. సిక్కు మతంలో తలపాగా అనేది వారి విశ్వాసానికి, గుర్తింపుకు చిహ్నం. అందుకే దానిని తొలగించడం అనేది అత్యంత అవమానకరమైన చర్యగా పరిగణించబడుతుంది.ఈ దాడి జరిగిన వెంటనే.. బ్రిటీష్ ట్రాన్స్‌పోర్ట్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ నేరానికి పాల్పడిన ముగ్గురు టీనేజర్లను అరెస్టు చేశారు. అయితే వారిని బెయిల్‌పై విడుదల చేయడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు ఈ కేసును లోతుగా దర్యాప్తు చేస్తామని.. ఇలాంటి ప్రవర్తనను ఎంతమాత్రం సహించబోమని హామీ ఇచ్చారు. భారతీయ సమాజం, రాజకీయ నాయకులు ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈ అంశాన్ని బ్రిటన్ ప్రభుత్వంతో చర్చించి, అక్కడ నివసిస్తున్న సిక్కు ప్రవాసుల భద్రతను నిర్ధారించాలని కోరారు.అలాగే స్థానిక పార్లమెంటు సభ్యురాలు సురీనా బ్రాకెన్‌రిడ్జ్ కూడా ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. వోల్వర్‌హాంప్టన్‌లోని వైవిధ్యభరితమైన సమాజంలో ఐక్యత కోసం పిలుపునిచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం తెలిసిన వారెవరైనా ముందుకు వచ్చి పోలీసులకు సహకరించాలని ఆమె కోరారు. మతపరమైన చిహ్నాలను లక్ష్యంగా చేసుకుని జరిపే ఇలాంటి దాడులు, సమాజంలో పెరుగుతున్న అసహనం, విద్వేషానికి అద్దం పడుతున్నాయి. ఈ దుర్ఘటన బ్రిటన్‌లో మైనారిటీల భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. పోలీసులు ఈ కేసును చిత్తశుద్ధితో దర్యాప్తు చేసి, బాధితులకు న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సిక్కు సమాజం డిమాండ్ చేస్తోంది.

## హీరో విజయ్ ధీమా.. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం మాదే..



**చెన్నై-నవభూమి:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తమదేనని టీవీకే అధ్యక్షుడు, సినీ హీరో విజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ప్రకటన విడుదల చేశారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి ప్రజలతో కలిసిపోయి, వారితో మమేకమైన పార్టీగా వచ్చే ఎన్నికల్లో నిరూపించబోతున్నట్టు విజయ్ వెల్లడించారు. మన లక్ష్యాన్ని చేరుకునేందుకు, మన కలల్ని నెరవేర్చుకునేందుకు కొన్ని నెలల సమయం మాత్రమే ఉందన్నారు.1967, 1977లో వచ్చిన ఎన్నికల ఫలితాలను మళ్లీ 2026లో చూడబోతున్నామని వెల్లడించారు. మహా ప్రజాశక్తిగా ఉన్న మీరంతా కలిసి ఈ కలను నెరవేర్చబోతున్నట్టు పేర్కొన్నారు. 'తమిళ ప్రజలను ప్రాణానికి ప్రాణంగా భావించే ఈ విజయ్ గురించి మీకు బాగా తెలుసు. వచ్చే ఎన్నికల్లో మన పార్టీ విజయం కోసం అభిమానులు, యువతీ యువకులు, మహిళలు,

## ట్రాక్స్ మధ్య సోలార్ ప్యానెల్స్.. రైల్వే శాఖ వినూత్న ప్రాజెక్టు.. ఎక్కడంటే..

**న్యూఢిల్లీ-నవభూమి:**కర్బన ఉద్గారాల రహిత సంస్థగా మారే దిశగా భారతీయ రైల్వే పలు కీలక చర్యలను చేపడుతోంది. సుస్థిర రవాణా వ్యవస్థ రూపకల్పనలో భాగంగా సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచుతోంది. ఇందులో భాగంగా రైల్వే ట్రాక్స్ మధ్యలో ప్రయోగాత్మకంగా సౌర ఫలకాలను కూడా ఏర్పాటు చేసింది. వారణాసిలోని బనారస్ లోకోమోటివ్ వర్క్స్‌కు (బీఎల్‌డబ్ల్యూ) చెందిన వర్క్‌షాప్‌లోని నెం.19 లైన్‌లో వీటిని ఏర్పాటు చేశారు. దేశంలో ఇలాంటి సౌర ఫలకాలు ఉన్న తొలి నగరంగా వారణాసి అరుదైన గుర్తింపు సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని రైల్వే మంత్రిత్వ శాఖ ఎక్స్ వేదికగా వెల్లడించారు. సుస్థిర రవాణా వ్యవస్థ ఏర్పాటులో ఇది తొలి అడుగు అని పేర్కొన్నారు.పైలట్ ప్రాజెక్టు కింద బీఎల్‌డబ్ల్యూ సోలార్ ప్యానెల్స్‌ను 19వ లైన్‌లో ట్రాక్స్ మధ్య ఏర్పాటు చేసింది. ఇవి చాలా సమర్థమవంతమైనవి, వీటి నిర్వహణ కూడా చాలా

## ఎడిట్ పేజీ

## క్రిషాంగి మేష్రామ్‌కు అరుదైన గౌరవం



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయ సంతతికి చెందిన మహిళ క్రిషాంగి మేష్రామ్ కు అరుదైన గౌరవం దక్కింది. ఇంగ్లండ్ అండ్ వేల్స్‌లో అత్యంత పిన్నవయసున్న సొలిసిటర్‌గా ఆమె క్వాలిఫై అయ్యారు. 21 ఏళ్ల వయసులోనే ఆమె యంగెస్ట్ సోలిసిటర్ అయ్యారు. అకాడమిక్, ప్రొఫెషనల్ కెరీర్‌లో ఆమె అత్యద్భుతంగా రాణించారు. 15 ఏళ్ల వయసు నుంచే క్రిషాంగి .. న్యాయ విద్యలో అందరి దృష్టిని ఆకర్షించారు. %పశ్చిమ బెంగాల్‌లో క్రిషాంగి పెరిగింది. ప్రస్తుతం ఆమె యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఉంటోంది. ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఆమె న్యాయ విద్యను అభ్యసించింది. లెర్నింగ్ మోడల్ అనుకూలంగా ఉండడంతో క్రిషాంగి ఎల్‌ఎల్‌బీ విద్యలో యూనివర్సిటీ టాప్‌గా నిలిచారు. 18 ఏళ్ల వయసు వచ్చే లోగా ఆమె న్యాయ విద్యలో ఫస్ట్ క్లాస్ హానర్స్ డిగ్రీ పొందారు. చాలా చురుకుగా, వేగంగా ఆమె న్యాయవృత్తిలో దూసుకెళ్లింది. 15 ఏళ్ల వయసులోనే ఎల్‌ఎల్‌బీ చదువుకునే అవకాశాన్ని ఓపెన్ యూనివర్సిటీ కల్పించిందని, దానికి థ్యాంక్స్ చెబుతున్నట్లు ఆమె వెల్లడించారు. 2022లో క్రిషాంగి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. 2024లో మాంచెస్టర్‌లో ఆమె ఆ సెర్మనీకి హాజరయ్యారు. డిగ్రీ, పీజీ తర్వాత, రెండేళ్ల పాటు సింగపూర్‌లో ఓ న్యాయ కంపెనీలో ఇంటర్న్‌షిప్ చేశారు. దీంతో అంతర్జాతీయ లీగల్ ప్రాక్టీస్‌లో ఆమె ఆసక్తి పెరిగింది.

## క్రైస్తవ మైనారిటీల భవిష్యత్తు ఎటు?

2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి పదవిని చేపట్టినప్పటి నుంచి భారతీయ రాజకీయ వ్యవస్థలో ఒక కొత్త దిశ ఆవిర్భవించింది. హిందూత్వ భావజాలం ప్రధాన స్రవంతిగా ముందుకు రావడం, ముస్లింలను 'పరాయివారు, ప్రమాదకారులు'గా చిత్రించడం మామూలైపోయింది. 2002 గుజరాత్ మత హింసాకాండ మోదీని ఎప్పుడూ వెంటాడుతూ వచ్చినప్పటికీ, ఆయన పాలనలో హిందూ జాతీయతా దృక్పథం మరింత బలపడింది. సంఘ్ పరివార్ అనుబంధ సంస్థలు ఈ భావజాలాన్ని రాజకీయంగా, సామాజికంగా ముందుకు నడిపించాయి. ముస్లింలపై హింస, విద్వేష ప్రసంగాలు పెరుగుతున్నాయి. అయితే దీని నీడలో మిగిలిపోయిన ఒక వాస్తవం %-% క్రైస్తవులపై కూడా పెరుగుతున్న వేధింపులు. అల్పసంఖ్యాకులలో అల్పసంఖ్యాకులు అయిన క్రైస్తవులు ఇప్పుడు మరింత కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ఇటీవల చోటుచేసుకున్న సంఘటన దీనికి స్పష్టమైన ఉదాహరణ. జూలై 26న అక్కడి దుర్గ్ పోలీస్ స్టేషన్‌లో కేరళకు చెందిన ఇద్దరు క్రైస్తవ సన్యాసినులను అక్రమ రవాణా, బలవంతపు మత మార్పిడుల ఆరోపణలతో అరెస్ట్ చేశారు. నిజానికి ఆ నన్స్ వెంట వెళ్లిన గిరిజన యువతులు తాము స్వచ్ఛందంగానే వెళ్ళామని, నర్సింగ్ శిక్షణ పొందడానికి ఆసక్తి చూపామని స్పష్టంగా చెప్పారు. వారి తల్లిదండ్రులూ అదే వాదన చేశారు. అయినప్పటికీ స్థానిక బజరంగ్ దళ్ నేతల ఒత్తిడితో పోలీసులు ఆ సన్యాసినులను అరెస్ట్ చేశారు. ఆ నన్స్‌కు మద్దతు తెలిపిన వారిని కూడా బెదిరించడం, కొంతమందిపై దాడి చేయడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఆశ్చర్యకరంగా, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ఈ చర్యలను సమర్థించడం జరిగింది. ఇలాంటి పరిస్థితి ఒక్క ఛత్తీస్‌గఢ్‌లోనే కాదు. దేశంలోని అనేక ప్రాంతాలలో క్రైస్తవులు సామాజిక బహిష్కరణకు గురవుతున్నారు. నారాయణపూర్ జిల్లాలోని గిరిజనులు "హిందూత్వవాదులు మమ్మల్ని సమాజం నుంచి వేరుచేశారు, మేము భయంతో బతుకుతున్నాం. మా కుటుంబ సభ్యులు చనిపోయినా ఖననం చేసేందుకు అనుమతించడం లేదు" అని వాపోయారు. సంఘ్ పరివార్ చాలా కాలంగా 'ఘర్ వాప్సీ' పేరుతో క్రైస్తవ గిరిజనులను తిరిగి హిందూ మతంలోకి మార్చే కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మిషనరీలు ప్రలోభాలు చూపి బలవంతపు మత మార్పిడులు చేస్తున్నారని ఆరోపిస్తూ, తిరిగి హిందూమతంలోకి వచ్చేలా ఒత్తిడి తెస్తున్నారు. వనవాసి కల్యాణ్ కేంద్రాల ద్వారా ఈ కార్యక్రమాలు సాగుతున్నాయి. మత స్వేచ్ఛ భారత రాజ్యాంగబద్ధమైన హక్కు. ఎవరికైనా తమ ఇష్టమైన మతంలోకి మారే హక్కు ఉంది. బాబాసాహెబ్ అంబేద్కర్ బౌద్ధమతంలోకి మారిన సంఘటన మన చరిత్రలో నిలిచిపోయింది. కానీ వాస్తవంలో ఈ స్వేచ్ఛను పూర్తిగా గౌరవించడం లేదు. క్రైస్తవ మతంలోకి మారడాన్ని 'బలవంతపు మార్పిడి'గా పరిగణిస్తారు. కానీ హిందూ మతంలోకి మళ్లడాన్ని 'స్వచ్ఛంద నిర్ణయం'గా, 'కొత్త జీవితం'గా చూపుతున్నారు. ఈ ద్వంద్వ వైఖరి ప్రభుత్వాల మౌన సహకారంతో నడుస్తోంది. ఛత్తీస్‌గఢ్ నన్స్ కేసులో చివరికి అనూహ్యంగా బెయిల్ మంజూరైంది. కేరళ ఎంపీలు కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలుసుకుని జోక్యం చేసుకోవడంతో వెంటనే ప్రతిస్పందన వచ్చింది. కేరళలో క్రైస్తవ జనాభా అధికంగా ఉండడం, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీకి మద్దతు అవసరం కావడం వల్లే ఈ నిర్ణయం త్వరగా అమలైంది. క్రైస్తవ సన్యాసినులు విముక్తి పొంది కేరళకు చేరుకున్నప్పుడు విమానాశ్రయంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ స్వాగతం పలకడం ఒక రాజకీయ వ్యూహమే. క్రైస్తవులపై కఠిన వైఖరిని కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో వారిని ఆకర్షించేందుకు బీజేపీ రాజకీయ సమీకరణాలు కడుతోంది. భారతదేశంలోని ఉత్తర-తూర్పు రాష్ట్రాల్లో క్రైస్తవ జనాభా గణనీయంగా ఉంది. మేఘాలయ, నాగాలాండ్, మిజోరాంలో బీజేపీ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అధికారంలో ఉంది. గోవాలోనూ బీజేపీకి బలమైన స్థానం ఉంది. ఈ రాష్ట్రాల్లో క్రైస్తవుల మద్దతు లేకుండా ఏ పార్టీకి అధికారంలోకి రావడం సాధ్యం కాదు. అందువల్ల బీజేపీ క్రైస్తవులపై స్పష్టమైన ప్రతికూలత చూపించకుండా, కానీ వారిని తరచూ హింసకు గురిచేస్తూ ఉండే ద్వంద్వ రాజకీయాలు కొనసాగిస్తోంది. ముస్లింలను బహిరంగంగా శత్రువులుగా చూపించడం ఒక వ్యూహం అయితే, క్రైస్తవుల విషయంలో బీజేపీ వ్యూహం మరింత జాగ్రత్తతో సాగుతోంది. క్రైస్తవులపై దాడులు కొత్తవి కావు. గత ఇరువై ఏళ్లుగా గిరిజన ప్రాంతాలలో మిషనరీలపై దాడులు కొనసాగుతున్నాయి. ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో చర్చిలను తగులబెట్టడం, పాస్టర్లపై దాడులు, సామాజిక బహిష్కరణ వంటి ఘటనలు పునరావృతమవుతున్నాయి. కానీ మోదీ పాలనలో ఇవి మరింత పెరిగాయి. మత మార్పిడి వ్యతిరేక చట్టాలను అనేక రాష్ట్రాలు ప్రవేశపెట్టాయి. గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో ఈ చట్టాలను వాడి క్రైస్తవులపై కేసులు పెడుతున్నారు. మతం మార్చుకున్న వ్యక్తి తప్పనిసరిగా జిల్లా మేజిస్ట్రేట్ ముందు అఫిడవిట్ ఇవ్వాలని, లేకపోతే శిక్ష పడుతుందని నిబంధనలు అమలులో ఉన్నాయి. ఇది వ్యక్తిగత స్వేచ్ఛకు విరుద్ధం. అంతర్జాతీయంగా కూడా ఈ పరిణామాలు ప్రతిధ్వనిస్తున్నాయి. అమెరికా, యూరప్ మానవ హక్కుల సంస్థలు భారత్‌లో మత స్వేచ్ఛ క్షీణిస్తోందని పలు సార్లు ఆందోళన వ్యక్తం చేశాయి. క్రైస్తవ మిషనరీలపై దాడులను ఖండించాయి. అయితే భారత ప్రభుత్వం వాటిని 'దేశ అంతర్గత వ్యవహారాలు'గా కొట్టిపారేస్తోంది. క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న వేధింపులు కేవలం మతపరమైనవే కాదు, ఆర్థిక%-%సామాజిక పరమైనవీ కావు. గిరిజన ప్రాంతాల్లో క్రైస్తవ మతం స్వీకరించిన కుటుంబాలను పంట పొలాల్లో పనిచేయనీయకుండా, గ్రామం నుంచి బహిష్కరించడం జరుగుతోంది. విద్య, ఆరోగ్య రంగాల్లో మిషనరీలు చేసిన కృషిని మర్చిపోయి, వారిని 'విదేశీ ఏజెంట్లు'గా చిత్రిస్తున్నారు. ఇక్కడ ఒక పెద్ద ప్రశ్న నిలుస్తోంది: మత స్వేచ్ఛ రాజ్యాంగబద్ధమైన హక్కు అయినా, ప్రాక్టికల్‌గా దాన్ని అమలు చేయడంలో ఎందుకు విఫలమవుతున్నాం? ఒకవైపు ముస్లింలను 'పరాయి'గా చూపి, మరోవైపు క్రైస్తవులను 'ప్రలోభాల మతం'గా చిత్రించడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని ప్రయత్నం జరుగుతోంది. ఈ విధంగా అల్పసంఖ్యాకులపై ఒత్తిడి పెంచడం ద్వారా మెజారిటీ ఓట్లు కట్టబెట్టుకోవాలనేది బీజేపీ వ్యూహంగా కనిపిస్తోంది. భారత సమాజం పలు మతాలు, పలు సంస్కృతుల సమ్మిళిత రూపం. అలాంటి సమాజంలో మైనారిటీల హక్కులను రక్షించడం ప్రజాస్వామ్యానికి ప్రాణం. ముస్లింలపై మాత్రమే కాకుండా, క్రైస్తవులపై కూడా వేధింపులు పెరగడం ఒక ఆందోళనకరమైన పరిస్థితి. ఈ ధోరణి కొనసాగితే దేశ ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు ముప్పు తప్పదు.

# భారతదేశ సమాచార విప్లవ పితామహుడు రాజీవ్





సద్భావనా దివస్ ప్రతి సంవత్సరం ఆగస్ట్ 20న జరుపుకుంటారు. దేశ ఆరవ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. దేశంలో మత సామరస్యం, జాతీయ సమగ్రత, శాంతిని పెంపొందించడంలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా 1992 నుండి ఈ సంప్రదాయం కొనసాగుతోంది. 'సద్భావన' అంటే స్నేహం, సామరస్యం అని అర్థం. మతాలు, భాషలు, ప్రాంతాలతో సంబంధం లేకుండా ప్రజల మధ్య జాతీయ సమైక్యత, మత సామరస్యాన్ని పెంపొందించడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం. హింసను విడనాడి, అందరిలో శాంతి, సామరస్యం, సద్భావనలను ప్రోత్సహించడం ఈ రోజు లక్ష్యం. ఈ సందర్భంగా పచ్చదనం, ప్రకృతి సౌందర్యం, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం వంటి అంశాలకు కూడా ప్రాధాన్యత ఇస్తారు.

**సద్భావన అవార్డు:**

రాజీవ్ గాంధీ జ్ఞాపకార్థం కాంగ్రెస్ పార్టీ 1992లో రాజీవ్ గాంధీ జాతీయ సద్భావన అవార్డును ఏర్పాటు చేసింది. సామాజిక సామరస్యాన్ని పెంపొందించడానికి తమ జీవితాలను అంకితం చేసిన వ్యక్తులకు ఈ అవార్డును ఇస్తారు. అవార్డులో భాగంగా ప్రశంసాపత్రంతో పాటు పది లక్షల రూపాయల నగదు బహుమతిని అందిస్తారు. 1992 నుంచి దేశంలో మత సామరస్యం, జాతీయ సమైక్యత, శాంతిని పెంపొందించడంలో విశేష కృషికి అందించబడిన భారతీయ పురస్కారం ఇది.

**పైలట్ నుండి ప్రధాని వరకు:**

?20 ఆగస్ట్ 1944న బొంబాయిలో ఇందిరా గాంధీ, ఫిరోజ్ గాంధీలకు మొదటి సంతానంగా రాజీవ్ గాంధీ జన్మించారు. ప్రఖ్యాత డూన్ స్కూల్, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లో పైలట్‌గా పనిచేశారు. రాజకీయాలపై ఆసక్తి లేనప్పటికీ, తల్లి ఇందిరా గాంధీ హత్య తర్వాత, కేవలం నాలుగు పదుల వయస్సులో 1984లో దేశ ఆరవ ప్రధానిగా ఎన్నికయ్యారు. 1989 వరకు ఆయన ఈ బాధ్యతలు నిర్వహించారు. దేశ చరిత్రలో ప్రధాని పీఠం అధిరోహించిన పిన్న వయస్కుడిగా రికార్డుకెక్కారు. ఆ కాలంలో ప్రపంచంలోని ఇతర దేశాలకు గుడ్‌విల్ అంబాసిడర్‌గా పరిగణించబడ్డారు. రాజీవ్ గాంధీ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఆధునిక భారతదేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన ఒక దార్శనికుడు. వివిధ జాతీయ, అంతర్జాతీయ సంస్థల ద్వారా మన దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి ప్రయత్నించారు. ఆయన ఐదేళ్ల పాలనా కాలంలో, జాతీయ సమైక్యత, మత సామరస్యం, శాంతిని పెంపొందించడానికి, అలాగే రాజకీయ, ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టడానికి విశేష కృషి చేశారు. ఈ సంస్కరణలు మన దేశంలో శాంతి, ఐక్యతను స్థాపించడంలో కీలక పాత్ర పోషించాయి. ప్రజాస్వామ్యంపై దృఢ విశ్వాసమున్న వ్యక్తి. జాతీయ ఐక్యత కోసం ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడానికి శాంతి, అహింసతో సాధ్యమని ఆయన విశ్వసించారు.

**శాంతి ఒప్పందాలు:**

రాజీవ్ గాంధీ దేశంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో శాంతిని పునరుద్ధరించడానికి, ఉద్రిక్తతలను చర్చల ద్వారా పరిష్కరించడానికి ప్రయత్నించారు. ఈ విధానం కొన్ని సందర్భాల్లో విజయవంతం కాగా, కొన్ని చోట్ల సవాళ్లను ఎదుర్కొంది. ?1985లో అస్సాం ఒప్పందం ఒకటి. ఇది విదేశీయుల వలసలపై జరుగుతున్న సుదీర్ఘ పోరాటాన్ని ముగించడానికి ఈ ఒప్పందం ఎంతో తోడ్పడింది. ఇది అస్సామీ ప్రజల సాంస్కృతిక గుర్తింపును పరిరక్షించడానికి, అక్రమ వలసదారులను గుర్తించి వెనక్కి పంపడానికి ఒక ప్రణాళికను రూపొందించింది. ఇక పంజాబ్ ఒప్పందాన్ని చూస్తే సిక్కు ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ఈ ఒప్పందం ఒక ముఖ్యమైన ప్రయత్నం. అయితే ఒప్పందంపై సంతకం చేసిన అకాలీదళ్ అధ్యక్షుడు హర్‌చంద్ సింగ్ లాంగోవాల్ హత్యకు గురికావడంతో ఈ ఒప్పందం ఆశించినంత విజయం సాధించలేకపోయింది. 1986లో ?మిజోరాం ఒప్పందంజరిగింది. ఇది అత్యంత విజయవంతమైన శాంతి ఒప్పందంగా నిలిచింది. మిజో నేషనల్ ఫ్రంట్‌తో శాంతి ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా రాజీవ్ గాంధీ ప్రభుత్వం దాదాపు రెండు దశాబ్దాల సాయుధ తిరుగుబాటుకు ముగింపు పలికింది. ఈ ఒప్పందం ప్రకారం, మిజోరాంకు రాష్ట్ర హోదా కల్పించారు. తిరుగుబాటు నాయకుడు లాల్‌డెంగా ముఖ్యమంత్రిగా ఎన్నికవ్వడం ద్వారా ఆ ప్రాంతంలో శాంతి, అభివృద్ధికి మార్గం సుగమమైంది.?

రాజీవ్ గాంధీ అంతర్గత శాంతికి మాత్రమే కాకుండా, ప్రపంచ శాంతికి కూడా ఎనలేని కృషి చేశారు. 1988లో ఐక్యరాజ్యసమితిలో ఆయన చేసిన ప్రసంగం ఒక మైలురాయిగా నిలిచిపోయింది. ప్రపంచాన్ని అణ్వాయుధాల నుండి విముక్తం చేయాలనీ పిలుపునిచ్చారు. అలాగే ఆరు దేశాల నిరాయుధీకరణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమాల ద్వారా ఆయన ఒక దార్శనికుడని, శాంతి, సామరస్యం పట్ల ఆయనకున్న నిబద్ధతను స్పష్టంగా చూపించారు.

**?సంస్కరణలు:**

?రాజీవ్ గాంధీ కేవలం శాంతి స్థాపనకే పరిమితం కాలేదు. ఆయన ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి, ఆర్థిక వ్యవస్థను ఆధునీకరించడానికి కృషి చేశారు. అధికార వికేంద్రీకరణను ఆయన బలంగా నమ్మారు. 73వ, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీరాజ్ సంస్థలకు నిజమైన అధికారాలు కట్టబెట్టారు. ఈ సవరణల ద్వారా మహిళలకు స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ఒక విప్లవాత్మక నిర్ణయం. యువతపై ఉన్న అపారమైన విశ్వాసంతో ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించారు. 1991లో చేపట్టిన ఆర్థిక సంస్కరణలకు ఆయన పాలనలోనే పునాది పడింది. లైసెన్సింగ్ విధానాన్ని సరళీకృతం చేయడం, దిగుమతి సుంకాలను తగ్గించడం వంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ మార్కెట్‌కు తెరిచాయి. దేశాభివృద్ధికి శాస్త్ర సాంకేతికత విద్య అత్యంత అవశ్యకమని ఆయన విశ్వసించారు. టెలికమ్యూనికేషన్స్, కంప్యూటర్ రంగాల్లో సంస్కరణలను ప్రవేశపెట్టి సమాచార విప్లవానికి నాంది పలికారు. మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్‌ను 1986లో స్థాపించారు. ఇది పబ్లిక్ కాల్ ఆఫీస్ల ఏర్పాటుకు దారితీసి ఎంతో మంది యువతకు ఆర్థిక భరోసా కల్పించింది. ఈ కారణంగా రాజీవ్ గాంధీని భారతదేశ సమాచార విప్లవ పితామహుడిగా పిలుస్తారు. రాజీవ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే కేంద్రంలో మానవ వనరుల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటైంది. 1986 నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ఆరవ తరగతి నుండి పన్నెండవ తరగతి వరకు ఉచిత విద్యను అందించే జవహర్ నవోదయ విద్యాలయాల వ్యవస్థకు పురుడుపోశారు.


**మరణం:**

దురదృష్టవశాత్తు, 1991 మే 21న తమిళనాడులోని శ్రీ పెరంబుదూరులో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎల్టీటీఈ ఆత్మాహుతి బాంబర్ చేతిలో రాజీవ్ గాంధీ హత్యకు గురయ్యారు. ఆయన మరణానంతరం దేశ అత్యున్నత పౌర పురస్కారం అయిన భారతరత్నను పొందారు. ఆధునిక భారతాన్ని రూపొందించడంలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిది.

**సద్భావనా దివస్ -ఆగస్ట్ 20 సందర్భంగా..**


**జనక మోహన రావు దుంగ**
**8247045230**


# అమెరికా సుంకాలతో నష్టమెంత



ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా తీసుకునే నిర్ణయాలు మిగతా దేశాలపై ఎంతటి ప్రభావం చూపిస్తాయో తిరిగి ఒకసారి స్పష్టమైంది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో భారత్ నుంచి వెళ్లే ఎగుమతులపై సుంకాలు భారీగా పెరగడం మన ఆర్థిక వ్యవస్థకు సవాలు విసురుతోంది. ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయం మన దేశం నుంచి అమెరికాకు వెళ్లే దాదాపు 8,500 కోట్ల డాలర్ల విలువైన (రూ.7.1 లక్షల కోట్ల) ఎగుమతులను కుదిపేస్తోంది. ఈ పరిస్థితుల్లో భారత్ మాత్రమే కాదు, తెలంగాణ వంటి ఎగుమతి ఆధారిత రాష్ట్రాలు కూడా ప్రత్యక్షంగా ప్రభావానికి లోనవుతున్నాయి. సుంకాల పెంపు తాత్కాలికంగానే కాక దీర్ఘకాలికంగానూ ఎగుమతుల రంగానికి గట్టి షాక్ ఇస్తోంది. ముఖ్యంగా వస్త్ర, ఆభరణాల రంగాలే కాక, ఔషధ రంగం కూడా దీని ప్రభావానికి లోనయ్యే అవకాశం ఉంది. వస్త్రాలపై డిమాండ్ తగ్గడం వల్ల ఉత్పత్తి సన్నగిల్లుతుందని అంచనా. అదే సమయంలో ఔషధ రంగం ఎగుమతుల్లో అమెరికా ప్రధాన భాగస్వామిగా ఉన్నప్పటికీ, భారత ఔషధ సంస్థలకు మరో ప్రత్యేకత ఉంది. ప్రపంచవ్యాప్తంగా కొత్త మార్కెట్లను అన్వేషించగల సామర్థ్యం వీరికుంది. 2023లో భారత్ నుంచి దాదాపు రూ. 2.2 లక్షల కోట్ల విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి. వీటిలో గణనీయమైన భాగం అమెరికాకు చేరింది. ఇప్పుడు సుంకాల రూపంలో ఏర్పడుతున్న అవరోధం కారణంగా, సహజంగానే మన ఎగుమతిదారులు యూరప్, ఆసియా, లాటిన్ అమెరికా వంటి ఇతర ప్రాంతాలపై దృష్టి పెట్టే పరిస్థితి వస్తోంది. ఈ తరహా మళ్లింపులు వాణిజ్యంలో సాధారణం. ఒక మార్కెట్‌లో ప్రతిబంధకాలు ఎదురైతే మరొక మార్కెట్‌ను చేరుకోవడం అంతర్జాతీయ వ్యాపారంలో అనివార్యం.

తెలంగాణ రాష్ట్రం ఎగుమతుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ముఖ్యంగా ఔషధ రంగంలో తెలంగాణది కీలక పాత్ర. 2023 ఏప్రిల్ నుంచి 2024 డిసెంబర్ మధ్య రాష్ట్రం నుంచి 940 కోట్ల డాలర్ల (రూ. 77,000 కోట్ల) విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి. 2024 ఏప్రిల్ %-% అక్టోబర్ కాలంలోనే తెలంగాణ నుంచి 2.30 లక్షల కోట్ల ఫార్మా ఎగుమతులు జరిగాయి. ఈ గణాంకాలు రాష్ట్రం ఎంత వేగంగా ఎదుగుతోందో చెబుతున్నాయి. ఫార్మా రంగం రాష్ట్రం మొత్తం వాణిజ్య ఎగుమతుల్లో 26.9 శాతం వాటాను కలిగి ఉంది. వార్షికంగా దాదాపు 3.9 లక్షల కోట్ల ఎగుమతులు నమోదు అవుతాయని అంచనా. అందులో అమెరికాకు వెళ్లేవి దాదాపు రూ. 85,000 కోట్లు ఉంటాయి. ఈ క్రమంలోనే అమెరికా సుంకాల ప్రభావం తెలంగాణ ఎగుమతులపై తీవ్రంగా ఉండనుందని నిపుణులు చెబుతున్నారు. కానీ ఒక వాస్తవం మర్చిపోరాదు. భారత ఔషధ రంగం ఎగుమతులు ఎక్కువగా జనరిక్ ఔషధాలే. అమెరికా ఈ ఔషధాలను స్వదేశంలో ఉత్పత్తి చేయాలనుకుంటే అక్కడ ఉత్పత్తి ఖర్చులు కనీసం ఆరు రెట్లు పెరుగుతాయి. అదనంగా కొత్త ఉత్పత్తి యూనిట్లు ప్రారంభించడానికి మూడు నుంచి ఐదు సంవత్సరాల సమయం అవసరం అవుతుంది. అటువంటి సమయంలో అమెరికా వినియోగదారులు అధిక ధరల బాదుడుతో బాధపడక తప్పదు. అందువల్ల అమెరికా ఎన్ని సుంకాలు విధించినా, మన జనరిక్ ఔషధాలపై డిమాండ్ తగ్గడం అంత సులభం కాదు. సిప్లా, సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాంటి సంస్థలు పేటెంట్ గడువు ముగిసిన వందలాది జనరిక్ ఔషధాలను ఎగుమతి చేస్తూ లాభాలను సాధిస్తున్నాయి. 2024లో భారత్ నుంచి అమెరికాకు 870 కోట్ల డాలర్ల (రూ.76,113 కోట్ల) ఔషధాలు ఎగుమతి అయ్యాయి. మొత్తం ఎగుమతుల్లో దాని వాటా 11 శాతం. ఈ సంఖ్యలు మన ఔషధ రంగం అమెరికాపై ఎంతగా ఆధారపడి ఉందో చెబుతున్నాయి. అయినప్పటికీ దేశీయ మార్కెట్లో కూడా ఔషధాలకు డిమాండ్ పెరుగుతూనే ఉంది. కాబట్టి వ్యూహాత్మకంగా ఇతర మార్కెట్లను అన్వేషిస్తూనే దేశీయ డిమాండ్‌ను తీర్చడం ద్వారా నష్టాన్ని కొంతమేర తగ్గించుకోవచ్చు. ఐటీ రంగం విషయానికి వస్తే, తెలంగాణ నుంచి 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో రూ. 3 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు జరిగాయి. ఇది గతంతో పోలిస్తే 12 శాతం పెరుగుదల. సర్వీస్ రంగం ఎగుమతుల్లో తెలంగాణది దేశంలో ముందువరుసలో ఉంది. ఈ రంగంలో 9.5 లక్షల మంది వృత్తి నిపుణులు పనిచేస్తున్నారు. ముఖ్యంగా సేవారంగం ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావం ప్రస్తుతం లేకపోవడం ఒక పెద్ద ఉపశమనం. ఎగుమతుల మొత్తంలో సేవారంగం వాటా మూడు లక్షల కోట్లకు చేరుకోవడం వలన, మిగతా రంగాల్లో ఏర్పడే ఒత్తిడిని కొంతమేర తట్టుకునే అవకాశం ఉంది. ఇక్కడ ఒక సమీకరణం స్పష్టమవుతుంది. వాణిజ్యం ఎప్పుడూ నిలకడగా ఉండదు. ఒక దారిలో ఆపద వస్తే మరొక దారిని ఎంచుకోవాలి. ఔషధాలు, ఐటీ, వస్త్రాలు, ఆభరణాల రంగాలు ఈ సూత్రం ప్రకారం మళ్లీ కొత్త అవకాశాలను వెతకాల్సి వస్తుంది. అమెరికా లాంటి పెద్ద మార్కెట్‌ను పూర్తిగా వదులుకోవడం సాధ్యం కాదు. కానీ అమెరికా ఎలాంటి విధానాలు అనుసరించినా, మన దేశం తన వ్యూహాలను మార్చుకోవడం తప్పదు. ప్రస్తుత పరిస్థితి ఆర్థికంగా కఠినమైనప్పటికీ, దీని నుంచి కొన్ని పాఠాలు నేర్చుకోవాలి. ఒకే దేశంపై అధికంగా ఆధారపడకూడదు. వాణిజ్య సంబంధాలను విస్తరించడం, ద్వైపాక్షిక ఒప్పందాలను పెంచుకోవడం, కొత్త మార్కెట్లలో స్థిరపడటం వంటి చర్యలు తప్పనిసరి. ఇది చేయగలిగితే సుంకాల రూపంలో వచ్చే షాక్ తాత్కాలికంగానే ఉండిపోతుంది. చివరగా, అమెరికా విధిస్తున్న సుంకాలు ఎంత కఠినమైనా, భారత ఐటీ, ఫార్మా రంగాల్లో ఉన్న శక్తి సామర్థ్యాలు మనకు దారిని చూపగలవు. వ్యూహాత్మకంగా కొత్త మార్కెట్లలోకి అడుగుపెట్టడం, దేశీయ డిమాండ్‌ను పెంచడం, వినూత్నతను ప్రోత్సహించడం ద్వారా ఈ సవాళ్లను ఎదుర్కోవచ్చు. ఆర్థిక నిపుణులు చెబుతున్నట్టుగా సవాళ్లు శాశ్వతం కావు, వాటిని అధిగమించే మార్గాలే శాశ్వతం.

**-సహాయ**

## మనసు ఏం చేస్తోందో గమనిస్తున్నారా?




మనస్సుకు మరో ధోరణి కూడా ఉంది. అది: ప్రతికూలతను అంటిపెట్టుకొని ఉండడం. మన జీవితంలో పది సందర్భాలు, సంఘటనల్లో ఒకటి ప్రతికూలంగా జరిగితే... అనుకూలంగా జరిగినవాటిని మరచిపోతాం. ఆ ఒక్క ప్రతికూలమైన దాని గురించే ఆలోచిస్తూ ఉంటాం.

విద్యను, సమాచారాన్ని పొందడానికి మనకు ఎన్నో మార్గాలు ఉన్నాయి. పాఠశాలకు, కళాశాలకు, విశ్వవిద్యాలయానికి వెళ్ళడం ద్వారా, గురువుల ద్వారా విద్యను సంపాదించగలం. వార్తా పత్రికల ద్వారా ఇతర మాధ్యమాల ద్వారా సమాచారం తెలుసుకోగలం. పుస్తకాలను చదవడం ద్వారా విజ్ఞానాన్ని పొందగలం. ఇలా మనకు ఎన్నో మార్గాలు కనిపిస్తాయి. కానీ జ్ఞానం పొందాలంటే ఇలాంటి మార్గాల ద్వారా సాధ్యం కాదు. మన మనసులో ప్రస్తుతం ఏం జరుగుతోందో తెలుసుకోవడమే జ్ఞానం. కానీ మనసు గురించి అవగాహన చేసుకోవడానికి ఇతర మార్గాలేవీ దోహదపడవు.

%ప్రతి క్షణం మీ మనసు ఏం చేస్తోందో, అక్కడ ఏం జరుగుతోందో మీరు గమనించారా? తరువాత జరగబోయేది ఏమిటో అది ఆలోచిస్తూ ఉంటుంది. అది గతానికి, భవిష్యత్తుకు మధ్య ఊగిలాడుతూ ఉంటుంది. గతంలో జరిగిన దాని గురించి విచారంగా, లేదా కోపంగా ఉంటుంది. లేదా భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతుంది. మనస్సుకు మరో ధోరణి కూడా ఉంది. అది: ప్రతికూలతను అంటిపెట్టుకొని ఉండడం. మన జీవితంలో పది సందర్భాలు, సంఘటనల్లో ఒకటి ప్రతికూలంగా జరిగితే... అనుకూలంగా జరిగినవాటిని మరచిపోతాం. ఆ ఒక్క ప్రతికూలమైన దాని గురించే ఆలోచిస్తూ ఉంటాం. ఈ ధోరణిని మార్చుకోవడమే మీకు మీరు చేసుకోగలిగే పెద్ద సహాయం. ఈ ధోరణి గురించి అర్థం చేసుకోవడం వల్ల మీ జీవితం మరింత సహజంగా, మరింత సరళంగా మారుతుంది. అంతర్గతమైన వికాసం కలుగుతుంది. నిజానికి మనం పుట్టినప్పుడు ఎంతో అమాయకంగా ఉంటాం. పరిణతి చెందుతున్నకొద్దీ, తెలివైనవారిగా మారుతున్న కొద్దీ ఆ అమాయకత్వాన్ని కోల్పోతాం. చివరకు కఠినంగా మారుతాం. దానివల్ల జీవితంలో ఆనందం కోల్పోతాం. ఆ కాఠిన్యాన్ని విడిచిపెట్టండి. అందరిపట్ల, అన్నిటిపట్ల దయగా, ప్రేమగా ఉండండి. అప్పుడు జీవితం మరింత ఆనందదాయకంగా, మరింత సంతృప్తికరంగా, ఆసక్తికరంగా మారుతుంది. ఇదంతా మీ మనసును అవగాహన చేసుకున్నప్పుడు, జరుగుతుంది. అందుకోసం మనసు ఏం చేస్తోందో గమనించాలి. ప్రతికూలమైన విషయాల గురించి ఆలోచించడం మానేయాలి. సానుకూలమైన దృక్పథంతో జీవితాన్ని కొనసాగించాలి. అప్పుడు అంతా ఆనందమే!


# వీధి కుక్క కరవడంతో రేబిస్ వ్యాధి.. కర్ణాటకలో చిన్నారి మృతి



బెంగళూరు - నవభూమి:కర్ణాటకలో మరో దారుణం వెలుగులోకి వచ్చింది. నాలుగు నెలల క్రితం వీధి కుక్క కరవడంతో రేబిస్ బారిన పడ్డ ఓ నాలుగేళ్ల బాలిక మంగళవారం కన్నుమూసింది. బెంగళూరులోని రాజీవ్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.దేవనగరికి చెందిన బాలిక ఏప్రిల్ నెలలో తన ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధి కుక్క దాడి చేసింది. ముఖం, ఇతర భాగాలను కరవడంతో బాలిక తీవ్రంగా గాయపడింది. వెంటనే బాలిక కుటుంబం చిన్నారిని స్థానిక ఆసుపత్రికి తరలించి ఆపై మెరుగైన చికిత్స కోసం బెంగళూరు ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు పలు ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకపోయింది. రేబిస్ బారిన పడ్డ బాలిక చివరకు కన్నుమూసింది. దీంతో, వీధి కుక్కల అంశం మరోసారి స్థానికంగా చర్చనీయాంశం అవుతోంది.అంతకుముందు, కర్ణాటక లోకాయుక్త జస్టిస్ బీవీస్ పాటిల్.. బెంగళూరు నగరపాలక సంస్థపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వీధి కుక్కల సమస్యను పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. కుక్కల కోసం ప్రత్యేక షెల్టర్లు నిర్మించడంలో నగర పాలక సంస్థ విఫలమైందని పేర్కొంది.ఢిల్లీలోని వీధి కుక్కల బెడదలపై సుప్రీం కోర్టు ఇటీవల వెలువరించిన తీర్పు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. దేశ రాజధాని పరిసర ప్రాంతాల్లోని కుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. రేబిస్ కేసులు, కుక్క కాటుతో మరణాల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో సుప్రీం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ చర్యలకు అడ్డుపడే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఈ ఆదేశాలపై దేశవ్యాప్తంగా అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. జంతుప్రేమికులు ఈ తీర్పును న్యాయపరంగా సవాలు చేశారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9 | హైదరాబాద్ | బుధవారం | 20 । ఆగస్టు । 2025

## గర్భం దాల్చి, పిల్లల్ని కనే రోబోలు రూ. 12 లక్షలకే.. మహిళల అవసరం లేకుండానే..!




న్యూఢిల్లీ-నవభూమి:మాతృత్వం అనేది కేవలం మహిళలకు మాత్రమే తెలుసు. పురుషుడు ఎన్ని చేసినా.. నవమాసాలు మోసి, పురిటి నొప్పులు పడి.. బిడ్డను భూమి మీదికి తీసుకువచ్చేది మాత్రం అమ్మనే. అందుకే అమ్మతనానికి మించింది లేదు అని అంటారు. కానీ ప్రస్తుతం టెక్నాలజీ రోజురోజుకూ ఊహించని రీతిలో డెవలప్ అవుతూనే ఉంది. ఈ క్రమంలోనే మనుషులు చేయలేని పనులను సైతం చేసేలా.. సైంటిస్ట్‌లు రోబోలను రూపొందిస్తున్నారు. అందులో కొన్ని విఫలం అవుతున్నప్పటికీ.. భవిష్యత్ అంతా రోబోటిక్స్ రంగానిదే అని నిపుణులు చెబుతున్నారు. ఇక రోబోలు, వాటి టెక్నాలజీకి సంబంధించి చాలా సినిమాలు వచ్చాయి. తెలుగులో శంకర్ దర్శకత్వంలో రజినీకాంత్ నటించిన రోబో సినిమా ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. అందులో రోబో అయిన రజినీకాంత్.. తాను హీరోయిన్‌తో కలిసి పిల్లలను కనే టెక్నాలజీని కూడా అభివృద్ధి చేయగలనని చెబుతాడు. అయితే తాజాగా ఓ చైనా కంపెనీ మాత్రం.. దాన్ని నిజం చేసి చూపిస్తామంటోంది.చైనాలోని కైవా టెక్నాలజీ సంస్థ.. హ్యూమనాయిడ్ రోబోలకు కృత్రిమ గర్భాన్ని ఏర్పాటు చేసే ప్రాజెక్టును శరవేగంగా చేస్తున్నట్లు ఆ కంపెనీ ఫౌండర్ డాక్టర్ ఝూంగ్ క్విఫెంగ్ చేసిన ప్రకటన ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇటీవల వరల్డ్ రోబో కాన్ఫరెన్స్ 2025 కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఝూంగ్ క్విఫెంగ్.. 2026 నాటికి రోబోలు బిడ్డలకు జన్మనిచ్చే టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువస్తామని సంచలన ప్రకటన చేశారు. ఇది రోబోలకు కృత్రిమ గర్భాన్ని అమర్చి.. గర్భధారణను పూర్తి చేసే ఒక సరికొత్త వ్యవస్థ అని తెలిపారు. మనుషుల గర్భధారణ ప్రక్రియ ఎలా ఉంటుందో అచ్చంగా అలాగే ఈ హ్యూమనాయిడ్ రోబోల ప్రెగ్నెన్సీ ఉంటుందని తెలిపారు. 2026 నాటికి ఈ రోబో ప్రోటోటైప్ సిద్ధం అవుతుందని.. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా సంతానలేమితో బాధపడేవారికి తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయంగా ఉంటుందని వెల్లడించారు.ఇప్పటివరకు సినిమాల్లోనే ఇలాంటివి చూస్తున్నామని.. కానీ ఇక నుంచి రోబోలు కూడా మనుషులకు ప్రాణం పోయగలవు అంటూ డాక్టర్ ఝూంగ్ క్విఫెంగ్.. తన ప్రాజెక్టు గురించి వివరించారు. రోబో శరీరంలోనే కృత్రిమ గర్భాన్ని ఏర్పాటు చేసి.. గర్భధారణ ప్రక్రియను ఈ సరికొత్త టెక్నాలజీ పూర్తి చేస్తుందని వెల్లడించారు. ఇక ఈ కృత్రిమ గర్భం కూడా సాధారణ మహిళ గర్భం దాల్చితే ఎలా ఉంటుందో అలాగే ఉంటుందని తెలిపారు. ఈ గర్భంలో పిండం అభివృద్ధి చెందడానికి అవసరమైన కృత్రిమ అమ్నియోటిక్ ద్రవం, పోషకాలను అందించే వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ పుట్టేవరకు మొత్తం ఇది 10 నెలల ప్రక్రియ అని తెలిపారు.

ఒకవేళ ఈ టెక్నాలజీ సక్సెస్ అయితే.. రోబోటిక్స్ రంగంలోనే కాకుండా, వైద్య రంగంలో ఒక గేమ్ ఛేంజర్‌గా మారనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది ఎదుర్కొంటున్న సంతాన లేమి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గర్భధారణ సమయంలో తలెత్తే సమస్యలు.. పిల్లలకు వచ్చే జన్యుపరమైన లోపాలు, తల్లి-బిడ్డ ఆరోగ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించేందుకు ఇది ఒక అవకాశాన్ని అందిస్తుందని పేర్కొంటున్నారు.ఈ పిల్లలను కనే హ్యూమనాయిడ్ రోబో ప్రోటోటైప్‌ను 2026లో రిలీజ్ చేయనున్నట్లు కైవా టెక్నాలజీ సంస్థ తెలిపింది. దీని ధర కూడా తక్కువగానే ఉంటుందని ప్రకటించింది. ఈ రోబో ప్రోటోటైప్ ధర సుమారు లక్ష యువాన్లు అంటే మన భారత కరెన్సీలో సుమారుగా రూ.12.16 లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సరోగసీ వ్యవస్థలో పిల్లలను కనడంతో పోల్చితే ఇది తక్కువ ధరలో అయిపోతుందని చెబుతున్నారు. సంతానం లేని తల్లిదండ్రులకు ఇది ఒక వరంగా భావిస్తున్నారు. ఇక సరోగసీ వ్యవస్థతో పోలిస్తే.. ఇది మానసికంగా, శారీరకంగా ఒత్తిడిని తగ్గిస్తుందని పేర్కొంటున్నారు.

రోబోలకు కృత్రిమ గర్భం అనేది చాలా ఆసక్తికరంగా, ఆశాజనకంగా అనిపిస్తున్నప్పటికీ.. ఇది నైతికంగా, చట్టపరంగా అనేక అంశాలపై సరికొత్త చర్చకు దారితీస్తోంది. రోబోల ద్వారా పుట్టిన బిడ్డలకు ఉండే హక్కులు, వారి పెంపకం వంటి వాటిపై చైనా ప్రభుత్వం సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతోంది. అయితే ఈ ప్రక్రియను.. మనుషులకు బాధ్యతాయుతంగా ఉపయోగపడేలా స్పష్టమైన చట్టపరమైన మార్గదర్శకాలు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ క్విఫెంగ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..



న్యూఢిల్లీ-నవభూమి: కేంద్ర మంత్రివర్గం మంగళవారం నాడు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాజస్థాన్‌లోని కోటాకు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ మంజూరు చేయడం సహా మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది.కేంద్ర కేబినెట్ నిర్ణయాలు..
రాజస్థాన్‌లోని కోటాకు గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు మంజూరు.రూ.1,507 కోట్లతో కోటాలో కొత్త ఎయిర్‌పోర్టుకు ఆమోదం.కటక్-భువనేశ్వర్ మధ్య 6 లైన్ల రింగ్‌రోడ్డుకు ఆమోదం.రింగ్‌రోడ్డుకు రూ.8,307 కోట్లు మంజూరు చేస్తూ నిర్ణయం.ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాజస్థాన్‌లోని కో టా-బుండి వద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ. 1507.00 కోట్ల అం చనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇచ్చిన ప్రతిపాదనను ఆమోదించింది. చంబల్ నది ఒడ్డున ఉన్న కోట.. రాజస్థాన్ పారిశ్రామిక రాజధానిగా గుర్తింపు పొందింది. అంతేకాకుండా, కోట నేషనల్ ఎడ్యుకేషన్ కోచింగ్ హబ్‌గానూ ప్రసిద్ధి చెందింది.

### జయలలిత నెచ్చెలి శశికళ ఆసక్తికర కామెంట్స్.. .

చెన్నై- నవభూమి: రాష్ట్రాన్ని 30యేళ్లకు పైగా పరిపాలించిన అన్నాడీఎంకే మరింత బలపడడానికి అనుభవం కలిగిన వారి సలహాలను పాటించాలని దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి వీకే శశికళ అభిప్రాయపడ్డారు. స్థానిక పోయెస్ గార్డెన్‌లో ఉన్న నివాసంలో సోమవారం తన 71వ జన్మదినం సందర్భంగా ఆమె తమ మద్దతుదారులతో పేదలకు సంక్షేమ సహాయాలు అందించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ... డీఎంకే ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఒకమాట, అధికారంలోకి వచ్చాక నాటకమాడుతోందన్నారు. 2020లో జీసీసీలో పనిచేసిన తాత్కాలిక పారిశుధ్య కార్మికుల వ్యవహారంలో అప్పటి సీఎం జయలలిత ఆచీ..తూచి.. వ్యవహరిస్తే, ప్రతిపక్షనేతగా ఉన్న స్టాలిన్ వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారన్నారు.

# చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తొలగింపు అంత ఈజీ కాదు.. రాహుల్ గాంధీ వ్యూహం ఏంటి!



న్యూఢిల్లీ-నవభూమి:కాంగ్రెస్ ఎలక్షన్ కమిషన్ వివాదం.. రోజురోజుకు మరింత ముదురుతోంది. తాజాగా ఇది మరో ఎత్తుకు వెళ్లింది. సోమవారం పార్లమెంట్ వద్ద సమావేశమైన ప్రతిపక్ష పార్టీలు.. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టే అంశంపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. అయితే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అభిశంసన ద్వారా సీఈసీని తొలగించలేదు. అందుకే ఈ అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో ఈ పరిస్థితికి దారితీసిన పరిణామాలేంటి? సీఈసీని ఎలా తొలగిస్తారు? సీఈసీపై అభిశంసన ప్రవేశపెట్టడంలో ఉన్న రాజ్యాంగ పరమైన అడ్డంకులు, సవాళ్లు ఏంటో? ఇప్పుడు తెలుసుకుందాం.2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల సంచలన ఆరోపణలు చేశారు. కర్ణాటకలోని మహదేవపుర లోక్‌సభ నియోజకవర్గంలో జరిగిన అవకతవకలను ఉదహరించారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలోని ఎన్నికల సంఘం.. బీజేపీతో కుమ్మక్కై ఓటు దొంగతనానికి (ఓటు చోరీ) పాల్పడుతోందని ఘాటుగా విమర్శించారు. అనంతరం, రాహుల్ ఆరోపణలకు దీటుగా స్పందించిన ఎలక్షన కమిషన్.. ఈ ఆరోపణలను నిజం అని అఫిడవిట్‌పై సంతకం చేసి సమర్పించాలని.. లేదంటే దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది. ఎన్నికల సంఘం కౌంటర్‌తో ఈ వివాదం మరింత ముదిరింది.

మరోవైపు, రాహుల్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు.. ఈసీపై ఓటు చోరీ ఆరోపణలను తీవ్రం చేశారు. ఈ నేపథ్యంలో ప్రెస్‌మీట్ పెట్టిన సీఈసీ జ్ఞానేశ్ కుమార్.. ఆగస్టు 17 (ఆదివారం) తీవ్రంగా స్పందించారు. రాహుల్ ఆరోపణలను ఖండించారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగానికి అవమానకరమని అన్నారు. అంతేకాకుండా, (ఆగస్టు 17 నుంచి) ఏడు రోజుల్లో సంతకం చేసిన అఫిడవిట్ అయినా సమర్పించాలని .. లేదా దేశ ప్రజలకు క్షమాపణ అయినా చెప్పాలని అల్టిమేటం జారీ చేశారు. అలా చేయకుంటే ఆరోపణలను నిరాధారమైనవిగా పరిగణిస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే సీఈసీని తొలగించేందుకు అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టడానికి ప్రతిపక్ష పార్టీలు సన్నాహాలు చేస్తున్నాయి! అవసరం వస్తే, ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడటానికి అభిశంసనతో పాటు ప్రజాస్వామ్యం ద్వారా సంక్రమించిన ఆయుధాలన్నీ ఉపయోగించుకుంటాం.

**సయ్యద్ నజీర్, కాంగ్రెస్ ఎంపీ**

సీఈసీపై అభిశంసన తీర్మానం ఎలా ప్రవేశపెడతారు? చీఫ్ ఎలక్షన్ కమినర్‌పై అభిశంసన ప్రవేశపెట్టడం అంత సులభం అయిన విషయం కాదు. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడటానికి రాజ్యాంగంలో కఠినమైన నిబంధనలు పొందుపర్చారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో పాటు సుప్రీం కోర్టు జడ్జీలను తొలగించడానికి ఏ విధానం పాటిస్తారో.. అలాంటి ప్రాసెస్‌నే ఫాలో అవుతారు. తప్పుడు ప్రవర్తన, అసమర్థత అని తేలితేనే సీఈసీని తొలగిస్తారు. అందులో భాగంగా పార్లమెంట్‌లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఆ తీర్మానం మూడింట రెండొంతుల మెజారిటీతో లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదం పొందాలి. అంతేకాకుండా అభిశంసన తీర్మానం లోక్‌భలో ప్రవేశపెట్టాలంటే కనీసం 100 మంది ఎంపీల మద్దతు ఉండాలి. రాజ్యసభలో అయితే 50 మంది ఎంపీలు మద్దతు ఇవ్వాల్సి ఉంటుంది. పార్లమెంట్ ఉభయ సభలు తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత.. సీఈసీని తొలగించే ఆర్డర్‌పై రాష్ట్రపతి సంతకం చేస్తారు.సీఈసీని తొలగించడంలో రాజ్యాంగ పరమైన అడ్డంకులు, సవాళ్లు ఏంటి?

సీఈసీని తొలగించాలంటే ఆయన దుష్ప్రర్తన, అసమర్థత నిరూపితం కావాలి. ఈ కారణాలపై మాత్రమే ఎన్నికల ప్రధాన అధికారిని తొలగించాల్సి ఉంటుంది. విధానాలపై విభేదాలు ఉన్నా, కేవలం ఆరోపణలు చేసినంత మాత్రాన సీఈసీని తొలగించలేం. నిజ నిర్ధరణ కమిటీ వేసి ఆ ఆరోపణలు నిజమో కాదో తేల్చాల్సి ఉంటుంది. ఇది కూడా సీఈసీని తొలగించే క్రమంలో ప్రతిపక్షాలకు ప్రధాన అడ్డంకిగా మారుతుంది. ఇలాంటి విషయాల్లో అధికార కూటమికి పరిస్థితులు అనుకూలంగా ఉంటాయి.ఎన్నికల్లో ఘోర తప్పిదాలు జరుగుతున్నాయా.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా చర్చ, ఆయన చూపిన ఆధారాలేంటి? పార్లమెంట్‌లో అభిశంసన తీర్మానం ఆమోదం పొందాలంటే.. మూడింట రెండొంతుల మెజారిటీ కావాలి. అంటే లోక్‌సభలో మొత్తం 543 మంది సభ్యులు ఉంటే.. ఈ తీర్మానానికి అనుకూలంగా 364 మంది ఓటు వేయాల్సి ఉంటుంది. రాజ్యసభలో మొత్తం 245 మంది సభ్యుల్లో 160 ఓట్లు కావాలి. కానీ ప్రస్తుతం కాంగ్రెస్‌కు, ఇండియా కూటమికి ఆ మెజారిటీ లేదు. ఇక పార్లమెంట్ ఉభయసభలు ఆమోదించినా.. సీఈసీని తొలగించేందుకు రాష్ట్రపతి ఆమోదం ఉండాలి. అది రాష్ట్రపతి విచక్షణ అధికారంపై ఆధారపడి ఉంటుంది. ఇది కూడా ప్రతిపక్షాలకు ప్రతికూలమైన పరిణామమే.

**నిపుణులు ఏమంటున్నారు?**

ఎన్నికల కమిషన్ స్వయంప్రతిపత్తిని కాపాడటానికి ఆర్టికల్ 324ను రాజ్యాంగ నిర్మాతలు పకడ్బందీకగా రూపొందించారని న్యాయ నిపుణులు చెబుతున్నారు. అందుకే కఠినమైన అభిశంసన ప్రక్రియను ఏర్పాటు చేశారని అంటున్నారు. రాజకీయ ప్రతీకార చర్యల నుంచి ఎన్నికల సంఘాన్ని కాపాడుతుంది ఈ ఆర్టికల్. అందుకే ఇప్పటి వరకు ఏ సీఈసీని ఇలా అభిశంసన ద్వారా తొలగించలేదని ఉదహరిస్తున్నారు. కాగా, ప్రస్తుతం ప్రతిపక్షాలు కేంద్రంపై ఒత్తిడి తేవడానికే ఇలా వ్యవహరిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఎయిర్‌పోర్టుల తరహాలో రైల్వే స్టేషన్లలో లగేజీ తూకం..



న్యూఢిల్లీ-నవభూమి:ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌గా గుర్తింపు పొందిన భారతీయ రైల్వే లు దేశంలో రోజూ లక్షలాది మందిని గమ్యస్థానానికి చేర్చుతున్నాయి. ప్రయాణికుల భద్రత, సౌకర్యాలను మెరుగుపరచడానికి భారతీయ రైల్వే ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఈ క్రమంలో రైల్వే సంచలన నిర్ణయం తీసుకుంది. ఎయిర్‌పోర్టుల్లో మాదిరిగా రైల్వే స్టేషన్లలోనూ ఇకపై లగేజీని తూకం వేయనున్నారు. ప్రయాణికులు తమ పరిమితికి మించి లగేజీ తీసుకెళ్తే విమానాల మాదిరిగానే అదనపు ఛార్జీలను వసూలు చేయనున్నారు. ఈ విధానం నార్త్ సెంట్రల్ రైల్వే జోన్ ప్రయాగ్‌రాజ్ డివిజన్ పరిధిలోని ముఖ్యమైన స్టేషన్లలో ప్రారంభించనున్నారు. ప్రయాగ్ రాజ్ జంక్షన్, ప్రయాగ్‌రాజ్ చెయోకి, సుబేదార్‌గంజ్, కాన్పూర్ సెంట్రల్, మీర్జాపూర్, తుండ్లా, అలీగఢ్ జంక్షన్, గోవింద్‌పురి, ఎటావా స్టేషన్లలో ప్రయాణికుల లగేజీ తూకం విధానం అమల్లోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తర్వలోనే ఎలక్ట్రానిక్ లగేజ్ మెషీన్‌లను ఏర్పాటుచేయనున్నట్టు రైల్వే అధికారులు తెలిపారు. ప్లాట్‌ఫామ్‌పైకి రావడానికి ముందే ప్రయాణికుల బ్యాగుల బరువును తూకం వేసి.. పరిమితికి మించి ఉంటే అదనపు ఛార్జీలు వసూలు చేస్తారు.బరువు మాత్రమే కాకుండా బ్యాగుల పరిమాణాన్ని కూడా తనిఖీ చేస్తామని రైల్వే స్పష్టం చేసింది. బ్యాగు చాలా పెద్దదిగా ఉండి, కోచ్ లోపల అదనపు స్థలాన్ని ఆక్రమించినట్లయితే, ప్రయాణీకుడు జరిమానాను ఎదుర్కోవలసి ఉంటుంది. బరువు పరిమితికి లోబడి ఉన్నప్పటికీ బ్యాగు పరిణామం ఎక్కువ ఉంటే ఇబ్బంది తప్పదు. వాస్తవానికి రైళ్లలో ప్రయాణించే వారికి లగేజీ పరిమితులు ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ పకడ్బంధీగా అమలు చేయడం లేదు.

**లగేజీ పరిమితి**

ఫస్ట్ క్లాస్ ఏసీ: 70 కిలోలు వరకూ (ఒక్కొక్కరికి),
సెకెండ్ ఏసీ: 50 కిలోల వరకూ (ఒక్కొక్కరికి)
థర్డ్ ఏసీ: 40 కిలోల వరకూ (ఒక్కొక్కరికి)
స్లీపర్ క్లాస్: 40 కిలోల వరకూ (ఒక్కొక్కరికి)
జనరల్ లేదా సెకెండర్ సిట్టింగ్: 35 కిలోలు (ఒక్కొక్కరికి)

**లగేజీ బుకింగ్**

అయితే, ప్రయాణీకులు బుకింగ్ లేకుండా 10 కిలోల వరకు తీసుకెళ్లడానికి అనుమతి ఉంది. కానీ అంతకంటే ఎక్కువగా ఉంటే, వారు దానిని స్టేషన్ కౌంటర్‌లో 'లగేజీ'గా బుక్ చేసుకోవాలి. ఒకవేళ ప్రయాణికుడు బుకింగ్ పరిమితి కంటే లగేజీ ఎక్కువ తీసుకున్నట్టు గుర్తిస్తే జరిమానా వసూలు చేస్తారు. ఇది లగేజీ ఛార్జీల కంటే ఒకటిన్నర రెట్లు అధనంగా ఉంటుంది. కాబట్టి బుకింగ్ చేసుకోకుండా పరిమితికి మించి లగేజీ తీసుకెళ్తే జేబుకు చిల్లుపడటం ఖాయం.

**ఈ రూల్స్ ఎందుకు?**

రైల్వే అధికారుల తెలిపిన వివరాల ప్రకారం.. ప్రయాణీకుల భద్రత, సౌకర్యాన్ని నిర్ధారించడానికి ఈ విధానం రూపొందించారు. చాలా మంది అధిక సామాను తీసుకురాడంతో ఇతరులకు అసౌకర్యం కలుగుతుంది. భద్రతకు కూడా ప్రమాదం ఏర్పడుతుంది. రైల్వేలు లగేజీ నియంత్రణను అమలు చేయడం ద్వారా రద్దీని ముఖ్యంగా పండుగలు, వేసవి సెలవుల్లో మెరుగ్గా నిర్వహించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

## అమెరికాలో భారతీయులకు షాక్.. ఒక్క రాత్రిలోనే ఇంత మార్పా?

వాషింగ్టన్-నవభూమి:సాధారణంగా ద్రవ్యోల్బణం వల్ల గానీ, సరఫరా గొలుసులో ఇబ్బందులు తలెత్తినప్పుడు గానీ ధరలు పెరుగుతాయి. కానీ ఇప్పుడు అమెరికాలోని మన ఎన్నారైలకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. అక్కడ కొన్ని ఇండియన్ గ్రోసరీ స్టోర్స్‌లో రాత్రికి రాత్రే ధరలు ఆకాశాన్ని తాకాయి. అదీ కూడా కొత్త టారిఫ్‌లు (సుంకాలు) ఇంకా అమలులోకి రాకముందే ఈ పరిస్థితి వారికి ఎదురయ్యింది. ఇటీవల భారతీయ వస్తువులపై 50 శాతం సుంకాలు విధిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. రష్యా నుంచి చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తుందనే కారణంతో భారత్‌పై సుంకాలు విధించారు.

**పెరుగుదలకు అసలు కారణం**

అమెరికాలోని ఎన్నారైలు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఫ్రోజెన్ పరాఠాలు లాంటి వస్తువుల ధరలు రాత్రికి రాత్రే 11.99 డాలర్ల నుంచి 13.99 డాలర్లకు పెరిగాయట. మామూలుగా ఏదైనా వస్తువు ధర పెరిగితే, రూపాయిలో 10, 20 పైసలు పెరుగుతుంది. మహా అయితే ఒక రూపాయి పెరుగుతుంది. కానీ అమెరికాలో ఇప్పుడు ధరల పెరుగుదల మాత్రం మామూలుగా లేదు 11.99 నుంచి 13.99 అంటే **దాదాపు 2 డాలర్లు పెరిగినట్టే.**

ప్రస్తుతం ఒక అమెరికా డాలర్‌కు రూపాయి మారకపు విలువ దాదాపు రూ.88. ఈ లెక్కన, 11.99 డాలర్లు అంటే సుమారు రూ.1,055 అవుతుంది. ఇప్పుడు పెరిగిన ధర 13.99 డాలర్లు అంటే, అది దాదాపు రూ.1,231 అవుతుంది. అంటే, ఒక్క వస్తువుపై దాదాపు రూ.176 పెరిగింది. ఒకే వస్తువు మీద అంత ధర పెరిగితే, ఇంటికి కావాల్సిన నిత్యావసరాలు, పాలు, కూరగాయలు, మాంసం వంటివన్నీ కొనుగోలు చేయాలంటే ఎంత ఖర్చు అవుతుందో ఆలోచించండి. సాధారణంగానే అమెరికాలో జీవన ప్రమాణ వ్యయం ఎక్కువ. ఇప్పుడు ఈ ధరల పెరుగుదల వల్ల అక్కడ ఉండే భారతీయుల జేబులకు భారీగా చిల్లు పడుతోంది.కానీ, కొత్త టారిఫ్‌లు రాకముందే కొనుగోలు చేసిన పాత స్టాక్‌పై ధరలు పెంచడం చూసి చాలామంది కస్టమర్లు కోపంతో ఊగిపోతున్నారు. దీన్ని చాలామంది దుకాణదారుల ఆశగా, అవకాశవాద ధోరణిగా చూస్తున్నారు.

**ఖర్చులు పెరిగితే ధరలు పెంపు?**

కొందరు దుకాణదారులు మాత్రం తమ చర్యలను సమర్థించుకుంటున్నారు. ఇంధనం, బంగారం లాంటి వాటి ధరలు ఎలాగైతే భవిష్యత్తులో పెరిగే ఖర్చులను దృష్టిలో పెట్టుకొని ముందుగానే పెంచుతారో, తాము కూడా అదే విధంగా చేస్తున్నామని వాదిస్తున్నారు. కొత్తగా స్టాక్ తెచ్చుకోవాలంటే టారిఫ్‌ల వల్ల ఖర్చు పెరుగుతుంది కాబట్టి ముందుగానే ఆ భారాన్ని సర్దుబాటు చేసుకోవాలని చెబుతుండటం గమనార్హం. అంతేకాదు, పాత స్టాక్‌ను తక్కువ ధరలో అమ్మితే మళ్లీ సరుకు తెచ్చుకునేప్పుడు నష్టపోతామని కూడా అంటున్నారు.**కస్టమర్ల ఆలోచన ఏంటి?**

దుకాణదారుల వాదన ఎలా ఉన్నా, కస్టమర్ల మనసులో మాత్రం తమకు అన్యాయం జరిగింది అనే భావన బలంగా ఉంది. ధరలు పెరగడం వారికి పెద్ద సమస్య కాదు, కానీ మార్కెట్ పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకుని, లేనిపోని కారణాలు చెప్పి ధరలు పెంచుతున్నారని వాళ్లు అనుకుంటున్నారు. నిజంగా 'సుంకాలు వచ్చాయా లేదా అనేది కాదు, వారిని మోసం చేస్తున్నారనే భావనే ఎక్కువ బాధ పెడుతోంది.

### విదేశీ విద్యార్థుల నెత్తిన అమెరికా మరో బాంబ్..

# 6 వేల మంది వీసాలు రద్దు




వాషింగ్టన్-నవభూమి: అమెరికా ప్రభుత్వం విదేశీ విద్యార్థులపై కఠినమైన చర్యలను వేగవంతం చేసింది. ఇటీవల కాలంలో ఆ దేశంలో చదువుకుంటున్న విద్యార్థులకు చెందిన 6,000కు పైగా వీసాలను రద్దు చేసినట్లు వెల్లడైంది. ఇందులో సుమారు 4,000 వీసాలు నేర సంబంధిత ఆరోపణల కారణంగా రద్దు అయినట్లు సమాచారం. ఈ పరిణామం విదేశాల నుంచి అమెరికాలో ఉన్నత విద్య కోసం వెళ్లే విద్యార్థులను.. ముఖ్యంగా భారతీయ విద్యార్థులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు వీసా అనేది రాజ్యాంగ హక్కు కాదని.. ఎప్పుడైనా కొత్త సమాచారం వెలుగులోకి వస్తే దాన్ని రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో స్పష్టం చేశారు.ఆగస్టు నెల ప్రారంభంలో ఇచ్చిన ఇంటర్వ్యూలో.. విద్యార్థి వీసాకు రాజ్యాంగబద్ధమైన హక్కు లేదని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో తెలిపారు. విద్యార్థి వీసా అనేది మేము ఇవ్వాలని నిర్ణయించుకున్నది మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజూ ప్రతీ రకమైన వీసాలు తిరస్కరించబడుతున్నాయని గుర్తు చేశారు. ఒక వ్యక్తి ప్రవర్తన గురించి ఏమీ తెలియకుండా వీసా ఇచ్చి.. ఆ తర్వాత అతడి నేర ప్రవృతి గురించి తెలిస్తే మేము వీసా రద్దు చేయకుండా ఎందుకు ఉంటామన్నారు.ఈ ఏడాది కాలంగా చేసిన వీసాల రద్దుకు గల ప్రధాన కారణాల్లో అమెరికన్ చట్టాలను ఉల్లంఘించడం, వీసా కాలం ముగిసిన తర్వాత కూడా దేశంలో నివసించడం వంటివి ఉన్నాయి. రద్దు చేసిన కేసుల్లో ఎక్కువగా దాడి, మద్యం సేవించి వాహనం నడపడం, దొంగతనం వంటి నేరాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే వీటితో పాటు దాదాపు 200 నుంచి 300 వీసాలు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్నారనే ఆరోపణల కారణంగా రద్దు కావడం గమనార్హం. ఈ వీసా రద్దుల వెనుక కేవలం నేరపూరిత కారణాలే కాకుండా అంతర్జాతీయంగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు కూడా ఉన్నాయి.ఇజ్రాయెల్-గాజా యుద్ధానికి వ్యతిరేకంగా అమెరికాలోని యూనివర్సిటీ క్యాంపస్‌లలో జరిగిన నిరసనలలో పాల్గొన్న విద్యార్థులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ నిరసనకారులను యూదు వ్యతిరేకులుగా.. ఉగ్రవాదానికి మద్దతుగా వ్యవహరిస్తున్నారని అధికార వర్గాలు ఆరోపిస్తున్నాయి. దీనిలో భాగంగానే సోషల్ మీడియాలో పోస్టులు, ఇతర కార్యకలాపాలను కూడా నిశితంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. విదేశీ విద్యార్థులు అమెరికాకు వ్యతిరేకంగా 'శత్రు వైఖరి'ని కలిగి ఉన్నారా అనే విషయాన్ని గుర్తించేందుకు రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లకు మరింత కఠినమైన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. దీనిలో భాగంగా వీసా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించడానికి వీలు కల్పించాలని కోరింది.గత ఆర్థిక సంవత్సరంలో అమెరికా సుమారు 4,00,000 ఎఫ్-1 విద్యార్థి వీసాలను జారీ చేసింది. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితులు మాత్రం విదేశీ విద్యార్థులు అమెరికాలో అడుగు పెట్టేందుకు, తమ చదువును కొనసాగించేందుకు తీవ్ర సవాళ్లను విసురుతున్నాయి. ఏదైనా చిన్న తప్పు చేసినా, రాజకీయంగా సున్నితమైన అంశాలలో పాల్గొన్నా, వీసా రద్దు అవుతుందన్న భయం విద్యార్థుల్లో నెలకొంది. ఈ నిబంధనలు విదేశీ విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అమెరికా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అంతేకాకుండా ఈ చర్యలు అమెరికా విద్యా వ్యవస్థకు అంతర్జాతీయ విద్యార్థుల నుంచి వచ్చే ఆదాయంపై కూడా ప్రభావం చూపుతాయని అంచనా వేస్తున్నారు.

# ఎస్సై మరణానికి కారణమైన వీధి కుక్క.. అసలేం జరిగిందంటే..



ఉత్తరప్రదేశ్- నవభూమి: ప్రస్తుతం వీధి కుక్కల గురించి జోరుగా చర్చ జరుగుతోంది. వీధి కుక్కల వలన చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని కొందరు వాదిస్తున్నారు. సుప్రీం కోర్టు కూడా వీధి కుక్కలను ప్రత్యేక షెల్టర్లలోకి తరలించాలని తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై జంతు ప్రేమికులు ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు. ఇదిలా ఉండగా, తాజాగా ఉత్తరప్రదేశ్‌లో ఓ వీధి కుక్క ఓ పోలీస్ అధికారిమరణానికి కారణమైంది.యూపీలోని కవినగర్ పోలీస్ స్టేషన్‌లో డ్యూటీ ముగించుకుని ఇంటికి బైక్ పై బయల్దేరిన సబ్-ఇన్‌స్పెక్టర్ రిచా సచన్ (25) సోమవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ప్రమాదానికి గురయ్యారు. అకస్మాత్తుగా రోడ్డుపైకి దూసుకొచ్చిన ఓ వీధి కుక్కను రిచా బైక్ ఢీకొట్టింది. దీంతో రిచా బ్యాలెన్స్ కోల్పోయి రోడ్డుపై పడిపోయారు. వెనుక వస్తున్న కారు రిచా పైనుంచి దూసుకెళ్లిపోయింది. రిచా హెల్మెట్ ధరించినప్పటికీ తీవ్ర గాయాలు కావడంతో ఆమె చనిపోయింది.

సమాచారం అందుకున్న పోలీసులు రిచాను సర్వోదయ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆమె మరణించిందని వైద్యులు ధ్రువీకరించారు. కాన్పూర్‌కు చెందిన రిచా 2023లో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా నియమితులయ్యారు. ఆమె శాస్త్రి నగర్ అవుట్ పోస్ట్ ఛార్జ్‌ని చూసుకుంటూనే యూపీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు.



# వంటకు ఏ నూనె వాడాలి

మనం ఇంట్లో రకరకాల వేపుళ్లతోపాటు పూరీ, వడ, పకోడీ లాంటి అల్పాహార వంటలు చేస్తూ ఉంటాం. వీటికి ఎక్కువగా నూనెను వినియోగించాల్సి ఉంటుంది. బజార్లో దొరికే నూనెలన్నింటినీ వంటకు ఉపయోగించడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. వంటకు ఏ నూనె ఆరోగ్యకరమో తెలుసుకుందాం...సమోసాలు, బజ్జీలు లాంటి డీప్ ఫ్రై వంటకాలు చేయడానికి పల్లీల నూనెను ఉపయోగించాలి. ఈ నూనెకు అత్యధిక స్మోక్ పాయింట్ ఉంటుంది. అంటే ఎక్కువగా వేడిచేసినప్పటికీ ఈ నూనె త్వరగా విచ్ఛిన్నం కాదు. దానిలోని పోషకాలు నశించవు. అలాగే హానికారక పదార్థాలు ఉత్పత్తి కావు. రైస్ బ్రాన్ ఆయిల్, అవకాడో ఆయిల్ కూడా ఈ కోవలోకే వస్తాయి.రోజువారీ చేసే కూరలు, పచ్చళ్ల కోసం ఆవ నూనెను వాడడం మంచిది. ఇది పసుపు, నలుపు రంగుల్లో లభిస్తుంది. రెండూ ఆరోగ్యానికి మంచివే. ఈ నూనెలో ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలు, న్యూట్రియెంట్స్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి. దీన్ని వాడడం వల్ల వంటకాలకు మంచి రుచి, సువాసన చేకూరుతాయి.బజార్లో దొరికే రకరకాల రిఫైన్డ్ నూనెలు, పామాయిల్ లాంటి వాటిని వంటకు ఉపయోగించకూడదు. వీటిని ఎక్కువగా ప్రాసెస్ చేస్తూ ఉంటారు. కాబట్టి వీటివల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. గుండె జబ్బులు, జీర్ణ సంబంధిత వ్యాధులు, పలు అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది.



# రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి మెంతి నీటిని ఎలా ఉపయోగించాలి..!



మధుమేహం అనేది రక్తంలో చక్కెర స్థాయిలలో హెచ్చుతగ్గులతో గుర్తించే ఆరోగ్య పరిస్థితి. డయాబెటిస్‌లో అనేక రకాలు ఉన్నాయి: టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్, గర్భధారణ మధుమేహం, ప్రీడయాబెటిస్. వారిలో రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఎక్కువగా ఉంటే, చక్కెర పదార్థాలు, అధిక కార్బ్ ఆహారాలు డయాబెటిస్ డైట్ ప్లాన్‌లో తీసుకోవడం మంచిది కాదు. ఆహారంలో ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేయడానికి సహాయపడే అనేక సహజ పద్ధతుల్లో మెంతి నీరు ఒకటి. మెంతి నీటిని రోజూ తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటంటే..

**మెంతి నీరు ఎందుకు సహాయపడుతుంది?**

ఇంటర్నేషనల్ జర్నల్ ఫర్ విటమిన్ అండ్ న్యూట్రిషన్ రీసెర్చ్ ఒక అధ్యయనం, వేడి నీటిలో నానబెట్టిన 10 గ్రాముల మెంతులు రోజువారీ మోతాదులో టైప్-2 డయాబెటిస్‌ను నియంత్రించడంలో సహాయపడుతుందని కనుగొంది. మధుమేహం ఉన్నవారిలో బ్లడ్ షుగర్‌ని తగ్గించే సామర్థ్యం మెంతుల నీటికి ఉంది. ఇది ఫైబర్ కలిగి ఉంటుంది. జీర్ణక్రియ ప్రక్రియను మందగించడంలో సహాయపడుతుంది, కార్బోహైడ్రేట్లు, చక్కెరలను నియంత్రిస్తుంది.

1. మధుమేహ వ్యాధిగ్రస్తులకు మెంతి గింజలు ఉపయోగపడతాయి.ఈ విత్తనాల్లో ఫైబర్, ఇతర రసాయనాలు ఉన్నాయి, ఇవి జీర్ణక్రియను నెమ్మదిస్తాయి. కార్బోహైడ్రేట్లు, చక్కెరను శరీరం శోషణం చేస్తాయి.
2. శరీరం చక్కెరను ఎలా ఉపయోగిస్తుందో, విడుదలయ్యే ఇన్సులిన్ మొత్తాన్ని పెంచడంలో కూడా విత్తనాలు సహాయపడతాయి.
3. కొన్ని అధ్యయనాలు మెంతులు కొన్ని పరిస్థితులకు సమర్థవంతమైన చికిత్సగా చెప్పబడ్డాయి.
4. ఒక చిన్న 2009 అధ్యయనంలో వేడి నీటిలో నానబెట్టిన 10 గ్రాముల మెంతి గింజల రోజువారీ మోతాదు టైప్ 2 డయాబెటిస్‌ను నియంత్రించడంలో సహాయపడుతుందని కనుగొంది.
5. ఇతర అధ్యయనాలు మెంతికూరను సప్లిమెంట్‌గా తీసుకున్నప్పుడు గ్లూకోజ్‌లో హెచ్చుతగ్గులు కనుగొంది.

# నాట్యం... 170 గంటల ప్రదర్శన..!





**మాటల్లో చెప్పలేని భావాలను నాట్యంతో వ్యక్తీకరించవచ్చు. సంప్రదాయ నృత్యంలోని గొప్పదనం అదే. కాళ్లకు గజ్జె కట్టి, శరీరం లయబద్ధంగా కదులుతున్నప్పుడు నన్ను నేను మరిచిపోతాను. ...**

మూడు గంటలు భరతనాట్యం... మధ్యలో పావుగంట విరామం... అలా ఏకధాటిగా 170 గంటల ప్రదర్శన..! సాధ్యమేనా..? అందరిదీ ఇదే సందేహం. కానీ... అసాధ్యమనుకున్నది సుసాధ్యం చేసి చూపించింది ఇరవయ్యేళ్ల రెమోనా ఎవెట్టే పెరీరా. అమ్మ అండతో... స్నేహితులు, సన్నిహితుల ప్రోత్సాహంతో... ఈ మెగా ఫీట్‌ను దిగ్విజయంగా ముగించి... 'గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించిన రెమోనా కథ ఇది.

"మాటల్లో చెప్పలేని భావాలను నాట్యంతో వ్యక్తీకరించవచ్చు. సంప్రదాయ నృత్యంలోని గొప్పదనం అదే. కాళ్లకు గజ్జె కట్టి, శరీరం లయబద్ధంగా కదులుతున్నప్పుడు నన్ను నేను మరిచిపోతాను. నర్తిస్తున్నంతసేపూ ఏదో తెలియని పరవశానికి లోనవుతాను. నేను అమితంగా ఇష్టపడింది, తొలిసారి ప్రేమలో పడింది భరతనాట్యంతోనే. కర్ణాటక రాష్ట్రం మంగళూరు నగరం మాది. ఊహ తెలియనప్పుడే మా అమ్మ నన్ను తీసుకువెళ్లి భరతనాట్యం గురువుకు అప్పగించింది. ఇక అప్పటి నుంచీ నాకు అదే లోకం అయిపోయింది. దీని వెనుక ఒక చిన్న కథ ఉంది. సంప్రదాయ నృత్యం అభ్యసించాలని మా అమ్మ ఎన్నో కలలు కన్నది. కానీ సామాజిక కట్టుబాట్ల పేరుతో ఇంట్లోవాళ్లు అనుమతించలేదుట. అందుకే నాకు కళలు నేర్పించాలని నిర్ణయించుకుంది. కానీ భరతనాట్యం వైపు వెళ్లమని తను నన్ను బలవంతం పెట్టలేదు. దీంతోపాటు పెయింటింగ్, ఇతర నాట్య రీతులు కూడా ఆరంభంలో సాధన చేశాను. అయితే ఎందుకో తెలియదు... అన్నిటికంటే నన్ను భరతనాట్యమే అమితంగా ఆకర్షించింది.

**ఆలోచన అలా వచ్చింది...**

ఆరంభం నుంచీ మా గురువు శ్రీవిద్య మురళీధర్ గారి దగ్గరే నాట్యం అభ్యసిస్తున్నాను. భరతనాట్యం నాకు ఒక సంప్రదాయ నృత్య సాధన మాత్రమే కాదు... భావోద్వేగాల బంధం. ఆధ్యాత్మిక అనుబంధం. నేను వేరు, నాట్యం వేరు కాదు. ప్రస్తుతం నేను బీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నా. విద్య ఎంత ముఖ్యమో కళ కూడా అంతే ముఖ్యం. అందులో ఎప్పుడూ ఏదో కొత్తగా చేయాలని తపిస్తుంటాను. అలా ఒక రోజు ఇన్‌స్టాగ్రామ్ చూస్తుంటే... 'డ్యాన్స్ మారథాన్' అని కనిపించింది. అలాంటిది ఒకటి ఉంటుందని కూడా అప్పటివరకు నాకు తెలియదు. ఆశ్చర్యం కలిగింది. నన్ను బాగా ఆకర్షించింది. 'నేను ఎందుకు ప్రయత్నించకూడదు' అనిపించింది.

**అనుకున్నది 24 గంటలే... కానీ...**

ఎప్పుడైతే ఆలోచన వచ్చిందో వెంటనే కార్యరంగంలోకి దిగాను. డ్యాన్స్ మారథాన్‌కు సంబంధించిన అప్లికేషన్ మా కాలేజీవాళ్లు తెప్పించారు. ముందుగా అనుకున్నది 24 గంటల మారథాన్. కానీ అప్లికేషన్ నింపుతుంటే... 170 గంటలు చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. ఆ సంఖ్య నా మదికి ఎలా తట్టిందో తెలియదు. దరఖాస్తులో రాసే ముందు అమ్మకు చెప్పాను. తను అవాక్కయింది. కాసేపటికి తేరుకొని... 'అంటే ఎన్ని రోజులు' అని అడిగింది. 'సుమారుగా ఏడు రోజుల రెండు గంటలు' అన్నాను. ఆశ్చర్యంగా నా వైపు చూస్తూ... 'నిజంగానే చేద్దామనుకొంటున్నావా' అంటే... 'అవును' అని బదులిచ్చాను. మరో ఆలోచన లేకుండా... 'అయితే నా మద్దతు నీకు ఉంటుంది' అంది అమ్మ.

**ప్రత్యేక సన్నాహకాలు లేకుండానే...**

ఈవెంట్‌కు కొన్ని వారాల ముందే 170 గంటలు నాన్‌స్టాపగా భరతనాట్య ప్రదర్శన ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. దాంతో సన్నాహకాలకు ఎక్కువ సమయం లేకుండా పోయింది. అయితే నా మనసులో ఒకటే అనుకున్నా... 'వారం రోజుల పాటు నిద్ర ఉండదు. కనుక దానికి ముందు బాగా నిద్ర పోవాలి' అని. ఈ మారథాన్ కోసం నేను సన్నద్ధమైంది ఏదైనా ఉందంటే... అది కంటి నిండా కునుకు తీయడమే. చివరకు ఈవెంట్ రోజు, అంటే జూలై 21 వచ్చేసింది. ప్రదర్శన మొదలుపెట్టాను. మా కాలేజీ ఆడిటోరియంలోనే. నాకు తెలుసు... మొదటిరోజు హాయిగానే సాగిపోతుందని. మూడో రోజు నుంచి కష్టపడాల్సి వస్తుందని అనుకున్నా. కానీ నా అంచనాలు తలకిందులు అయ్యాయి. తొలి రోజే ఆపేద్దామనుకున్నా. అమ్మ 'నువ్వు చేయగలవు' అని ఆత్మవిశ్వాసం నింపింది. ఆడిటోరియంలో నా స్నేహితులు, స్థానికులు, అధ్యాపకులు... అందరూ నాకు అండగా నిలిచారు. నాకు నిద్ర వచ్చినప్పుడల్లా... చప్పట్లు కొడుతూ, ఈలలు వేస్తూ ఉత్సాహపరిచారు. మూడు గంటల నాట్యం... మధ్యలో పావుగంట విరామం. ఎక్కువగా అరటి, ఆపిల్, జామపండ్లు, కొబ్బరి నీళ్లతోనే సరిపెట్టుకున్నా. నిద్ర మరీ ముంచుకొస్తే ఒకటి రెండు సిప్‌లు కాఫీ. రాత్రి అయ్యేసరికి విపరీతమైన వెన్ను, కాళ్ల నొప్పులు. తట్టుకోలేక కళ్లల్లో నీళ్లు తిరిగేవి. అన్నిటికంటే పెద్ద సవాలు... నిద్ర ఆపుకోవడం. అన్నిటినీ భరించాను. అందరి సహకారంతో జూలై 28న విజయవంతంగా మారథాన్ ముగించాను.

**సరికొత్త రికార్డు...**

నా ప్రదర్శన 'గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో నమోదైంది. ఇది నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. రికార్డు నెలకొల్పాననే ఆనందం కన్నా... అంత పెద్ద లక్ష్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేయగలిగాననేదే నాకు ఎక్కువ సంతృప్తిని ఇస్తోంది. జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం నాకు ఇదే మొదటిసారి కాదు. గతంలో పిల్లలకు ఇచ్చే అత్యున్నత అవార్డు... 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్'ను నరేంద్ర మోదీ చేతుల మీదుగా అందుకున్నాను. నేను ఎక్కడ ఉంటే అక్కడ భరతనాట్యం ఉండేలా కృషి చేస్తాను. ప్రస్తుతం ట్రాన్స్‌జెండర్స్, పిల్లలకు నృత్యం నేర్పిస్తున్నాను. భరతనాట్యంలో పీహెచ్‌డీ చేయాలనేది నా కల. తద్వారా ఈ కళారూపాన్ని మరింత లోతుగా అర్థంచేసుకొనే అకాశం లభిస్తుంది కదా."

**అమ్మ లేకపోతే నేను లేను...**

నా జీవితంలోనే కాదు... నా ఈ నాట్య ప్రయాణంలోనూ మా అమ్మ పాత్ర ప్రముఖమైనది. వెల కట్టలేనిది. నా ప్రతి దశలో తోడై, అడుగడుగునా ప్రోత్సహిస్తూ వస్తోంది. అంతేకాదు... నాట్య ప్రదర్శనకు అవసరమైన దుస్తులు తనే డిజైన్ చేసి, కుడుతుంది. అమ్మ నా నిశ్శబ్ద భాగస్వామి. నన్ను నలుగురిలో గొప్పగా నిలబెట్టడానికి అహర్నిశలూ కష్టపడుతుంది. తను లేకపోతే నేను లేను. నా మారథాన్ సమయంలో అమ్మ కూడా నిద్ర పోలేదు.

# నిద్ర లేవగానే ఇలా...



రోజంతా ఉత్సాహంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం. దీనిని అలవరచుకోవడానికి ఉదయం వేళలు అనుకూలంగా ఉంటాయి. నిద్రలేవగానే ఏ అలవాట్లు పాటించాలో తెలుసుకుందాం!

**వేడి నీళ్లు తాగాలి:**

ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లు తాగడం మంచిది. ఇందులో రెండు చెంచాల నిమ్మరసం, ఒక చెంచా తేనె కూడా కలుపుకోవచ్చు. దీనివల్ల శరీరంలో నీటి శాతం తగ్గకుండా సమతౌల్యంలో ఉంటుంది. జీవక్రియలు సక్రమంగా జరుగుతాయి. జీర్ణ వ్యవస్థ మెరుగై శరీరమంతా పరిశుభ్రమవుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

**యోగా చేయాలి:**

పొద్దున్నే కనీసం ఇరవై నిమిషాలు యోగా చేయడం వల్ల రోజంతా ఉల్లాసంగా ఉంటుంది. సూర్య నమస్కారాలు చేసినా భుజంగాసనాలు వేసినా శరీరంలోని కండరాలు చురుకుగా మారతాయి. శరీరాన్ని సాగదీసే ఆసనాలు వేస్తే రక్తప్రసరణ వ్యవస్థ మెరుగై అవయవాలన్నీ ఆరోగ్యంగా ఉంటాయి. సులభమైన యోగాసనాలు రోజూ వేస్తూ ఉంటే శరీర బరువు నియంత్రణలో ఉంటుంది.

**నడవాలి:**

పొద్దున్నే పచ్చని చెట్ల మధ్య లేదంటే ఏదైనా పార్కులో కనీసం అరగంట నడవడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చు. రెట్టింపు శక్తితో పనులు చేసుకోవచ్చు. కోపం, ఒత్తిడి, ఆందోళన, గుండె జబ్బులు, మధుమేహం దరిచేరవు. శరీరానికి అవసరమైన ఆక్సిజన్ అంది మెదడు చురుకుగా పనిచేస్తుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. క్రమం తప్పకుండా నడక అలవాటు చేసుకుంటే జీవక్రియలు సమన్వయంగా పనిచేసి ఊబకాయం రాకుండా చేస్తాయి.

**అల్పాహారం తినాలి:**

ఉదయం పూట ప్రోటీన్లతో కూడిన అల్పాహారం తీసుకోవడం మంచిది. ప్రోటీన్లు ఆకలిని నియంత్రించడమే కాకుండా శక్తిని అందిస్తాయి. గ్రీన్ టీ, గుడ్లు, ఓట్స్, పండ్లు, గింజలు, మొలకలు, సలాడ్స్, పన్నీరు, బఠానీలు, ఆవిరిమీద ఉడికించినవాటిని అల్పాహారంలో చేర్చుకోవడం వల్ల శరీరం చురుకుగా ఉంటుంది.

# రోజుకొక నిమ్మపండు



రోజుకొక యాపిల్ తినడం ఆరోగ్యకరం అని అనుకుంటూ ఉంటాం. అలాగే పలు పోషకాలతో కూడిన అరటి పండు కూడా బలవర్ధకమే, కాబట్టి రోజుకొక అరటి పండు తినడం మంచిదని కూడా నమ్ముతూ ఉంటాం. కానీ ఈ రెండింటి కంటే నిమ్మ పండు అన్ని విధాలా శ్రేయస్కరమని వైద్యులంటున్నారు. ఇలా ఎందుకంటున్నారో తెలుసుకుందాం! న్యూజెర్సీకి చెందిన విలియం ప్యాటర్సన్ యూనివర్శిటీ, ప్రతి ఏటా పోషక విలువల ఆధారంగా పండ్లకు ర్యాంకులను కేటాయిస్తూ ఉంటుంది. అలా ఈ ఏడాది పోషక సాంద్రత, యాంటీఆక్సిడెంట్ల పరిమాణం, ఆరోగ్య ప్రయోజనాల ఆధారంగా, 41 రకాల పండ్లను విశ్లేషించి అన్నిటికంటే నిమ్మపండు ఆరోగ్యకరమని తేల్చింది. ఈ పండులో విటమిన్ సితో పాటు, పీచు, యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు పుష్కలంగా ఉంటాయనీ, జేబులో ఇమిడిపోయే వీలున్న నిమ్మపండు జీర్ణశక్తినీ, రోగనిరోధకశక్తినీ పెంచుతుందనీ, గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుందనీ పరిశోధకులు పేర్కొంటున్నారు. నిమ్మపండ్లు పుల్లగా ఉంటాయనే విషయం మనందరికీ తెలుసు. ఇవి ఆమ్ల గుణాన్ని కూడా కలిగి ఉంటాయి కాబట్టి నిమ్మరసాన్ని శరీరం శోషించుకున్నప్పుడు శరీరం మీద క్షార ప్రభావం పడుతుంది. ఫలితంగా శరీరంలోని పిహెచ్ సమతుల్యమై, పేగుల ఆరోగ్యం మెరుగవుతుంది. నిజానికి నిమ్మపండు కలిగి ఉండే ఆమ్లత్వం కూడా మేలు చేస్తుందనీ, వీటి పుల్లదనం వల్ల రోగనిరోధకశక్తి కుదుపుకు గురై అప్రమత్తమవతు ఉందని కూడా పరిశోధకులు అంటున్నారు. నిమ్మపండుతో పాటు నిమ్మతొక్కలు కూడా ప్రత్యేకతలు కలిగి ఉంటాయి.

వీటిలోని లైమోనిన్ నూనెలు యాంటీ మైక్రోబియల్, యాంటీ క్యాన్సర్ గుణాలను కలిగి ఉంటాయి. కాబట్టి నిమ్మతోలును తురిమి వంటల్లో వాడుకుంటూ ఉండాలి.


# కొత్త రక్తం క్రిబ్

**ఇటీవల కర్నాటకలో ఒక మహిళకు సర్జరీ చేస్తున్న క్రమంలో 'క్రిబ్' అనే ఒక కొత్త రక్త గ్రూపు వెలుగులోకొచ్చింది. ఇలాంటి కొత్త రక్త గ్రూపులు, వాటి పూర్వాపరాల గురించి వైద్యులేమంటున్నారో తెలుసుకుందాం!**

సాదారణంగా ఎవరికైనా ప్రధానంగా ఎ, బి, ఎబి, ఒ (పాజిటివ్ లేదా నెగటివ్) రక్త గ్రూపులుంటాయనే మనందరం అనుకుంటూ ఉంటాం. కానీ రక్త గ్రూపుల్లో 25 భిన్నమైన మైనర్ రకాలు కూడా ఉంటాయి. ప్రధాన గ్రూపు 'ఎ', 'బి', 'ఎబి', 'ఒ'లే అయినా, వాటిలోని యాంటీజెన్లను బట్టి వాటిని భిన్నమైన రక్త గ్రూపులుగా పరిగణిస్తారు. 'ఎ' బ్లడ్ గ్రూపు రక్తకణాలకు 'ఎ' అనే యాంటీజెన్ ఉంటుంది. 'బి' బ్లడ్ గ్రూపు రక్తకణాలకు 'బి' యాంటిజెన్ ఉంటుంది. కాబట్టి ఆయా రక్తగ్రూపులను ఆయా యాంటీజెన్ల పేర్లతో పిలుస్తారు. 'ఒ' బ్లడ్ గ్రూపుకు 'ఎ', 'బి' యాంటిజెన్లు రెండూ ఉండవు. అలాంటి భిన్నమైన మరొక రక్తగ్రూపు బోంబే బ్లడ్ గ్రూపు. దీన్ని ముంబైలో 1950ల్లోనే గుర్తించారు. ఇది చూడడానికి 'ఒ' బ్లడ్ గ్రూపులాగే కనిపించినా, అదే బ్లడ్ గ్రూపుతో సరిపోలదు. బాంబే బ్లడ్ గ్రూపుకు 'ఎ', 'బి'లతో పాటు 'హెచ్' యాంటిజెన్ కూడా ఉండదు. దాంతో ఇది 'ఒ' రక్తగ్రూపును అనుకరిస్తుంది. అలాగని అదే గ్రూపు రక్తంతో సరిపోలదు. కాబట్టి ఈ కోవకు చెందిన వారికి అదే తరహా రక్తం మినహా మరే రక్తమూ మ్యాచ్ కాదు.

**అరుదైన రక్త గ్రూపులున్నాయి**

సాధారణంగా రక్త మార్పిడి సమయంలో ఒకే గ్రూపుకు చెందిన రక్తాలు మ్యాచ్ కాని సందర్భాల్లో వైద్యులు లోతైన పరీక్షలు చేపడుతూ ఉంటారు. అలాంటి సందర్భాల్లో కొత్త





రక్త గ్రూపులు బయల్పడుతూ ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా లక్ష మందిలో ఒకరికి, ప్రతి పది వేల భారతీయుల్లో ఒకరికి బాంబే బ్లడ్ గ్రూపు ఉంటుంది. మెడికల్ టూరిజం ద్వారా ఆఫ్రికా, ఇరాక్.. ఇలా మధ్య ప్రాచ్య దేశాల నుంచి ఎంతో మంది మన దేశానికి వస్తూ ఉంటారు. వీరిలో కొందరు ఆఫ్రికన్లకు ఇతరత్రా జన్యుపరమైన రక్తగ్రూపులున్నాయి కాబట్టి ప్రధాన రక్తగ్రూపు సరిపోలినా, మైనర్ రక్తగ్రూపు సరిపోలదు. మనకు లేని యాంటీజెన్లు వాళ్లకు ఉంటాయి. కాబట్టి ఆ జాతీయుల నుంచే రక్తాన్ని సేకరించి, మ్యాచ్ చేయవలసి వస్తూ ఉంటుంది. కొన్ని సందర్భాల్లో అరుదైన రక్త గ్రూపులు కలిగి ఉన్న వారికి అత్యవసర సమయాల్లో రక్తం దొరక్కపోవచ్చు. భవిష్యత్తులో అలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఉండడం కోసం, సదరు వ్యక్తుల నుంచి ముందుగానే రక్తాన్ని సేకరించి, నిల్వ చేసుకునే విధానాన్ని కూడా వైద్యులు అనుసరిస్తూ ఉంటారు. అందుకోసం ఈ కోవకు చెందిన వారికి ఇంజెక్షన్లతో ఎముక మజ్జను ప్రేరేపించి ఎక్కువ రక్తాన్ని వృద్ధి చేయడం ద్వారా అదనపు రక్తాన్ని సేకరిస్తారు.

**కారణాలున్నాయి**

తాజాగా బయల్పడిన 'క్రిబ్' రక్త గ్రూపు పూర్తిగా కొత్తది. దీనికి క్రోమర్ ఇండియా బెంగళూరు అని పేరు పెట్టారు. ఇలా కొత్త రక్త గ్రూపులు పుట్టుకురావడానికి కారణాలు లేకపోలేదు. బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్లు, జన్యుపరమైన వ్యత్యాసాల వల్ల కొత్త రక్త గ్రూపులు పుట్టుకురావచ్చు. ఇలా కొత్త రక్త గ్రూపులు బయల్పడడం వల్ల కొన్ని ప్రయోజనాలుంటాయి. వీటిని శాస్త్రీయ సాహిత్యంలో చేర్చడం ద్వారా ఎంత మందికి ఈ రక్త గ్రూపు ఉందనే విషయం వెల్లడవుతుంది. అలాగే అత్యవసర పరిస్థితుల్లో రక్త మార్పిడికి వీలుగా ముందస్తుగా రక్తాన్ని సేకరించి నిల్వ చేసుకునే వెసులుబాటు చిక్కుతుంది.

**బ్లడ్ జాండిస్**

రక్తానికి సంబంధించి ఎంతో మందికి తెలియని అత్యంత ముఖ్యమైన విషయం.. బ్లడ్ జాండిస్. కామెర్ల వ్యాధి కాలేయానికే పరిమితం కాదు. కామెర్లకు రక్తంతో కూడా సంబంధం ఉంటుంది. ఎర్రరక్త కణాలు విచ్ఛిన్నమవుతున్నా కామెర్లు సోకుతాయి. కాలేయం దెబ్బతినే పరిస్థితి, కాంజుగేటెడ్ జాండిస్ అయితే, రక్తకణాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితి... అన్‌కాంజుగేటెడ్ జాండిస్. రక్తపు జాండిసలో కూడా, కాలేయ జాండిస్ లక్షణాలే కనిపిస్తాయి. అదనంగా నీరసం ఆవరించినా, అదంతా పత్యం వల్లే అనుకుంటారు. కానీ అది రక్తపు జాండిస్ కాదని నిర్ధారించుకోవడం కోసం 'డైరెక్ట్ కూంబ్స్ టెస్ట్' అనే పరీక్ష చేయించుకోవాలి. ఫలితంలో రక్తపు జాండిస్ ఉందని తేలితే సత్వర చికిత్స మొదలుపెట్టాలి. ఇలాంటి రక్త కామెర్లు సోకిన వాళ్లకు ఎర్ర రక్త కణాల మీద పైపొర ఏర్పడుతుంది. దాంతో రక్తకణాలు పగిలిపోతూ ఉంటాయి. కాబట్టి వైద్యులు స్టిరాయిడ్స్ ఇచ్చి, ఆ పరిస్థితిని సరిదిద్దుతారు.




# రెండో రోజూ లాభాలే.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..




**ముంబై-నవభూమి:**గత వారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు ఈ వారంలో మాత్రం లాభాల జోష్‌లో సాగుతున్నాయి. జీఎస్టీలో సంస్కరణలు, భారత్‌పై ఆంక్షల విషయంలో డొనాల్డ్ ట్రంప్ కాస్తా నెమ్మదించడం, ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపు విషయంలో గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తుండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. అంతర్జాతీయంగా సానుకూలాంశాలు కూడా కలిసి రావడంతో సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా రెండో లాభాలను ఆర్జించాయి

సోమవారం ముగింపు (81, 273)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో దాదాపు 500 పాయింట్లు లాభపడి 81,755 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 370 పాయింట్ల లాభంతో 81, 644 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 103 పాయింట్ల లాభంతో 24, 980 వద్ద స్థిరపడింది.

# ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఇప్పుడిదే బెస్ట్ ఆప్షన్.. 7.95 శాతం వడ్డీ




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుతం ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎస్‌బీఐ వంటి పెద్ద పెద్ద బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి. దీంతో అధిక వడ్డీ ఇచ్చే బ్యాంకుల కోసం డిపాజిటర్లు చూస్తున్నారు. వారందరికీ సూపర్ న్యూస్. ప్రైవేట్ రంగంలోని ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన డీసీబీ బ్యాంక్ రూ.3 కోట్ల లోపు ఉండే రిటైల్ టర్మ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించినట్లు ప్రకటించింది. జనరల్ కస్టమర్లతో పాటు సీనియర్ సిటిజన్లకు సైతం కొత్త వడ్డీ రేట్లు వర్తిస్తాయని తెలిపింది. సవరించిన కొత్త వడ్డీ రేట్లను ఆగస్టు 15, 2025 నుంచే అమలులోకి తెచ్చినట్లు తెలిపింది. ఈ సవరణ తర్వాత ప్రస్తుతం జనరల్ కస్టమర్లకు 3.75 శాతం నుంచి 7.20 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. అలాగే 60 ఏళ్ల నుంచి 70 ఏళ్లలోపు సీనియర్ సిటిజన్లకు 4 శాతం నుంచి 7.70 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇక 70 సంవత్సరాల పైన వయసు ఉన్న సూపర్ సీనియర్ సిటిజన్లకు 7.95 శాతం మేర వడ్డీ ఇస్తున్నట్లు తెలిపింది. ఆగస్టు 15వ తేదీ తర్వాత చేసే టర్మ్ డిపాజిట్లకు ఈ కొత్త రేట్లు వర్తించనున్నాయి.

**వీళ్లు చేయాల్సిందల్లా..**

**డీసీబీ బ్యాంక్ లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు**

7 రోజుల నుంచి 45 రోజుల డిపాజిట్లపై జనరల్ కస్టమర్లకు 3.75 శాతం వడ్డీ ఇస్తుంటే సూపర్ సీనియర్లకు 4 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

46 రోజుల నుంచి 90 రోజుల డిపాజిట్లపై సాధారణ కస్టమర్లకు 4.50 శాతం, 70 ఏళ్లు దాటిన వారికి 4.75 శాతం వడ్డీ ఇస్తోంది.

91 రోజుల నుంచి ఆరు నెలలలోపు టెన్యూర్ డిపాజిట్లకు 70 ఏళ్లు దాటిన వారికి 5 శాతం వడ్డీ ఇస్తోంది.

6 నెలల నుంచి 10 నెలలలోపు అయితే 6.25 శాతం, 10 నెలల నుంచి 12 నెలల వరకు 6.75 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

12 నెలల నుంచి 15 నెలల వరకు 7.15 శాతం, 15 నెలల నుంచి 16 నెలల వరకు 7.75 శాతం, 16 నెలల నుంచి 27 నెలలలోపు వరకు 7.15 శాతం వడ్డీ ఇస్తోంది.

27 నెలల నుంచి 28 నెలల వరకు 7.95 శాతం వడ్డీ ఇస్తోంది. (ఇదే అత్యధికం) జనరల్ కస్టమర్ల కు 7.20 శాతం, 60 ఏళ్లు పైబడిన వారికి 7.70 శాతం వడ్డీ ఇస్తోంది.

28 నెలల నుంచి 60 నెలల వరకు 7.25 శాతం, 60 నుంచి 61 నెలల మధ్య ఉంటే 7.70 శాతం వడ్డీ ఇస్తోంది.

61 నెలల నుంచి 120 నెలల వరకు 7.25 శాతం వడ్డీ ఇస్తోంది. జనరల్ కస్టమర్లు అయితే 7 శాతం వడ్డీ లభిస్తోంది.

## వారి మాటలు నమ్మి మోసపోవద్దు.. ఈపీఎఫ్ఓ చందాదారులకు అలర్ట్..



**న్యూఢిల్లీ-నవభూమి:**ఇటీవల కాలంలో మనీ మోసాలు ఎక్కువయ్యాయి. ఈ క్రమంలో పలువురు దుండగులు పీఎఫ్ సభ్యులను కూడా వదలడం లేదు. మీ మనీ విత్ డ్రా చేయిస్తామని చెప్పి చీట్ చేస్తున్నారు. దీంతోపాటు పలు కన్సల్టెంట్లు కూడా తప్పుడు సమాచారం ఇచ్చి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. వీటి గురించి తెలిసిన పీఎఫ్ సభ్యులకు కీలక సూచనలు జారీ చేసింది. అలాంటి వాళ్ల మాటలు నమ్మి మీ కష్టార్జితాన్ని కోల్పోవద్దని సూచించింది. ఈ క్రమంలో కన్సల్టెంట్ల మాటలు నమ్మొద్దని %జూఖీ% స్పష్టం చేసింది. కొందరు మీ %ూఖీ% ఖాతా నుంచి డబ్బు తీసుకోవడానికి సహాయం చేస్తామని, త్వరగా డబ్బు వస్తుందని హామీ ఇస్తారు. కానీ, అలాంటి మాటల వెనుక మోసం ఉంటుందని ప్రస్తావించారు. మీరు నమ్మితే, మీ డబ్బు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అందుకే, %జూఖీ% అధికారిక వెబ్‌సైట్ లేదా ఆఫీస్ ద్వారా మాత్రమే సేవలు పొందాలని తెలిపింది.

చందాదారుల క్లెయిమ్ ప్రక్రియ ఇప్పుడు చాలా సులభతరం అయింది. గతంలో అడ్వాన్స్ క్లెయిమ్‌ల కోసం రూ. 1 లక్ష వరకు మాత్రమే ఆటో-సెటిల్‌మెంట్ సౌకర్యం ఉండేది. కానీ ఇప్పుడు ఈ పరిమితిని రూ. 5 లక్షలకు పెంచారు. అంటే, మీకు అత్యవసరంగా డబ్బు అవసరమైతే, ఎక్కువ మొత్తం కూడా పొందవచ్చు. ఆటో-సెటిల్‌మెంట్ సౌకర్యం మొదట కోవిడ్-19 సమయంలో ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి దీన్ని అనారోగ్యం, విద్య, వివాహం, హౌసింగ్ వంటి అడ్వాన్స్ క్లెయిమ్‌లకు విస్తరించారు. ఈ క్లెయిమ్‌లు ఆటోమేటిక్‌గా ప్రాసెస్ అవుతాయి. అంటే మనుషుల జోక్యం లేకుండా, పారదర్శకంగా త్వరగా డబ్బు మీ ఖాతాలో జమ అవుతుంది.

**ఈ ఏడాది రికార్డ్ స్థాయిలో క్లెయిమ్‌లు**

2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 2.34 కోట్ల అడ్వాన్స్ క్లెయిమ్‌లను ఆటో సెటిల్ చేసింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 161% ఎక్కువ. ఈ సంవత్సరం మొదటి రెండున్నర నెలల్లోనే 76.52 లక్షల క్లెయిమ్‌లు సెటిల్ అయ్యాయి, అంటే దాదాపు 70% క్లెయిమ్‌లు ఆటో మోడ్‌లో పూర్తయ్యాయి. ఇప్పుడు రూ.5 లక్షల పరిమితితో, మరిన్ని క్లెయిమ్‌లు ఈ సౌకర్యం కిందకు వస్తాయి. దీనివల్ల మీ క్లెయిమ్ మూడు రోజుల్లోనే ప్రాసెస్ అవుతుంది.

**మీరు ఏం చేయాలి?**


అధికారిక వెబ్‌సైట్ లేదా UMANG యాప్ ద్వారా మీ క్లెయిమ్‌లను సమర్పించండి.

మీ PF ఖాతా వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు

మీ UAN, బ్యాంక్ ఖాతా, ఆధార్ వివరాలు సరిగ్గా లింక్ అయి ఉన్నాయని నిర్ధారించుకోండి

EPFO సోషల్ మీడియా లేదా వెబ్‌సైట్‌లో తాజా అప్‌డేట్‌లను తెలుసుకోండి

## అర్జెంటుగా డబ్బు అవసరం.. పర్సనల్ లోన్ తీసుకోవాలా? గోల్డ్ బెటరా?



**న్యూఢిల్లీ-నవభూమి:** సాధారణంగా ఉద్యోగులు లేదా వ్యాపారులు డబ్బు అవసరం వచ్చినప్పుడు లోన్ తీసుకోవడం సహజం. కానీ గోల్డ్ లోన్ లేదా పర్సనల్ లోన్‌లలో దేనిని ఎంచుకోవాలి రెండింటి మధ్య తేడాలు, లాభనష్టాలు ఏంటనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

పర్సనల్ లోన్ అంటే, ఎలాంటి తాకట్టు లేకుండా తీసుకునే అన్‌సెక్యూర్డ్ లోన్. ఇందులో వడ్డీ రేట్లు కొంచెం ఎక్కువగా ఉంటాయి (దాదాపు 10.85% నుంచి 24% వరకు). HDFC, ICICI, Axis వంటి బ్యాంకులు, ఈ లోన్‌లను అందిస్తాయి.

**పర్సనల్ లోన్ ప్రయోజనాలు**

మీరు బంగారం లేదా ఆస్తి వంటివి ఇవ్వాల్సిన పని లేదు

డబ్బును ఏ పనికోసమైనా (వివాహం, వైద్యం, ట్రావెల్) వినియోగించుకోవచ్చు

మంచి క్రెడిట్ స్కోర్ ఉంటే, సులభంగా లోన్ పొందవచ్చు

**పర్సనల్ లోన్ రిస్క్**

లోన్ చెల్లించలేకపోతే, మీ క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుంది. ఇది భవిష్యత్తులో మీరు లోన్ తీసుకోవడాన్ని కష్టతరం చేస్తుంది. అలాగే మీకు ఇచ్చే లోన్ వడ్డీ రేట్లు ఎక్కువ కావడం వల్ల %జువీ×% భారం కూడా పెరుగుతుంది.

**గోల్డ్ లోన్ అంటే ఏంటి?**

గోల్డ్ లోన్ అంటే మీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి తీసుకునే లోన్. ఇది సెక్యూర్డ్ లోన్, అంటే మీరు బంగారం ఇచ్చి డబ్బు తీసుకుంటారు. ఈ లోన్‌లో వడ్డీ రేట్లు సాధారణంగా తక్కువగా ఉంటాయి (దాదాపు 8% నుంచి మొదలు). పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు, ముత్తూట్ ఫైనాన్స్, మనప్పురం వంటి లు ఇలాంటి లోన్‌లను అందిస్తాయి.

**గోల్డ్ లోన్ ప్రయోజనాలు**

బంగారం తాకట్టు ఉండటం వల్ల వడ్డీ రేట్లు తక్కువగా ఉంటాయి

డాక్యుమెంటేషన్ తక్కువ, అందుకే లోన్ తొందరగా వస్తుంది

మీ బంగారం పరిమాణం, క్యారెట్ల ఆధారంగా లోన్ ఇస్తారు. క్రెడిట్ స్కోర్ గురించి పెద్దగా ఆలోచించాల్సిన పని లేదు.

**గోల్డ్ లోన్ నష్టాలు**

కానీ మీరు లోన్ తిరిగి చెల్లించలేకపోతే, మీ బంగారాన్ని బ్యాంక్ లేదా తీసుకోవచ్చు. కాబట్టి, చెల్లింపు సామర్థ్యం గురించి జాగ్రత్తగా ఆలోచించాలి.

ఏది బెస్ట్?మీ దగ్గర తాకట్టు పెట్టడానికి బంగారం ఉండి, తక్కువ వడ్డీ రేటుతో లోన్ కావాలనుకుంటే గోల్డ్ లోన్ బెస్ట్. బంగారం లేదా ఆస్తి తాకట్టు పెట్టడం ఇష్టం లేనప్పుడు, మంచి క్రెడిట్ స్కోర్ ఉంటే పర్సనల్ లోన్ తీసుకోవడం మంచిది. గోల్డ్ లోన్ తీసుకుంటే తక్కువ వడ్డీ, త్వరగా డబ్బు లభిస్తాయి. కానీ బంగారం రిస్క్‌లో ఉంటుంది. పర్సనల్ లోన్‌లో రిస్క్ తక్కువ, కానీ వడ్డీ ఎక్కువ ఉంటుంది. కాబట్టి మీ ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ తీసుకునే విషయం, చెల్లింపు సామర్థ్యాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలి.

# ఏడాదికి ఒక్కసారే రీఛార్జ్..జీయో సూపర్ ప్లాన్స్




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుత రోజుల్లో మొబైల్ అనేది జీవితంలో ఒక భాగమైపోయింది. ఒక్క క్షణం ఫోన్ లేకపోతే ఏదో కోల్పోయినట్లు అనుపించే స్థాయికి వచ్చేశాం. అలాంటి ఫోన్ రీఛార్జ్ లేకుండా ఆగిపోతే చేసే పని కూడా మనసున పట్టదు. అప్పుడ చేసైనా రీఛార్జ్ చేసుకుంటుంటాం. పోస్ట్ పెయిడ్ వినియోగదారులకు రీఛార్జ్ గోల ఉండదు కానీ ప్రీపెయిడ్ కస్టమర్లకు అయితే ముందుగానే నిర్దేశిన గడువు తేదీ ముగిసే లోపు మరో ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఫోన్ కాల్స్ ఆగిపోతాయి. కనీసం ఇన్‌కమింగ్ సైతం ఉండదు. చాలా మంది నెల రోజులు, మూడు, ఆరు నెలల వ్యవధి ఉండే రీఛార్జ్ ప్లాన్లకు ప్రాధాన్యం ఇస్తారు. అయితే, నెలకు, మూడు నెలలకు రీఛార్జ్ చేయడం చికాకు తెప్పించడమే కాదు, అదనంగా చెల్లించాల్సి వస్తుంది. తెలియకుండానే మనం ఎక్కువ డబ్బులు పెట్టాల్సి వస్తుంది. అలా అదనపు భారం చెల్లించకుండా ఉండాలంటే దీర్ఘకాల వ్యాలిడిటీ ప్లాన్స్ ఎంచుకోవడం మంచింది. ఏడాది వ్యాలిడిటీ గల ప్లాన్స్ బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఒక్కసారి రీఛార్జ్ చేసుకుంటే ఏడాది పొడవున ఎలాంటి ఆందోళన లేకుండా మొబైల్ వినియోగించుకోవచ్చు. ఈ క్రమంలో ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో అందిస్తున్న ఏడాది రీఛార్జ్ ప్లాన్స్ , 300 రోజులకు పైబడి వ్యాలిడిటీ రీఛార్జుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

దేశీయ దిగ్గజ టెలికాం సంస్థ రిలయన్స్ జియో 365 రోజుల వ్యాలిడిటీతో అద్భుతమైన రీఛార్జ్ ప్లాన్ తీసుకొచ్చింది. ఈ ప్యాక్ ధర రూ.3999గా ఉంటుంది. ఏడాది పాటు రోజుకు 2.5 జీబీ డేటాతో పాటు అన్‌లిమిటెడ్ కాల్స్ ఉంటాయి. ఆపై 90 రోజుల జియో హాట్ స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తుంది. 50 జీబీ జియో ఏఐ క్లౌడ్ స్టోరేజ్ కూడా లభిస్తుంది. జియో టీవీ వంటి అదనపు బెనిఫిట్స్ సైతం కల్పిస్తోంది.

జియో రూ.3599 రీఛాజ్ ప్లాన్ ద్వారా కూడా 365 రోజుల వ్యాలిడిటీ ఉంటుంది. ఇందులోనూ రోజుకు 2.5 జీబీ డేటా లభిస్తుంది. అపరిమిత కాలింగ్, ఎస్ఎంఎస్‌లు వస్తాయి. 90 రోజుల పాటు జియో హాట్ స్టార్ ఉచిత సబ్‌స్క్రిప్షన్ లభిస్తుంది. 50 జీబీ వరకు జియో ఏఐ క్లౌడ్ స్టోరేజీ లభిస్తుంది. ఇక జియో రూ.1748 ప్లాన్ వ్యాలిడిటీ 336 రోజులుగా ఉంటుంది. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, జియో టీవీ, ఏఐ క్లౌడ్ సబ్‌స్క్రిప్షన్ లభిస్తుంది. జియో రూ.1234 ప్లాన్ (జియో భారత్ ఫోన్ మాత్రమే)తో 336 రోజుల వరకు ప్యాక్ వ్యవధి ఉంటుంది. ఇందులో అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 0.5 జీబీ డేటా సహా జియో సావన్, జియో టీవీ వంటి అదనపు బెనిఫిట్స్ వస్తాయి.

## మొబైల్ యూజర్లకు షాక్.. మళ్లీ పెరగనున్న రీఛార్జ్ ధరలు!




**న్యూఢిల్లీ-నవభూమి:**మొబైల్ యూజర్లకు మళ్లీ షాకింగ్ న్యూస్ వచ్చేసింది. గత ఏడాది జూలైలో Jio, Airtel, Vi లాంటి ప్రైవేట్ టెలికాం కంపెనీలు తమ రీచార్జ్ ప్లాన్ల ధరలను పెంచగా, ఇప్పుడు మళ్లీ ప్లాన్‌లలో మార్పులు చేశాయి. దాదాపు ఏడాది పాటు అన్ని ప్లాన్లను స్థిరంగానే ఉంచగా, ఇప్పుడు మాత్రం పరిస్థితి మారింది. ఈ క్రమంలోనే తాజాగా జియో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే లక్షలాది మంది వాడుతున్న రోజువారీ 1GB డేటా ప్లాన్లను తొలగించేసింది. ఇకపై జియోలో 1%GB% డేటా పర్ డే రీఛార్జ్ ప్లాన్‌లు అందుబాటులో ఉండవు. గతంలో బాగా పాపులర్ అయిన ఈ ప్లాన్, 28 రోజుల వ్యాలిడిటీతో 1GB డేటా, అన్‌లిమిటెడ్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లను అందించేది. ఈ ప్లాన్ ధర రూ. 249గా ఉండేది. కానీ, ఇప్పుడు ఈ ఆప్షన్ జియో పోర్ట్‌ఫోలియోలో లేదు. ఇప్పుడు జియో రోజువారీ డేటా ప్లాన్‌లు రూ. 299 నుంచి మొదలవుతున్నాయి. అంటే, గతంలో రూ. 249 ప్లాన్‌ను ఉపయోగించిన వాళ్లు ఇప్పుడు అదనంగా రూ. 50 ఖర్చు చేయాల్సి ఉంటుంది.ప్రస్తుతం రూ.299 ప్లాన్‌లో 28 రోజుల వ్యాలిడిటీతో రోజుకు 1.5GB డేటా, అన్‌లిమిటెడ్ కాలింగ్, 100 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. డేటా పరంగా చూస్తే, ఇది ఖచ్చితంగా మంచి డీలే, కానీ ధర కాస్త ఎక్కువగా ఉంటుంది. జియో ఇప్పటికీ తమ వాల్యూ రీఛార్జ్ ప్లాన్‌ను రూ. 189కి అందిస్తోంది. ఈ ప్లాన్‌లో 28 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ కాలింగ్, మొత్తం 2%GB% డేటా, 300 ఎస్ఎంఎస్‌లు ఉంటాయి. ఇది తక్కువ డేటా వాడే వాళ్లకు బెస్ట్ ఆప్షన్ అని చెప్పుకోవచ్చు.జియో మళ్లీ 1%GB% డేటా పర్ డే ప్లాన్‌లను మళ్లీ తీసుకొస్తుందా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. కానీ, టెలికాం టాక్ రిపోర్ట్ ప్రకారం, జియో ఈ ఆప్షన్‌ను స్టోర్లు లేదా రిటైలర్ల ద్వారా మాత్రమే అందుబాటులో ఉంచవచ్చని తెలిపింది. అంటే ఆన్‌లైన్ రీఛార్జ్ ఆప్షన్‌లలో ఈ ప్లాన్ కనిపించకపోవచ్చు. కానీ ఆఫ్‌లైన్‌లో అందుబాటులో ఉండొచ్చు.జియో ఈ మార్పులు చేస్తున్నప్పటికీ, ఎయిర్‌టెల్, వీఐ మాత్రం 1%GB% డేటా పర్ డే ప్లాన్‌లను అందిస్తున్నాయి. కానీ, ఈ ప్లాన్‌ల ధర కూడా రూ.299గా ఉండటం విశేషం. అదే రూ.299 ధరకు జియో 1.5%GB% డేటా పర్ డే ప్లాన్ అందిస్తోంది. అంటే, డేటా పరంగా చూస్తే జియో ఆఫర్ కాస్త బెటర్‌గా అనిపిస్తుంది. కానీ ఇప్పుడు జియో పెంచిన తర్వాత మిగతా కంపెనీలు కూడా మళ్లీ వాటి ప్లాన్లను మార్పు చేసి ధరలను పెంచుతాయా అని కస్టమర్లు ఆందోళన చెందుతున్నారు.

## రద్దయిన పాలసీల పునరుద్ధరణ

**న్యూఢిల్లీ-నవభూమి:** ఏవైనా కారణాలతో ప్రీమియం చెల్లించలేక మధ్యలోనే రద్దయిన పాలసీల పునరుద్ధరణకు భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ) గడువు ఇచ్చింది. ఇందుకోసం ఈ నెల 18 నుంచి అక్టోబరు 17 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం చేపడుతోంది. పాలసీ షరతులకు లోబడి ఇంకా పాలసీ గడువు ఉండి, ప్రీమియం చెల్లింపులు ఆపేసిన ఐదేళ్ల లోపు పాలసీలకు మాత్రమే ఈ పునరుద్ధరణ వర్తిస్తుంది. ఇందుకోసం చెల్లించాల్సిన లేటు ఫీజుల్లోనూ రూ.5,000 పరిమితికి లోబడి 30 శాతం వరకు రాయితీ ఇస్తారు. ఇంకా పాలసీ గడువు ఉండి, మధ్యలో ప్రీమియం చెల్లించడం ఆపేసిన అన్ని నాన్-లింక్డ్ బీమా పాలసీలను ఈ గడువులోగా పునరుద్ధరించుకోవచ్చని ఎల్ఐసీ తెలిపింది.

# 13 కోట్లకుపైగా అకౌంట్లు క్లోజ్/ఇనాక్టివ్.. ఈ స్కీంతో రూ. 2.30 లక్షల బెనిఫిట్!



**న్యూఢిల్లీ-నవభూమి:**ఇప్పుడంటే ఇంట్లో కనీసం నాలుగైదు బ్యాంక్ అకౌంట్లయినా ఉంటున్నాయి. చాలా మంది ఒకటికి మించి బ్యాంక్ ఖాతాలు తెరుస్తున్నారు. పెట్టుబడుల కోసం, ఉద్యోగం మారినప్పుడు శాలరీ అకౌంట్ కోసం, జీరో బ్యాలెన్స్ ఉందని ఇలా వేర్వేరు అకౌంట్లు తెరుస్తుంటారు. కానీ దాదాపు 10 సంవత్సరాల కిందట ఇలాంటి పరిస్థితి లేదు. అప్పట్లో చాలా మంది దగ్గర స్మార్ట్ ఫోన్ ఉన్నప్పటికీ.. బ్యాంక్ ఖాతా లేని వారి సంఖ్య చాలా ఎక్కువే. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో 2014లో %చీణూ% ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన పథకం లాంఛ్ చేసిన సంగతి తెలిసిందే.మన దేశంలో ప్రతి కుటుంబంలో కూడా కనీసం ఒక్క బ్యాంక్ అకౌంట్ అయినా ఉండేట్లు చూడటమే ఈ స్కీమ్ ప్రధాన లక్ష్యం. ఈ అకౌంట్ల వల్ల జనం డబ్బులు భద్రంగా పొదుపు చేసుకోవచ్చు. బ్యాంక్ లోన్లు పొందడం కూడా ఈజీ అవుతుంది. ఇక్కడ ఈ అకౌంట్లు తెరిచిన వారికి.. ప్రభుత్వ ప్రయోజనాలు పొందడం కూడా సులభతరం అయింది. వీటిల్లోనే ఆయా పథకాల ప్రయోజనాల్ని ప్రభుత్వం వేసేది.ఇంకా ఇది జీరో బ్యాలెన్స్ అకౌంట్. ఇక్కడ రూ. 10 వేల ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం కూడా ఉంది. అంటే అకౌంట్లో డబ్బులు లేకపోయినా రూ. 10 వేల వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. మరోవైపు ఫ్రీగా రూపే డెబిట్ కార్డు ఇస్తారు. దీనిపై రూ. 2 లక్షల ప్రమాద బీమా కూడా ఉంటుంది. ఇంకా 2015కు ముందు ఈ స్కీమ్ కింద అకౌంట్ తెరిచినవారికి రూ. 30 వేల లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా ఉంది. ఇలా మొత్తంగా రూ. 2.30 లక్షల వరకు బెనిఫిట్ పొందొచ్చు. ఈ కారణంతోనే పెద్ద సంఖ్యలో జన్ ధన్ ఖాతాల్ని తెరిచారు. ఈ సంఖ్య 50 కోట్ల మార్కును కూడా అధిగమించింది.అయితే ఇన్ని జన్ ధన్ అకౌంట్లు తెరిచినప్పటికీ.. చాలా వరకు నిరుపయోగంగా మారుతున్నాయి. ఈ స్కీమ్ బెనిఫిట్స్ తెలియక.. ఆ అకౌంట్ పెద్దగా వాడట్లేదు. ఈ క్రమంలోనే ఆర్బీఐ నిబంధనలకు అనుగుణంగా ఇనాక్టివ్ అవుతున్నాయి. ఇంకొందరు ఈ అకౌంట్ ప్రయోజనాలు తెలియక.. దీనిని క్లోజ్ చేస్తున్నారు.ఆర్బీఐ నిబంధనల ప్రకారం.. 2 సంవత్సరాలుగా సేవింగ్స్ అకౌంట్లో ఎలాంటి ట్రాన్సాక్షన్స్ చేయకపోతే.. నిరుపయోగ ఖాతాగా మారుతుంది. ఇలా చాలా అకౌంట్లు నిరుపయోగంగానే ఉంటున్నాయి.తాజాగా దీనికి సంబంధించి.. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. 2025, జులై 31 వరకు మొత్తం 56.03 కోట్ల జన్ ధన్ ఖాతాలు ఉండగా.. వీటిల్లో 13.04 కోట్ల అకౌంట్లు నిరుపయోగంగానే ఉన్నట్లు పేర్కొన్నారు. ఉత్తర్ ప్రదేశ్ నుంచే అత్యధికంగా 2.75 కోట్ల ఖాతాలు ఇనాక్టివ్‌లో ఉన్నాయని.. తర్వాత బిహార్ (1.39 కోట్లు), మధ్యప్రదేశ్ (1.07 కోట్లు) ఉన్నాయి.

## విస్తరణ బాటలో మోంట్రా ఎలక్ట్రిక్




**హైదరాబాద్ -నవభూమి:** మురుగప్పా గ్రూప్‌నకు చెందిన క్లీన్ మొబిలిటీ సంస్థ మోంట్రా ఎలక్ట్రిక్.. హైదరాబాద్‌కు తన కార్యకలాపాలు విస్తరించింది. ఇందులో భాగంగా సోమవారం నాడిక్కడ ఎలక్ట్రిక్ స్మాల్ కమర్షియల్ వెహికల్ (ఈ-ఎసీవీ) కోసం ప్రత్యేక డీలర్‌షిపను ప్రారంభించింది. శ్రీరామ్ హర్ష భాగస్వామ్యంలో ఏర్పాటు చేసిన ఈ డీలర్‌షిప్ కేంద్రాన్ని టీఐ క్లీన్ మొబిలిటీ (మోంట్రా ఎలక్ట్రిక్) చైర్మన్ అరుణ్ మురుగప్పన్, ఎండీ జలజ్ గుప్తా, హర్ష గ్రూప్ చైర్మన్ హర్షవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జలజ్ గుప్తా మాట్లాడుతూ.. వాణిజ్య ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) మార్కెట్లలో హైదరాబాద్ కీలకంగా ఉండటమే కాకుండా లాజిస్టిక్ హబ్‌గా ఎదుగుతోందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌లో తొలి షోరూమ్‌ను ప్రారంభించామని, ఈ షోరూమ్‌లో మోంట్రా ఎలక్ట్రిక్ ఏవియేటర్ శ్రేణి వాహనాలు అందుబాటులో ఉంటాయన్నారు. కాగా విస్తరణలో భాగంగా రానున్న రోజుల్లో హర్ష గ్రూప్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నంలలో డీలర్‌షిపలను ఏర్పాటు చేయనున్నట్లు గుప్తా చెప్పారు.

# అర్ధ సెలెక్ట్ ఫండ్ ..432 కోట్లతో ముగింపు






**131% అధికంగా సబ్‌స్క్రయిబ్**

**ముంబై-నవభూమి:** అర్ధ ఇండియా వెంచర్స్ ఈరోజు తన "విన్నర్స్-ఓన్లీ" ఫాలో-ఆన్ వెహికల్, అర్ధ సెలెక్ట్ ఫండ్ చివరి ముగింపును 432 కోట్లతో ప్రకటించింది, ఇది దాని అసలు లక్ష్యమైన 330 కోట్లను 131% అధిగమించింది. ఈ మైలురాయి అర్ధ మొత్తం అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్‌ను1,200 కోట్లు దాటించింది, తద్వారా ఫ్యామిలీ ఆఫీస్ మద్దతు ఉన్న భారత దేశపు మొట్టమొదటి ఏకైక వెంచర్ క్యాపిటల్ సంస్థగా దాని స్థానాన్ని పటిష్టం చేసుకుంది. ASF, అర్ధ ప్రస్తుత 135ం కంపెనీల పోర్ట్‌ఫోలియోలోని (అర్ధ వెంచర్ ఫండ్ , అర్ధ కంటిన్యూమ్ ఫండ్, త్వరలో ప్రారంభం కాను న్న అగ్ర 15% ప్రదర్శనకారులలో పెట్టు బడి పెడుతుంది. ఈ ఫండ్ రాబోయే 4 సంవత్సరాలలో 12-14 విజేతలకు, ఒక్కొక్కరికి సుమారు 20 కోట్ల చొప్పున సిరీస్ బి సి చెక్కుల ను రాస్తుంది.ఇప్పటివరకు 33 విజయవంతమైన ఎగ్జిట్‌లతో, అర్ధ కేటగిరీ లీడర్‌లను గుర్తించి, పెంపొందించడంలో నిరూపితమైన ట్రాక్ రికార్డ్‌ను నిర్మించుకుంది. దాని ఫ్లాగ్‌షిప్ అర్ధ వెంచర్ ఫండ్ I%, భారతదేశపు మొట్టమొదటి సెబీ-రిజిస్టర్డ్ మైక్రోవిసి, 2019 వింటేజ్ రిటర్న్‌లో భారతదేశంలో నెం. 1 ప్రపంచవ్యాప్తంగా నెం. 2గా నిలిచింది. ASF ఆ ఊపుపై నిర్మించబడింది, ప్రారంభ-దశ నుండి వృద్ధి వరకు ఒక మూలధన వారధిని సృష్టిస్తుంది, భారతదేశం లోని "మిస్సింగ్ మిడిల్" ఫండింగ్ గ్యాప్‌ను పరిష్కరిస్తుంది, ఇక్కడ చాలా సిరీస్ ఏ-సి కంపెనీలు పరిమిత మూలధనం కార్యాచరణ మద్దతు లేకపోవడం వల్ల నిలిచిపోతాయి. అర్ధ వెంచర్ ఫండ్ - అర్ధ సెలెక్ట్ ఫండ్ మేనేజింగ్ పార్ట్‌నర్, శ్రీ అనిరుధ్ ఎ. దమాని మాట్లాడుతూ, "మా అత్యంత ఆశాజనకమైన కంపెనీలలో వారి స్కేల్-అప్ దశలలో కూడా పెట్టుబడి పెట్టడానికి మాకు అనుమతిస్తుంది.దేశంలో ఆశాజన కమైన వెంచర్లకు కొరత లేదు, కానీ చాలా కంపెనీలు సిరీస్ ఏసి మధ్య మూలధన కొరత ను ఎదుర్కొంటున్నాయి. ASF మా విజేతలకు ప్రపంచ వ్యాప్తంగా పోటీ పడటానికి అవసరమైన ఫైర్‌పవర్, వ్యూహాత్మక మార్గదర్శకత్వం, కార్యాచరణ మద్దతు ఉండేలా చూస్తుంది, అదే సమయంలో వ్యవస్థాపకుల యాజమాన్యాన్ని దృష్టిని కాపాడుతుంది. "భారతీయ ఫ్యామిలీ ఆఫీసులు అల్ట్రా-హై-నెట్-వర్త్ వ్యక్తులు ఫండ్ మూలధనంలో 80% వాటాను కలిగి ఉండగా, మిగిలిన 20% సింగపూర్, యూఏఈ, మారిషస్, హాంకాంగ్, ఆఫ్రికా, యూ ఎస్ నుండి గ్లోబల్ ఎల్‌పిల నుండి వచ్చింది. స్పాన్సర్ AIV ఫండ్‌లో దాదాపు 10% కట్టుబడి ఉంది. ASF మద్దతుదారుల జాబితాలో అతుల్ కిర్లోస్కర్ ఫ్యామిలీ ఆఫీస్, డీఎస్పీ ఫ్యామిలీ ఆఫీస్, షాహీ ఎక్స్‌పోర్ట్స్, హీరా గ్రూప్, అనికార్త్ వెంచర్స్ వంటి ప్రసిద్ధ పేర్లు ఉన్నాయి ఇది అర్ధ క్రమ శిక్షణతో కూడిన పెట్టుబడి తత్వంపై ఉన్న లోతైన నమ్మకాన్ని హైలైట్ చేస్తుందిభారతదేశపు మార్గ దర్శక ప్రైవేట్ స్పేస్ లాంచ్ కంపెనీ అగ్నికుల్ కాస్మోస్ సహ-వ్యవస్థాపకుడు సీఈఓ, శ్రీ శ్రీనాథ్ రవిచంద్రన్ మాట్లాడుతూ "మీరు ఒక లాంచ్ వెహికల్ వంటి సంక్లిష్టమైన ప్రతిష్టాత్మక మైన దానిని నిర్మిస్తున్నప్పుడు, మూలధనం కంటే ఎక్కువగా, మీ లక్ష్యంపై నిజంగా నమ్మకం ఉన్న భాగస్వాములు కావాలి అని అన్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ | బుధవారం | 20 । ఆగస్టు । 2025

# బిగ్ అప్‌డేట్.. రజనీకాంత్, కమల్ హాసన్‌లతో లోకేష్ కనగరాజ్ మల్టీస్టారర్.?

కూలీ సినిమాతో సూపర్ హిట్‌ని అందుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే నటుడు కార్తీతో ఖైదీ 2 సినిమాను లైన్‌లో పెట్టిన లోకేష్.. ఈ సినిమా కంటే ముందే మరో బిగ్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించబోతున్నాడని సమాచారం. సూపర్ స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్‌లతో కలిసి కలిసి లోకేష్ ఒక భారీ మల్టీస్టారర్ చేయబోతున్నట్లు కోలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇద్దరు




వయసు మళ్లిన గ్యాంగ్‌స్టర్ల కథ అని తెలుస్తుంది. ఇద్దరు లెజెండరీ నటుల ఇమేజ్‌కు తగ్గట్టుగా లోకేష్ కనగరాజ్ ఈ కథను సిద్ధం చేశాడని.. ఈ కథకు ఇద్దరు హీరోలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.
ఇక ఈ చిత్రాన్ని కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ అయిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మించనుందని సమాచారం. దీనికి సంబంధించి త్వరలోనే ప్రకటన రాబోతుంది.

నవచిత్ర






# పాన్ ఇండియా చిత్రాలతో క్లౌడ్ బరస్ట్ లా!



కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఇప్పుడో సంచలనం. వరుసగా పాన్ ఇండియా చిత్రాల్లో ఛాన్స్ లు అందుకుంటూ విజయాలకంటే ముందుగానే స్టార్ లీడ్‌కు అతి చేరువలో కనిపిస్తోంది. రిషబ్ శెట్టి స్వీయా దర్శక త్వంలో 'కాంతారా' చాప్టర్ వన్ పాన్ ఇండియాలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే శివ కార్తికేయన్ హీరోగా మురగదాస్ దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య తెరకె క్కుతోన్న 'మదరాసీ'లోన ఈ భామే హీరోయిన్. ఈ రెండు చిత్రాలు చిత్రీకరణ తుది దశలో ఉన్నాయి. మిగతా పనులు పనులు పూర్తి చేసుకుని త్వరలోనే రిలీజ్ కానున్నాయి. మరోవైపు యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ డ్రాగన్ చిత్రాన్ని ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కిస్తోన్న సంగతి తెలి సిందే. ఇందులోనూ రుక్మిణి వసంత్ నాయికగా నటిస్తోంది. ఎంతో మంది ఫేమస్ బ్యూటీలున్నా.. ప్రశాంత్ ఏరికోరి మరీ రుక్మిణిని ఎంపిక చేసారు. సినిమాలో బలమైన పాత్రలోనే కనిపిస్తుందని ప్రచారంలో ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా మరో పాన్ ఇండియా చిత్రంలో రుక్మిణి కీలకంగా మారుతుందని తెలుస్తోంది. ట్రోల్స్‌కి రియాక్షన్ టాక్సిక్‌లో కీలక పాత్ర: యశ్ కథానాయకుడిగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో 'టాక్సిక్' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో ఓ కీలక పాత్రకు రుక్మిణిని తీసుకున్నట్లు సమాచారం. హీరోయిన్‌గా కియారా అద్వాణీ నటిస్తున్నా.. అక్క పాత్రలో నయనతార నటిస్తున్నా..తారా సుతారా, హ్యూమా ఖురేషీలాంటి భామలు ప్రాజెక్ట్ లు భాగమైనా.. వాళ్లతో సంబంధం లేకుండా గీతూ మోహన్ దాస్ రుక్మిణికి ప్రాజెక్ట్‌లో కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ఇవన్నీ పాన్ ఇండియా సినిమాలు కావడంతో రుక్మిణి వసంత్ పేరు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. వరుసగా బిగ్ స్టార్స్ చిత్రాల్లో అవకాశాలు అందుకోవడంతో క్లౌడ్ బరస్ట్ లా మారింది. స్టార్ హీరోయిన్లు ఎంతో మంది ఉన్నారు. బాలీవుడ్..టాలీవుడ్ ...కోలీవుడ్ లో రుక్మిణి ని మించిన ప్రతిభ గల నాయికలు కోకోకొల్లలు. కానీ వారందర్నీ పక్కనబెట్టి మరీ రుక్మిణి అవకాశాలు అందుకోవడం విశేషం. రుక్మిణి వసంత్ కన్నడిగా కావడం కూడా బాగా కలిసొచ్చిన అంశం. 'డ్రాగన్' తప్ప మిగతా సినిమాలన్నీ పాన్ ఇండియాలో రిలీజ్ అవుతోన్న కన్నడ చిత్రాలే. డ్రాగన్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కూడా కన్నడిగి కావడంతో రుక్మిణి కే అవకాశం ఇచ్చారు అన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

# సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కాబోయే భార్య బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్!



ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. ఎప్పుడైతే రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని "నాటు నాటు" పాట ఒరిజినల్ బెస్ట్ సాంగ్ కేటగిరిలో ఆస్కార్ అవార్డు అందుకుందో.. అప్పటినుండి ఈయన పేరు మారుమ్రోగుతోంది. దీనికి కారణం ప్రముఖ సింగర్ కాలభైరవతో కలిసి ఈపాట ఆలపించడమే. అంతేకాదు అవార్డు తీసుకునే సమయంలో కూడా ఆస్కార్ వేదికపై.. కాలభైరవతో కలిసి రాహుల్ తన గొంతును వినిపించి శ్రోతలను ఆకట్టుకున్నారు. ఈ ఒక్క పాటతో ప్రపంచ స్థాయి అభిమానులను కూడా సొంతం చేసుకున్నారు. సీఎం చేతుల మీదుగా కోటి రూపాయల చెక్.. హైదరాబాద్ లోని పాతబస్తీలో పుట్టి ప్రపంచ స్థాయి గుర్తింపును సొంతం చేసుకున్న రాహుల్ సిప్లిగంజ్‌కి ఏదైనా చేయాలి అని నాడు రేవంత్ రెడ్డి (ప్రస్తుత తెలంగాణ సీఎం) హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అనుకున్నట్టు గానే అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. ఇటీవల జరిగిన 'గద్దర్ అవార్డ్స్' వేడుకల్లో ప్రత్యేకంగా సన్మానించి.. కోటి రూపాయలు బహుకరిస్తానని స్పష్టం చేశారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. ఇప్పుడు ఆ మాటను నిలబెట్టుకుంటూ ఇటీవల జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాహుల్ సిప్లిగంజ్ కు కోటి రూపాయల చెక్‌ను స్వయంగా అందజేశారు. ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రేయసితో ఘనంగా రాహుల్ నిశ్చితార్థం.. ఈ విషయం అటు నెట్టింట వైరల్ అవుతుండగానే.. మరోసారి వార్తల్లో నిలిచారు రాహుల్ సిప్లిగంజ్. తాజాగా వైవాహిక బంధంలోకి అడుగుపెట్టడానికి మొదటి అడుగు వేశారు.తన ప్రేయసి హరిణ్యారెడ్డితో రహస్యంగా అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఆదివారం నాడు నిశ్చితార్థం జరుపుకున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు ఆలస్యంగా వెలుగులోకి రావడంతో హరిణ్యా రెడ్డి ఎవరు? ఆమె బ్యాక్ గ్రౌండ్ ఏంటి? ఇలా పలు విషయాలు వైరల్ గా మారుతున్నాయ్. రాహుల్ కాబోయే భార్య బ్యాక్ గ్రౌండ్ ఏంటంటే? ఆగస్టు 17 ఆదివారం ఘనంగా రాహుల్ సిప్లిగంజ్, హరిణ్య రెడ్డిల నిశ్చితార్థం జరిగింది. ముఖ్యంగా తాను ప్రేమించిన అమ్మాయితోనే ఇప్పుడు ఏడడుగులు వేయడానికి సిద్ధమయ్యారు రాహుల్ సిప్లిగంజ్. వీరిద్దరి ఎంగేజ్మెంట్ కి సంబంధించిన ఫోటోలు వైరల్ అవ్వడంతో ఈమె ఎవరు అంటూ వార్తలు రాగా.. ఈమె ఎవరో కాదు టీడీపీ నేత నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నయ్య కుమార్తె హరిణ్య రెడ్డి. తన అన్న కుమార్తె హరిణ్యాకు, రాహుల్ సిప్లిగంజ్‌కు హైదరాబాదులోని ఐటిసి కోహినూర్‌లో ఎంగేజ్మెంట్ జరిగిన విషయాన్ని శ్రీనివాసులురెడ్డి స్వయంగా తెలిపారు. హరిణ్యా రెడ్డి వ్యక్తిగత జీవితం.. హరిణ్యరెడ్డి వ్యక్తిగత జీవిత విషయానికి వస్తే.. హైదరాబాదులోని సెయింట్ మేరీస్ లో మాస్ కమ్యూనికేషన్ పూర్తి చేసింది. బిగ్ బాస్ కార్యక్రమానికి తెర వెనుక కీలకంగా వ్యవహరించిన ఈమె.. రాహుల్ తో గత కొన్ని సంవత్సరాల క్రితమే పరిచయం ఏర్పడినట్లు సమాచారం. ఒకరకంగా చెప్పాలి అంటే రాహుల్ కంపోజ్ చేసిన ఎన్నో ఆల్బమ్స్ కి ఈమె సహా నిర్మాతగా కూడా వ్యవహరించింది. అలా కొన్ని సంవత్సరాలపాటు స్నేహితులుగా ఉన్న వీరు ఆ తర్వాత ప్రేమలో పడి, ఇప్పుడు పెళ్లి వైపు అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగానే నిశ్చితార్థం కూడా చేసుకున్నారు. రాహుల్ ఎఫైర్ రూమర్స్.. ఇకపోతే బిగ్ బాస్ సీజన్ 3లో రాహుల్ పాల్గొన్నప్పుడు అతనితో పాటు పునర్నవి కూడా కంటెస్టెంట్‌గా పాల్గొంది.

# అనసూయ మేడం ఖాళీగా ఏం లేదట..!



జబర్దస్త్ కామెడీ షోతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను కొల్ల గొట్టిన ముద్దుగుమ్మ అన సూయ. చాలా తక్కువ సమయం లోనే హీరోయిన్స్ రేంజ్‌లో అనసూయకు గుర్తింపు దక్కింది. ఒక యాంకర్‌గా ఎప్పుడూ, ఎవరికీ రాని గుర్తింపును అనసూయ దక్కించుకుంది. జబర్దస్త్ షో లో యాంకరింగ్ చేసినందుకు గాను అనసూయ సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంది. పలు సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా, కొన్ని సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌లో అనసూయ చేసిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గానూ ఆఫర్లు దక్కించుకున్న అనసూయ జబర్దస్త్ మానేసిన తర్వాత కాస్త ఆఫర్లు తగ్గాయి అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తూ ఉంటారు. అనసూయ జబర్దస్త్ మానేయడం ద్వారా ఆమె పాపులారిటీ కూడా తగ్గుతూ వచ్చిందని సోషల్ మీడియాలో ప్రముఖంగా చర్చ జరుగుతూ ఉండేది. అనసూయ జబర్దస్త్‌ను వదిలేయడం తప్పే అని చాలా మంది అంటూ ఉంటారు. హరిహర వీరమల్లు సినిమాలో స్పెషల్ సాంగ్ ఈ ఏడాది పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమాలో ప్రత్యేక పాటలో కనిపించిన అనసూయ మరే సినిమాతోనూ ఈ ఏడాదిలో వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. గత ఏడాది పుష్ప 2 సినిమాలో కనిపించింది. పుష్ప 1 సినిమాలోని పాత్రతో పోల్చితే పుష్ప 2 లో అనసూయ పాత్ర పరిధి తగ్గిందని, అంతే కాకుండా స్క్రీన్ ప్రజెన్స్ చాలా వరకు తగ్గిందని ఆమె అభిమానులు అనుకున్నారు. అయినా కూడా పుష్ప తర్వాత అనసూయ రేంజ్ మరింతగా పెరుగుతుందని ఆశించిన అభిమానులకు నిరాశే మిగిలింది. సుకుమార్ అంతకు ముందు రంగస్థలం సినిమాలో ఈమెకు రంగమ్మత్త పాత్ర ఇవ్వడం ద్వారా ఒక్కసారిగా స్టార్‌ను చేశాడు. ఆ పాత్ర వల్లే అనసూయకు టాలీవుడ్‌లో పదుల సంఖ్యలో సినిమా ఆఫర్లు వచ్చాయి అనేది చాలా మంది చెప్పుకునే విషయం.


# ఇప్పటికీ చిన్న పిల్లవాడే.. ప్రభాస్‌పై హీరోయిన్ కామెంట్స్!



రెబల్ స్టార్ ప్రభాస్ 'బాహుబలి' సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా మారిపోయారు. అక్కడి నుంచి వరుసగా పాన్ ఇండియా సినిమాలు ప్రకటిస్తూ బిజీగా గడిపేస్తున్నారు. ప్రస్తుతం ఈయన చేతిలో మారుతి 'ది రాజా సాబ్', సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్', హను రాఘ వపూడి 'ఫౌజీ' చిత్రాలతో పాటు 'సలార్ 2', 'కల్కి 2' చిత్రాలను లైన్ లో పెట్టారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా 'ది రాజా సాబ్' సినిమాతో ప్రేక్షకుల ముం దుకు వస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా తాజాగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌పై ఒక హీరో యిన్ "ఇప్పటికీ చిన్న పిల్లవాడే" అంటూ కామెంట్ చేయడం వైరల్ గా మారింది. మరి ఆమె ఎవరు? ప్రభాస్‌తో ఆమెకున్న సాన్నిహిత్యం ఏమిటి? ఏ సంద ర్భంలో ప్రభాస్ ఇంకా చిన్నపిల్లాడిలా ప్రవర్తిస్తున్నాడు? అనే విషయాలు వైరల్ అవుతున్నాయి. సుందరకాండ మూవీతో శ్రీదేవి రీ ఎంట్రీ.. ఆమె ఎవరో కాదు ప్రభాస్ కి జోడీగా 'ఈశ్వర్' సినిమాలో నటించిన శ్రీదేవి విజయ్ కుమార్. ప్రభాస్ తొలి సినిమా కథానాయికగా క్రెడిట్ కొట్టేసిన ఈ ముద్దుగుమ్మ.. ప్రస్తుతం రీ ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. నారా రోహిత్ హీరోగా వస్తున్న 'సుందరకాండ' సినిమా ద్వారా కథానాయికగా రీ ఎంట్రీ ఇస్తోంది. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతంరెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగస్టు 27వ తేదీన వినాయక చవితి సందర్భంగా విడుదల కాబోతోంది. ప్రస్తుతం విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్న శ్రీదేవి,ప్రభాస్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఆ విషయంలో ప్రభాస్ ఇప్పటికీ చిన్నపిల్లాడే – శ్రీదేవి, సుందరకాండ ప్రమోషనల్ ఇంటర్వ్యూలలో పాల్గొన్న శ్రీదేవి మాట్లాడుతూ.. "ప్రభాస్ తో ఈశ్వర్ సినిమా నుంచి మొదలైన మా స్నేహం.. అప్పటికీ ఇప్పటికీ అలాగే ఉంది..ప్రభాస్ లో ఎలాంటి మార్పు లేదు.. ఈ రోజుకీ ఆయన చిన్న పిల్లాడిలానే నవ్వుతూ మాట్లాడుతాడు. నేను ఊహించిన దానికంటే పెద్ద స్టార్ అయిపోయారు" అంటూ ప్రభాస్ పై తన అభిప్రాయాన్ని పంచుకుంది శ్రీదేవి విజయ్ కుమార్. నా నిర్ణయం అప్పట్లో అందరికీ షాక్ ఇచ్చింది – శ్రీదేవి అలాగే తన రీ ఎంట్రీ గురించి కూడా మాట్లాడుతూ.." నేను హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తున్న సమయంలోనే పెళ్లి చేసుకున్నాను . అయితే నా నిర్ణయం అప్పట్లో అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించినా.. నా పెళ్లి విషయంలో మా ఇంట్లో వాళ్ళు ముందే ప్రణాళికతో ఉన్నారు. అలా నా పెళ్లి జరిగిపోయింది. పెళ్లి తర్వాత పాప పుట్టడంతో సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చాను. కానీ మధ్యలో టీవీలో కొన్ని ప్రోగ్రామ్స్ చేయడం వల్ల తెరకు దూరమయ్యానన్న భావన నాలో ఎప్పుడూ కలగలేదు. మళ్లీ ఇన్నేళ్ల నన్ను ఇలా హీరోయిన్‌గా తెరపై చూసుకోవడం నాకు మరింత ఆసక్తికరంగా అనిపిస్తోంది. మొదట దర్శకుడు వెంకటేష్ ఈ కథ చెప్పగానే షాక్ అయ్యాను.

# హారర్ చిత్రంతో రాబోతున్న రష్మిక.. ఉత్కంఠ రేపుతున్న 'థామా' టీజర్

'స్త్రీ', 'భేదియా', 'ముంజ్యా' లాంటి హారర్ కామెడీ చిత్రాలను తెరకెక్కించిన బాలీవుడ్ టాప్ ప్రోడక్షన్ మాడ్‌డాక్ ఫిలిమ్స్ మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ హారర్ యూనివర్స్‌లో రాబోతున్న తాజా చిత్రం 'థామా' దర్శకత్వం వహిస్తుండగా.. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా ప్రధనా పాత్రల్లో నటిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో రష్మిక తడకా పాత్రలో కనిపించబోతుండగా.. ఆయుష్మాన్ ఖురానా అలోక్‌గా, నవాజుద్దీన్ సిద్ధిఖీ యక్షసాన్‌గా, పరేశ్ రావల్ రామ్ బజాజ్ గోయెల్‌గా కనిపించబోతున్నారు.





# కమల్ హాసన్ థగ్‌లైఫ్ ఫెయిల్యూర్‌పై శృతిహాసన్



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్ పోషించిన కూలీ సినిమాలో కీలక పాత్రలో నటించింది శృతిహాసన్. కూలీ బాక్సాఫీస్ వద్ద రికార్డులు, కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. అయితే ఈ భామ కూలీ ప్రమోషనల్ ఇంటర్వ్యూలో తన తండ్రి కమల్ హాసన్ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్నాయి.
మణిరత్నం డైరెక్షన్‌లో కమల్ హాసన్ లీడ్ రోల్‌లో నటించిన థగ్‌లైఫ్ బాక్సాఫీస్ వద్ద ఊహించని విధంగా బోల్తా కొట్టిన విషయం తెలిసిందే. అయితే ఇంటర్వ్యూలో థగ్‌లైఫ్ ఫెయిల్యూర్ మీ తండ్రిపై ప్రభావం చూపుతుందా.? అని అడిగిన ప్రశ్నకు శృతిహాసన్ తనదైన శైలిలో స్పందించింది. పదేళ్ల క్రితం నంబర్స్ (అంకెలు) కు సంబంధించిన చర్చ జరు గలేదు. తన సొంత డబ్బంతా సినిమాకే ఖర్చు పెట్టే మనస్త త్వం నుండి నాన్నగారు వచ్చారు. జనాలు అంచనాలు వేసే నంబర్ గేమ్స్ ఆయనను ప్రభావితం చేయవంది శృతిహా సన్. అంతేకాదు ఇది (నంబర్ గేమ్) నవతరం ధనవంతుల సమస్య అని నేను అనుకుంటున్నానని చెప్పుకొచ్చింది.
కమల్ హాసన్ స్వభావం మీ మీద పడిందా అని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. అవును ఆయన స్వభావం (నీడ) నాపై ఎప్పుడూ ఉంటుంది. కానీ దానిని ఎదుర్కొంటానా..? లేదా అది అక్కడే ఉందని తెలుసుకుని నా డైరెక్షన్‌లో నేను నడుస్తున్నానా..? అనేది తెలియాలి. అప్పా (నాన్న) నాలోని వెలుగును కప్పి ఉంచే నీడగా కంటే.. నా జీవితంలో నీడను సృష్టించే సూర్యుడిలా ఉంటారంది శృతిహాసన్. మొత్తానికి శృతిహాసన్ తన తండ్రి గురించి గొప్పగా చెప్పకనే చెబుతూ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# ఇక.. ఆర్చరీ లీగ్



**న్యూఢిల్లీ–నవభూమి:** ప్రధాన క్రీడల్లో మాదిరే ఆర్చరీలోనూ 'ఫ్రాంచైజీ' అడుగుపెట్టింది. మొట్టమొదటి ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) అక్టోబరులో జరగనుంది. ఆరు జట్లు ఇందులో తలపడుతున్నట్టు జాతీయ ఆర్చరీ సంఘం (ఏఏఐ) సోమవారం వెల్లడించింది.
జ్యోతి సురేఖ, దీపికా కుమారి, ధీరజ్ బొమ్మదేవర, అభిషేక్ వర్మలాంటి స్టార్లు ఏపీఎల్ బరిలో దిగనున్నారు. సురేఖ, ధీరజ్ సహా మరో ముగ్గురు తెలుగు ఆర్చర్లు చికితా రావు, జిగ్నేష్, హంస కూడా లీగ్‌లో పోటీపడతారు. ఫ్రాంచైజీల పేర్లను ఖరారు చేయాల్సి ఉంది. తొలి సీజన్‌కు వేలంలో కాకుండా డ్రాఫ్ట్ విధానంలో ఆర్చర్లను జట్లు ఎంపిక చేసుకోనున్నాయి. ఒక్కో జట్టులో 8 మంది ఆర్చర్లుంటారు. ఇందులో నలుగురు పురుషులు, నలుగురు మహిళా ఆర్చర్లుంటారు. ప్రతి జట్టు ఇద్దరు విదేశీ ఆర్చర్లను చేర్చుకోవచ్చు.

# ఆటే ముఖ్యమని.. ప్రధానిని కూడా కలవలేదు



**న్యూఢిల్లీ–నవభూమి:** మ్యాచ్‌కు ముందు ఓ దేశ ప్రధాని ఆటగాళ్లను కలుసుకునేందుకు వస్తే.. ఎవరైనా ఉద్వేగంతో ఎదురుచూస్తారు. కానీ భారత బ్యాటింగ్ దిగ్గజం సునీల్ గవాస్కర్ మాత్రం తనకు ఆటే ముఖ్యమంటూ మైదానంలోకి వెళ్లాడట. ఈ విషయాన్ని సన్నీ సహచరుడు, మాజీ పేసర్ కర్సన్ ఘావ్రీ వెల్లడించాడు. "ఢిల్లీలో ఆస్ట్రేలియాతో టెస్టు మ్యాచ్‌కు ముందు అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్ ఆటగాళ్లను కలుస్తారని సమాచారం వచ్చింది. కానీ ఆయన రావడం ఆలస్యం కాగా అప్పటికే టాస్ పూర్తయి భారత్ బ్యాటింగ్ చేసేందుకు సిద్ధమైంది.గవాస్కర్ ప్యాడ్లు కట్టుకుని సిద్ధంగా ఉన్నాడు. అప్పుడే డ్రెస్సింగ్ రూమ్‌లోకి వచ్చిన రాజ్‌సింగ్ దుంగార్పూర్ 'ప్రధాని వచ్చారు. మీరందరూ రండి. మూడు నిమిషాల్లో వచ్చేద్దాం' అని చెప్పాడు. అయితే సన్నీ మాత్రం 'మీరెళ్లండి.. నాకు నా బ్యాటింగ్, టీమ్ ముఖ్యం' అని అన్నాడు. బరిలోకి దిగి టీ బ్రేక్ వరకు ఆడాడు. అయితే ఆ రోజు ఆట చివర్లో ప్రధాని స్వయంగా గవాస్కర్‌ను కలుసుకునేందుకు మరోసారి రావడం విశేషం' అని ఘావ్రీ వివరించాడు.

నవక్రీడ

# ఈసీ సభ్యుడిగా ఒకసారి సరిపోతుంది!



**న్యూఢిల్లీ–నవభూమి:** జాతీయ క్రీడా సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి పదవులకు పోటీ చేయాలంటే..గతంలో ఆయా సమాఖ్యల ఎగ్జిక్యూటివ్ కమిటీలలో రెండుసార్లు సభ్యుడిగా ఉండాల్సి వచ్చేది. కానీ పార్లమెంట్ ఆమోదించిన నూతన జాతీయ క్రీడా పరిపాలన బిల్లు ప్రకారం ఒక్కసారి ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా వ్యవహరిస్తే చాలు. యువ క్రీడా పరిపాలకులు, నాయకత్వ లక్షణాలు కలిగిన అథ్లెట్లను ప్రోత్సహించేందుకే 'రెండు టర్మ్'లను ఒకటికి కుదించినట్టు కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవ్య వెల్లడించారు. జాతీయ క్రీడా పరిపాలన బిల్లును ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. రాష్ట్రపతి సంతకం చేశాక 'కొత్త బిల్లు' చట్టంగా మారనుంది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**